www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 20- 1 - 2025 | సంపుటి: 21 | సంచిక: 124 | పేజీలు: 12 + 12వెల: రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

బాబు వెనక మేము..

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

27 వేల కోట్లను హడ్కో ప్రపంచ బ్యాంక్ ద్వారా .. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ, డేటా సైన్స్ రంగాలపై దృష్టి

ఢిల్లీ, (నినాదం):

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం నుంచి సంపూర్ణ సహ కారం ఉంటుందని అమిత్ షా భరో సా ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం విధ్వంసానికి గురయిందన్నారు. అయితే ఎంత విధ్వంసానికి గురయిందో అంతకుమూడింతలు సాయం చేసి ఏపీని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబుకు సహకరి స్తామన్నారు. అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే మోదీ ప్రభుత్వం రాగానే రూ. 27 వేల కోట్లను హడ్కో, ప్రపంచ బ్యాంక్ ద్వారా అందించామన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టులో నీళ్లను 2028కల్లాపారిస్తామని భరోసా ఇచ్చారు.

అమరావతి, (నినాదం):

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో రూ. 160 కోట్లతో నూతనంగా నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం), ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కంకణబద్ధులై ఉన్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నిర్మాణానికి 27 వేల కోట్లను హడ్కో, ప్రపంచ బ్యాంక్ ద్వారా రుణాలుగా అందించారని తెలిపారు. విశాఖ స్టీల్ కర్మాగారానికి ఇటీవల రూ.11,440 కోట్లను మంజూరు చేశారని వెల్లడించారు. జాతీయ ప్రాజెక్టు పోలవరానికి నిధులు మంజూరు చేసినందున 2028 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పోలవరం జలాలు అందుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గ్రీన్ పార్కు నిర్మాణానికి రూ. 2లక్షల కోట్లతో పెట్టుబడులతో పనులు ప్రారంభించారని వివరించారు. విశాఖ రైల్వే జోన్‌ను కూడా పట్టాలెక్కించామని ఆయన అన్నారు. దేశంలో ఉన్న జాతీయ విపత్తు బృందం సమర్థవంతంగా సేవలందిస్తుందని పేర్కొన్నారు. నేపాల్, తుర్కియే తదితర దేశాల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు అందించిందని అన్నారు .ఏపీ ఎన్నికల్లో కూటమికి అనూహ్య విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఇద్దరు చిన్నారుల మృతి.. నలుగురికి తీవ్ర గాయాలు

తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తమిళనాడు నుంచి తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తుల కారు, లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన నలుగురికి గాయాలయ్యాయి. తమిళనాడు కోయంబత్తూర్ కి చెందిన కార్తికేయ కుటుంబ సభ్యులు శ్రీవారి దర్శనానికి కారులో వస్తున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనపాకం సమీపంలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి లో తిరుపతి నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న లారీ, ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న జీవన్(10), విశ్వ (2) చిన్నారులు అక్కడికక్కడే మృతిచెందారు. కారులో ప్రయాణిస్తున్న కార్తికేయ, ఐశ్వర్య, కలేవాణి, సతీష్ లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పోలీసులు 108 ల ద్వారా తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు. ప్రమాదం సందర్భంగా భారీగా ట్రాఫిక్ జాం అయింది. పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- తిరుమల, (నినాదం)

కళ్లు చెదిరే విరాళం

తిరుమల, (నినాదం:

టీటీడీ ట్రస్టుల కు కళ్లు చెదిరే విరాళం వచ్చింది. చెన్నైకు చెందిన భక్తుడు వర్ధమాన్ జైన్ రూ.6 కోట్ల చెక్కులను సమర్పించారు. ఎస్వీబీసీకి రూ. 5 కోట్లు, ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ. కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు చెక్కును టీటీడీ అదనపుఈవోకు దాత వర్ధమాన్ జైన్ అందజేశారు.

2

భక్తుల వసతి గృహాల్లో

టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

విష్ణు నివాసంలో ఈవో తనిఖీలు..

తిరుపతి, (నినాదం:

రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టీటీడీ భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో టీటీడీ ఈవో వెంట ఆలయ అధికారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. ముందుగా స్విమ్స్ ఆసుపత్రిలో టిటిడి ఈవో, టీటీడీ జేఈవో వి.వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు.రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్ లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈవో అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవల పై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాల పై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

02

ట్రంప్‌తో అంబానీ దంపతులు

వాషింగ్‌టోన్, (నినాదం:

అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న డొనాల్డ్ ట్రంప్ ను భారత్ నుంచి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న ముకేష్ అంబానీ, నీతా అంబానీ ఆదివారంనాడు కలుసుకున్నారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ముకేష్ అంబానీ తన సతీమణితో సహా ట్రంప్‌ను కలుసుకున్న ఫోటో బయటకు వచ్చింది. : ట్రంప్ ప్రమాణస్వీకారం వేదిక మార్పు.. 40 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారిముకేష్ దంపతులు జనవరి 18న అమెరికా చేరుకుని ట్రంప్ ఏర్పాటు చేసిన 'క్యాండిల్ లైట్' డిన్నర్‌లో పాల్గొన్నారు. కాగా, వాషింగ్టన్‌లో జరిగిన ప్రైవేటు విందులో ట్రంప్‌తో ముకేష్ దంపతులు భేటీ అయ్యారని, ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపారని రిలయెన్స్ ఫౌండేషన్ వెల్లడించింది.కాగా, ట్రంప్ ప్రమాణస్వీకార వేదకపై ముకేష్, నీతు అంబానీకి ప్రత్యేక స్థానం కేటాయించినట్టు తెలుస్తోంది. ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీకి గత ఏడాది వివాహం కాగా, దేశ విదేశాల ప్రముఖులు సైతం ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్, ఆమె భార్య జార్డ్ కుష్నర్, పెద్ద కుమార్తె అరబెల్లా రోజ్ సైతం పాల్గొన్నారు.

కూటమి మాట నిలబెట్టుకోవాలి..

లేదంటే ఉద్యమమే: వైసీపీ నేత

విశాఖపట్నం, (నినాదం):

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆదివారం బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు ఎందుకు చెప్పట్లేదని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

02

బయటపడ్డ నక్సల్స్

భారీ సారంగం

బీజాపూర్:

ల్లఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకున్న విషయం తెలిసిందే. తాజాగా సుక్మా-బీజాపూర్ సరిహ ద్దులో జరిగిన ఎన్‌కౌంటర్ తర్వాత, సైనికులు ఆ ప్రాంతంలో శోధించ డంలో పెద్ద విజయం సాధించారు.సుక్మా DRG సైనికులు భారీ సొరం గం కనుగొన్నారు. సుక్మా బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలోని తుమ్రేల్ మరియు తల్పేరు నదుల మధ్య నక్సలైట్ల పడవేయబడిన పదార్థాలను DRG సుక్మా సైనికులు స్వాధీ నం చేసుకున్నారు.

నక్సలైట్లు ఒక సొరంగం తవ్వి, ఆయుధాలు మరి యు పేలుడు పదార్థాల తయారీ సామాగ్రిని పారవేశారు. నక్సలైట్లు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అవ లంబించడం ద్వారా సైనికులకు హాని కలిగించడానికి ప్రయత్ని స్తున్నారు. నక్సలైట్లు బాంబులు తయారు చేయడానికి గాజు సీసా లను ఉపయోగిస్తున్నారు. సొరంగం నుండి ఆయుధాల తయారీ యంత్రం, విద్యుత్ తీగ, బాటిల్ బాంబులు ,భారీ మొత్తంలో నక్సల్ డంప్ పదార్థం స్వాధీనం చేసుకున్నారు.

తిరుమల టికెట్లు అమ్ముకుంటున్నారు

భూమన కీలక వ్యాఖ్యలు

తిరమల, (నినాదం: ఏపీ కూటమి నేతలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మున్నెన్నడూ లేని విధంగా తిరుమలలో దురాగతాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆదివారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు టికెట్లు అమ్ముకుంటు సంపదను సృష్టించుకుంటున్నారని విరుచుకుపడ్డారు.కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలలో ఏదో ఒకటి అపచారం జరుగుతుందని, అధికారుల అలసత్వం, అవినీతి విచ్చల విడిగా కనిపిస్తోందని ఆరోపించారు. కూటమి నాయకుల అండ చూసుకుని ఎర్రచందనం స్మగ్లింగ్ జోరుగా జరుగుతుందని, ఇటీవల నాలుగుసార్లు తిరుమలలో ఎర్రచందనం దొరికిందని పేర్కొన్నారు. ఏడుకొండల స్వామి కొలువుదీరిన ప్రాంతంలో మద్యం , బిర్యానీలు లభ్యమవుతున్నాయని, మాడ వీధుల్లో కూడా చెప్పులు వేసుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని విమర్శించారు.అధికారంలోకి వచ్చాక తిరుమలను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పి ఆలయ పవిత్రతను సర్వనాశనం చేస్తున్నారని కేంద్రం గుర్తించిందని అన్నారు. తిరుమలలో జరుగుతున్న వరుస ఘటనల నిగ్గు తేల్చేందుకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి దర్యాప్తుకు ఆదేశించగా రాత్రికి రాత్రే ఈ ఉత్తర్వులను వెనక్కి తీసుకుందని ఆరోపించారు.

ముద్దుల టీచర్



రాజస్థాన్, (నినాదం):

పాఠశాల అంటే దేవాలయంతో సమానం. ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది బడి. ధనిక, పేద అనే తేడా లేకుండా అందరూ ఐక్యమత్యంగా ఉండే దేవాలయం పాఠశాల. ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులు చేయాలనే ఉద్దేశ్యంతో బడిలో చేర్పించి అక్కడి టీచర్లతో.. మా పిల్లలకు క్రమ-శిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించండి అంటూ కోరతారు. ఇక విద్యార్థులకు క్రమ-శిక్షణ, విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు ఓ పాఠశాలలో పక్కదారి పట్టారు. ఇది తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు షాక్ అయ్యారు.వివరాల్లోకి వెళితే..

2వ పేజీలో..

లోకేష్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిందే.. మాజీ ఎమ్మెల్యే

రాజస్థాన్, (నినాదం):

మంత్రి నారా లోకేష్‌కి డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిందేనని, ఇది తన ఒకరి మాత్రమే కాదని, యావత్తు కార్యకర్తలు కోరుకుంటున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ గళం విప్పారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాతో పాటు, పలు మీడియా ఛానళ్లలో వస్తున్నకథనాలపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ స్పందించారు. లోకేష్ కి డిప్యూటీ సీఎం పదవి కట్టబెడితే తప్పేంటన్నారు. ఆయా పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయన్నారు. వాటిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీలకు ఉంటుందన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి వార్తలపై స్పందించారు. ఆదివారం పిఠాపురం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు. అందుకు ముఖ్యకారకుడు నారా లోకేష్ అని, ఇది ప్రతీ టిడిపి కార్యకర్త మాటగా వర్మ చెప్పుకొచ్చారు.

2వ పేజీలో..

ప్రభుత్వానికి అన్నీ అవకాశాలు కల్పిస్తోంది..

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

2వ పేజీలో..

లోకేష్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిందే.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే

పిఠాపురం, (నినాదం):

మంత్రి నారా లోకేష్‌కి డిప్యూటీ సీఎం ఇవ్వాల్సిందేనని, ఇది తన ఒకరి మాత్రమే కాదని, యావత్తు కార్యకర్తలు కోరుకుంటున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ గళం విప్పారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాతోపాటు, పలు మీడియా ఛానళ్లలో వస్తున్నకథనాలపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ స్పందించారు. లోకేష్ కి డిప్యూటీ సీఎం పదవి కట్టబెడితే తప్పేంటన్నారు. ఆయా పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయన్నారు. వాటిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీలకు ఉంటుందన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి వార్తలపై స్పందించారు. ఆదివారం పిఠాపురం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు. అందుకు ముఖ్యకారకుడు నారా లోకేష్ అని, ఇది ప్రతీ టిడిపి కార్యకర్త మాటగా వర్మ చెప్పుకొచ్చారు.కొన్ని ప్రాంతాల నుండి నాయకులు లోకేష్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలని కోరుతున్నారని, దీనికి తన మద్దతు కూడా ఉందని బాహటంగా వర్మ చెప్పుకొచ్చారు. గతంలో టీడిపి సకం ముగిసిందన్నే ప్రచారం నుండి, ప్రతీ కార్యకర్తకు జోష్ నింపిన ఘనత లోకేషదన్నారు. యువగళం పేరుతో 3 వేల కిలోమీటర్ల దూరం నడిచి ప్రజలకు భరోసాతో పాటు, కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చిన ఏకైక నాయకుడు లోకేష్ అని వర్మ గళాన్ని పెంచారు. రాబోవు కాలంలో పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత లోకేష్ పై ఉందని, చంద్రబాబు తర్వాత తరం నాయకుడు లోకేష్ అని , అందుకే డిప్యూటీ సీఎం కోరుకోవడంలో తప్పేముందన్నారు. రాబోవు కాలంలో పార్టీ ఏలా ఉంటుందనే ఆందోళనకు లోకేష్ ఒక్కడే మార్గనిర్దేశన్నారు. దీనిపై ఏలాంటి అపోహలకు, వక్రభాష్యాలకు పోవద్దని, ఇది టిడిపి కార్యకర్తలుగా తామంతా కోరుకుంటున్నామని వర్మ కుండబద్దలుకొట్టారు.

ఆయా పార్టీల లెక్కలు వారివే..

ప్రస్తుతం ఓడిపోయిన జగన్ భవిష్యత్తు ఏంటో ఎవరికి తెలియదు. కానీ ఆయనను సీఎం.. సీఎం అంటూ వైసీపీ కార్యకర్తలు అంటున్నారు. జనసేన పవన్‌ను సీఎం అంటున్నారు. అంటే ఇక్కడ ఎవరి పార్టీ అభిమానం వారికి ఉంటుందని వర్మ స్పష్టం చేశారు. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయడమంటే మరొకరిని తక్కువ చేయడం అని ఎందుకు అనుకోవాలని వర్మ సూటిగా ప్రశ్నించారు. పార్టీ మనుగడ కోసం, కార్యకర్తలకు ధైర్యం కోసం లోకేష్‌ని ఉన్నత స్థానంలో చూడాలనుకోవడంలో తప్పేమిలేదన్నారు. ఏదేమైనా అధినాయకుడు చంద్రబాబు నిర్ణయమే అందరికి శిరోధార్యమన్నారు. ఆయన కష్టపడిన వారిని గుర్తిస్తారనే నమ్మకం అందిరిలో ఉందని వర్మ చెప్పుకొచ్చారు.

వారందరి తొలగింపు

అమరావతి, (నినాదం):
ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ , సభ్యులను తొలగించింది. అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రంథాలయ ఛైర్మన్లను సైతం తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశాలు ఉండటంతో.. గత వైసీపీ ప్రభుత్వంలో నియమించిన వీరందరినీ తొలగించినట్టు తెలుస్తోంది.

ముద్దుల టీచర్

రాజస్థాన్ నినాదం:
పాఠశాల అంటే దేవాలయంతో సమానం. ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది బడి. ధనిక, పేద అనే తేడా లేకుండా అందరూ ఐక్యమత్యంగా ఉండే దేవాలయం పాఠశాల. ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులు చేయాలనే ఉద్దేశ్యంతో బడిలో చేర్పించి అక్కడి టీచర్లతో.. మా పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించండి అంటూ కోరతారు. ఇక విద్యార్థులకు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు ఓ పాఠశాలలో పక్కదారి పట్టారు. ఇది తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు షాక్ అయ్యారు.వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన టీచర్లు హద్దులు మీరి ప్రవర్తించారు. ఉపాధ్యాయులిద్దరు ముద్దులు, హగ్గులతో ఉన్న దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఈ వీడియోలను కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ క్రమంలో క్షణాల వ్యవధిలో వీడియో వైరల్ కావడంతో విద్యాశాఖ అధికారులు స్పందించారు.ఇంతకు ఈ వీడియో మార్ఫింగ్ చేశారా.. లేక వీడియోలో ఉన్న దృశ్యాలు వాస్తవమేనా అనే కోణంలో దర్యాప్తు చేసిన అధికారులు ఎట్టకేలకు అసలు విషయాన్ని గ్రహించి సదరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. ఇక ఈ వీడియో చూసిన నెటిజన్లు వారిపై దుమ్మెత్తిపోస్తున్నారు. స్కూళ్లో ఇటువంటి పాడు పనులేంటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెడు మార్గంలో నడిచే విద్యార్థులను మంచి మార్గంలో నడిపించాల్సిన ఉపాధ్యాయులు ఇలా ప్రవర్తించడం పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే ఈ ఘటన ఎప్పుడు జరిగిందో తెలియరాలేదు. కానీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

గుంటూరులో కొకైన్ కలకలం

గుంటూరు, (నినాదం:
వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి తమ ప్రభుత్వం గుంటూరు జిల్లాలో కొకైన్ కలకలం రేపింది. గుంటూరు ఎక్సైజ్ శాఖ పోలీసు లు దాడులు చేయడం ద్వారా 8.5 గ్రాముల కొకైన్ ను సీజ్ చేశారు. గుంటూరు శ్యామలా నగర్ వద్ద ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచా రించగా అసలు విషయం బయ టపడింది. రాష్ట్రంలో మొట్ట మొ దటి సారిగా కొకైన్ కేసుగా పోలీ సులు నమోదు చేశారు. గుంటూరు నగరంలో ఒక్క గ్రామ్ కొకైన్ 6 వేల నుంచి 3 వేల రూపాయల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి.నల్ల చెరువు కు చెందిన ముగ్గురు వ్యక్తులు టువంటి మాదక ద్రవ్యా లను నగరంలో అమ్మకాలు చేస్తు న్నారన్న సమాచారం మేరకు దాడు లు జరిపి 7 ప్యాకెట్లల్లో ఉన్నటు వంటి 8.5 గ్రాముల కొకైన్ ను సీజ్ చేశారు. గంజాయి మాదక ద్రవ్యా లకు సంబంధించిన వివరాలు 14 500 నెంబర్ కు సమాచారం ఇ వ్వాలని కోరిన ఎక్సైజ్ అధికారులు.

ఇంటి పైకప్పు మీద పడ్డ భారీ శాటిలైట్

కర్ణాటక, (నినాదం):

వ్యవసాయానికి 9గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి తమ ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని జలసంగి గ్రామంలో ఈ రోజు తెల్లవారుజామున ఓ ఇంటి పైకప్పు మీద పడ్డ భారీ శాటిలైట్ పేలోడ్ బెలూన్ భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అందులో ఓ భారీ మెషీన్ ఉండటం, అలాగే రెడ్ లైట్ ఒకటి వెలుగుతుండటం తో ఆందోళనకు గురైన గ్రామ స్థు లు అందులో ఉన్న లెటర్ ద్వారా. ఆ బెలూన్‌ను టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (%×ఖీ=%)- హైదరాబాద్ నింగిలోకి వదిలినట్టు పోలీసులు గుర్తించారు. బెలూన్‌ను వాతావరణంపై అధ్యయనం కోసం విడుదల చేశారని, దాని కారణంగా ఎలాంటి డ్యామేజ్ జరగలేదని స్థా నిక పోలీసులు తెలిపారు.

అయ్యో.. ఐదేళ్ల పాపకు..

చేయిని కోల్పోయిన కేతా లాస్యమాధురి

విద్యుత్ షాక్‌తో చేయిని కోల్పోయిన కూతురు

అల్లవరం, (నినాదం:

వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి తమ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి కొత్తకాలనీలో తల్లి కేతా రమాదేవి డాబాపై దుస్తులు ఆరవేస్తుండగా ఆడుకునేందుకు డాబా పైకి వచ్చిన ఐదేళ్ల కూతురు కేతా లాస్యమాధుని విద్యుత్ తీగ వల్ల షాక్‌కు గురై శనివారం తీవ్రంగా గాయాలపాలైంది. సంక్రాంతి సెలవులకు కాకినాడ నుంచి గోడి వచ్చిన లాస్యమాధురి డాబాపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ విద్యుత్ ప్రమాదానికి గురైన సమయంలో కుమార్తెను రక్షించబోయిన తల్లి రమాదేవి కూడా తీవ్రంగా గాయపడింది. తల్లీకూతుళ్లను కాకినాడ జీజీహెచ్‌కు తరలించి అత్యవసర వైద్యసేవలు అందించారు. తీవ్రంగా గాయపడిన లాస్యమాధురి కుడి చేతిని శస్త్ర చికిత్స చేసి కాకినాడ జీజీహెచ్ వైద్యులు తొలగించారు. తమ ఇంటిపై విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి, తొలగించాలని విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వల్లే చిన్నారి లాస్యమాధురి చేతిని కోల్పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తల్లీకూతుళ్లు విద్యుత్ ప్రమాదానికి గురైన సంఘటన గోడి గ్రామాన్ని కుదిపివేసింది. నివాస ప్రాంతాల్లో ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా ఈ సంఘటనపై అల్లవరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నామన్నారు.

భక్తుల వసతి గృహాల్లో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

తిరుపతి, (నినాదం:
రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టీటీడీ భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో టీటీడీ ఈవో జె.శ్యామల రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో టీటీడీ ఈవో వెంట ఆలయ అధికారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. ముందుగా స్విమ్స్ ఆసుపత్రిలో టీటిడి ఈవో, టీటీడీ జేఈవో వి.వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్ లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈవో అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవల పై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాల పై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్విమ్స్ లోని అత్యవసర సేవల విభాగం, నెఫ్రాలజీ వార్డు, ఐసీయూ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, ఆర్ ఐ సి యూ తదితర వార్డులను పరిశీలించారు.

విష్ణు నివాసంలో ఈవో తనిఖీలు..

తిరుపతిలోని శ్రీవారి భక్తుల వసతి సముదాయమైన విష్ణు నివాసం లో భక్తులకు అందుతున్న వసతి సదుపాయం, తదితర సౌకర్యాలు ఆదివారం వేకువజామున టిటిడి ఈవో, జేఈవో పరిశీలించారు. విష్ణు నివాసం లో గదుల కొరత కారణంగా హాల్, సెల్లార్ లో ఉన్న భక్తులతో ఈవో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనం కోసం వచ్చామని, సర్వదర్శనం టోకెన్లు పూర్తి అయిన నేపథ్యంలో తిరుమలలోని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళుతున్నామన్నారు. సోమవారం తిరుమలలోని క్యూ లైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్న సమాచారం ఉందా అని ఈవో భక్తులను అడుగగా, విష్ణు నివాసం లో శ్రీవారి దర్శనానికి సంబంధించిన సమాచారం పై నిరంతరం ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సోమవారం రోజున తిరుమల క్యూలైన్లు లోకి నేరుగా వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవచ్చనే సమాచారాన్ని భక్తులకు నిరంతరం చేరవేసేలా మైకులు ద్వారా ప్రకటనలు ఇవ్వాలని ఈవో అధికారులను ఆదేశించారు. టీటీడీ ఈవో చేపట్టిన తనిఖీల్లో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్ : అంబటి

అమరావతి, (నినాదం):

ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భజన పెంచారని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తండ్రి భజనను తగ్గించగా పవన్‌కల్యాణ్ పెంచారని విమర్శించారు. ఆదివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.రాష్ట్రంలో అసమర్థపాలన కొనసాగుతుందని, , ప్రభుత్వానికి దేనిపైనా కూడా కంట్రోల్ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో అనేక సమస్యలుండగా వైఎస్ జగన్ ప్యాలెస్‌లోపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు మాదిరిగా క్విడ్‌ప్రోకు పాల్పడి ఇళ్లను తీసుకోలేదని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు అవివేకం వల్లే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని మరోసారి ఆరోపించారు.తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి మానవతప్పిదంతోనే జరిగిందని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు. తిరుమలలో జరుగుతున్న మానవతప్పిదాలపై ఎన్డీయే ఎందుకు విచారణ జరిపించడం లేదని అంబటి నిలదీశారు.

నారా లోకేష్‌పై అమిత్ షా ఫిర్యాదు

రాష్ట్రంలో చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేష్ ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడపడితే అక్కడ వసూళ్ల కార్యక్రమాన్ని చేస్తున్నారని , ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , లోకేష్‌ను కంట్రోల్‌లో పెట్టాలని అమిత్ షా చంద్రబాబుకు సూచించారని తెలిపారు. చంద్రబాబుకు గత్యంతరం లేకనే పవన్‌ను డిప్యూటీ సీఎంగా చేశారని విమర్శించారు.

వైద్య విద్యార్థి ఆత్మహత్య

- **డాడీ, అమ్మా, తమ్ముడూ నన్ను క్షమించండి అంటూ సూసైడ్ నోట్**
- **మిమ్స్ వైద్య కళాశాలలో విషాదం**
- **స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు**

నెల్లిమర్ల, (నినాదం):
నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం విద్యార్థి ఆత్మూరి సాయిమణిదీప్ (24) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తను ఉంటున్న హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ సూసైడ్ నోట్ రాసి అందులో డాడీ, అమ్మా, తమ్ముడూ నన్ను క్షమించండి అంటూ కోరాడు. మణిదీప్ సొంతూరు పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు. తనయుడి మృతి వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు సాయంత్రానికి నెల్లిమర్ల చేరుకున్నారు. వారిని ఓదార్చడం ఎవరితీరం కాలేదు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన సాయిమణిదీప్ నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్ గదిలో మణిదీప్‌తో ఉంటున్న తోటి విద్యార్థులు పండుగకు స్వగ్రామాలకు వెళ్లారు. ఇంకా రాలేదు. శనివారం రాత్రి 7 గంటల వరకు పక్క రూమ్ విద్యార్థులతో మాట్లాడి తలుపులు వేసుకున్న మణిదీప్ ఆదివారం ఉదయం 10 గంటల వరకు బయటకు రాలేదు. పక్క రూమ్ విద్యార్థులకు సందేహం కలిగి కిటికీలో నుంచి చూశారు. మంచంపై లేకపోవడంతో గదిలోకి వెళ్లి పరిశీలించారు. బాత్ రూమ్‌లో అచేతనంగా పడి ఉన్నట్లు గుర్తించారు. విషయం యాజమాన్యానికి తెలియజేయడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడున్న ఆధారాల బట్టి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మణిదీప్‌కు బ్యాక్‌లాగ్ సబ్జెక్ట్స్ ఉండిపోయాయి. ఆ పరీక్షలు రాసేందుకు పండుగకు ఇంటికి వెళ్లలేదు. హాస్టల్‌లోనే ఉండిపోయాడు. ఓ పక్క ఏకాంతం, మరో పక్క మానసిక సంఘర్షణ కలిసి ఆత్మహత్యకు పురిగొల్పి ఉండవచ్చు. కళాశాల యాజమాన్యం, పోలీసులు ఇచ్చిన సమాచారంతో తల్లిదండ్రులు ఆత్మూరి శిరీష, ఆత్మూరి రామారావు, బంధువులు ఆదివారం సాయంత్రానికి నెల్లిమర్ల చేరుకుని భోరున విలపించారు. తండ్రి రామారావు నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలో ఉన్న వికాస్ విద్యా సంస్థలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు కాగా మణిదీప్ పెద్ద కుమారుడు. చిన్న కుమారుడు గౌరీనంద్ బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు.

మిమ్స్‌లో విషాదం

మిమ్స్‌లో వైద్య విద్యార్థి సాయిమణిదీప్ ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. యాజమాన్యం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. తోటి విద్యార్థులు సైతం కన్నీరు మున్నీరయ్యారు. మణిదీప్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డాడీ, అమ్మా.. నన్ను క్షమించండి..

సాయి మణిదీప్ మృతదేహం వద్ద పోలీసులకు లభించిన సూసైడ్ నోట్‌లోని అంశాలు కన్నీరు తెప్పిస్తున్నాయి. 'డాడీ, అమ్మా, నన్ను క్షమించండి' అంటూ వేడుకున్నాడు. 'గత పది సంవత్సరాలుగా మిమ్మల్ని చాలా చాలా కష్టపెట్టాను. బాధ పెట్టాను. నా వల్లే ఇంట్లో సంతోషం, ప్రశాంతత లేదు. నా వల్లే మీ ఆరోగ్యం కూడా బాగుండట్లేదు. ఎంత కష్టపడి చదువుదాం అన్నా చదవలేకపోతున్నా' అంటూ ఆ లేఖలో తన ఆవేదన వ్యక్తం చేశాడు. "రకరకాల ఆలోచనలు వస్తున్నాయి. ఎందుకు బాధపడతానో తెలీదు, ఎందుకు సంతోషంగా ఉంటానో తెలీదు. నా వల్ల నా చుట్టూ ఉన్న వాళ్లు కూడా ఏదో విధంగా బాధపడుతూనే ఉంటారు. ఆందోళన, కోపం, బాధ, భయం ఎందుకు ఎక్కువైపోతున్నాయో తెలీట్లేదు. లాస్ట్ 8-9 మాసాల నుంచి సూసైడ్ ఆలోచనలు తినేస్తున్నాయి. కాని ఎవరికీ చెప్పలేను. నా వల్ల తమ్ముడు కూడా చాలా బాధపడుతున్నాడు. ఇంట్లో పరిస్థితుల వల్ల నాకు నేనే పిచ్చోడిలా అనిపిస్తున్నా. అమ్మా నా కోసం ఎంతో చేశారు.నేను మాత్రం మిమ్మల్ని బాధలు పెడుతూనే ఉన్నా. మీ నిద్ర, ఆరోగ్యం అన్నీ నా వల్లే పోతున్నాయి. బతకాలి అంటే భయమేస్తోందమ్మా. నా గురించి కాదు, ఇంకా ఎంత కాలం మిమ్మల్ని బాధ పెడతా అని, మీరు ఆనందంగా ఉండటమే నాకు కావాలి. నన్ను క్షమించండి డాడీ, అమ్మ...సారీరా తమ్ముడు" అంటూ ఆ లేఖలో రాశాడు. సాయి మణిదీప్ ఆత్మహత్య కళాశాలలో తీవ్ర విషాదాన్ని నింపింది.

నేర పరిశోధనకు మైలురాయి

- **ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు**
- **తిరుపతిలో రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీని వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్‌షా**

తిరుపతి, (నినాదం:
తిరుపతిలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నేర పరిశోధనకు బాగా ఉపయోగపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. తిరుపతిలో రూ. 6.3కోట్లతో నిర్మించిన ఈ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఆదివారం ఆయన విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కాగా, ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ.. 2003లో మూడు విభాగాలతో ప్రారంభమైన ఈ ల్యాబ్ ప్రస్తుతం డీఎన్ఏ, ఆడియో, వీడియో పరిశోధనలను కలిపి మరింత విస్తృతంగా సేవలు అందిస్తోందన్నారు. పోక్సో, ఇతర పెద్ద కేసులకు సంబంధించిన డీఎన్ఏ శాంపిళ్లను ఇక్కడ పరీక్షించే వెసులుబాటు కలిగిందన్నారు. సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో చిన్న, చిన్న ఆధారాలను కూడా నిశితంగా పరిశీలించేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారి, జేడీ ఈశ్వరమ్మ, డీఎస్పీలు గిరిధర్, వెంకటనారాయణ, రామకృష్ణమాచారి, సీఐలు రాంకిషోర్, రామయ్య, ఎంటీవో రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయం వేమన పద్యం

అనంతపురం, (నినాదం:

దేశంలోనే తొలి సంఘ సంస్కర్త, యోగి వేమన అని యోగి వేమన రెడ్డి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. యోగివేమన జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న యోగి వేమన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, యోగివేమన రెడ్డి సేవాసంఘం నాయకులు ఆత్మారామిరెడ్డి, అనంత చంద్రారెడ్డి, బీఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేమన ఫౌండే షన ఆధ్వర్యంలో ఎస్-ఎస్‌బీఎన కళాశాలలో వేమన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఎస్కేయూ విశ్రాంత వీసీ హుసేనరెడ్డి, కేం ద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత అప్పిరెడ్డి హరినాథరెడ్డి, వేమన ఫౌండేషన అధ్యక్షుడు ఆచార్య రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సమాజ సేవకుడు కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు. జేఎన్టీ యూలో వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య,, ఓఎస్టీ దేవన్నలు వేమన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు భానుమూర్తి, వైశాలి గోర్పాడే, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం వారికి

అన్నీ అవకాశాలు కల్పిస్తోంది..

విజయవాడ, (నినాదం:
ప్రస్తుత ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అవకాశాలు కల్పిస్తోందని, వీటిని ఆసరాగా చేసుకొని ఎస్టీలు ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఆదివారం గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన గిరిజన - ఆదివాసి సమ్మేళనం కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సోదరులందరితో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గిరిజన- ఆదివాసీ ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచే లక్ష్యంతో, గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కి, ఇతర నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అలాగే గిరిజనులు, ఆదివాసీలు అంటే తనకు ప్రత్యేకమైన గౌరవమని, తాము జీవించటంతో పాటు, ప్రకృతిని కాపాడుకోవడానికి కట్టుబడిన వారి సంస్కృతి మహోన్నతమైనదని కీర్తించారు. అంతేగాక ప్రస్తుతం ప్రభుత్వం ఎస్టీ వర్గాలకు ఎన్నో అవకాశాలను అందిస్తోందని, వీటిని గిరిజన సోదరులు అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని కోరుకున్నారు. ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధి కోసం ఈ-కామర్స్, డిజిటల్ వ్యాపార మార్గాల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు.

కళ్లు చెదిరే విరాళం

తిరుమల, (నినాదం:
టీటీడీ ట్రస్టుల కు కళ్లు చెదిరే విరాళం వచ్చింది. చెన్నైకు చెందిన భక్తుడు వర్ధమాన్ జైన్ రూ.6 కోట్ల చెక్కులను సమర్పించారు. ఎస్వీబీసీకి రూ. 5 కోట్లు, ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ. కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు చెక్కును టీటీడీ అదనపుఈవోకు దాత వర్ధమాన్ జైన్ అందజేశారు. వెంకటేశ్వర స్వామిని నమ్ముకుంటే అంతా మంచి జరుగుతుందని, టీటీడీ ట్రస్టులకు విరాళం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.కాగా తిరుమల శ్రీవారిని ప్రతి రోజులు వేలాది మంది భక్తులు దర్శించుకుంటుంటారు. నగదు, బంగారం, వెండి, నగలు, బియ్యం, డాలర్లు వంటి కానుకలు నిత్యం సమర్పిస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చాలంటూ వెంకన్నకు వేడుకుంటుంటారు. ఈ కోరికలు తీరడంతో భక్తులు కానుకలు సమర్పిస్తుంటారు. ఇలా ప్రతి రోజు శ్రీవారి ట్రస్టులకు భక్తులు భారీగా విరాళాలు అందిస్తున్నారు. భక్తుల దర్శనాలతో వచ్చే కానుకలే కాకుండా ఇలా ట్రస్టులకు వచ్చే విరాళాలు కూడా స్వామివారికి భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి.

స్వీఎస్ఎన్ వర్మ సంచలన వ్యాఖ్యలు

పిఠాపురం, (నినాదం:
మంత్రి నారా లోకేశ్‌కు ఉప ముఖ్యమంత్రిపదవి ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తున్న వేళ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా మద్దతు తెలిపారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం ఇస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్న వాళ్లందరికీ 'యువగళం'తో లోకేశ్ సమాధానం చెప్పారని వర్మ గుర్తు చేశారు. జనసేన కార్యకర్తలు పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి అని పిలుస్తున్నారని, టీడీపీని బలోపేతం చేసి, కార్యకర్తలకు మనోధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటని నిలదీశారు. లోకేశ్ ఉప ముఖ్యమంత్రి కావాలని తాను కూడా కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి మాట కాదని, టీడీపీ కార్యకర్తలందరిదని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని వర్మ స్పష్టం చేశారు.కాగా నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో కాల్వ శ్రీనివాసులు చేసిన వ్యాఖ్యలను జనసేన సీరియస్‌గా తీసుకుంది. తమ అధినేత డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో ఆ పదవిని లోకేశ్‌కు ఎలా అడుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఇందుకు కౌంటర్‌గా రెండున్నరేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్‌కు కూడా ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ స్పందించారు. జనసేన నేతల వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

కూటమి మాట నిలబెట్టుకోవాలి..

లేదంటే ఉద్యమమే: వైసీపీ నేత

విశాఖపట్నం, (నినాదం:

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆదివారం బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ జరగదని ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు ఎందుకు చెప్పట్లేదని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే రూ.11వేల కోట్ల ప్యాకేజీకి ఎన్నో షరతులు పెట్టారన్నారు. దీని వెనుక ఏదో మతలబు ఉందని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. ప్రైవేటీకరణ జరగకుండా కూటమి నేతలు మాట నిలబెట్టుకోవాలని.. లేదంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేగాక, సొంతగా గనులు కేటాయించాలని, ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని తెలిపారు. యూపీలో అంతమంది కుంభమేళాకు వచ్చిన ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగలేదని ఆయన చెప్పారు. తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రచారం కోసం తాపత్రయం ఎక్కువ అని ఎద్దేవా చేశారు. ఈ తిరుపతి ఘటనను సుమోటోగా తీసుకోవాలంటూ చీఫ్ జస్టిస్‌కు తాను లేఖ సైతం రాశానని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు.

రైతులకు గుడ్ న్యూస్..

ఫ్రీ కరెంట్ కంటిన్యూ

గుంటూరు, (నినాదం:
వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గుంటూరు జిల్లాలో జరిగిన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంలో ఎలాంటి మార్పులులేన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో జగన్‌కు సంబంధించిన పత్రిక ప్రజలను తప్పు దోవ పట్టించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మీడియా ముసుగులో పదే పదే విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ తీసేస్తున్నట్లు ప్రచారం చేశారన్నారు. మొన్నటి వరకు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నామని చేసిన విష ప్రచారం బెడిసికొట్టిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు 9 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేస్తున్నామని మరో అసత్య ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగన్ విధ్వంస పాలనకు, చంద్రబాబుసంక్షేమ పాలనకు మధ్య చాలా తేడా ఉందని గొట్టిపాటి రవి కుమార్ ఎద్దేవా చేశారు.

హరిత సాయిని అభినందించిన లోకేష్

మంగళగిరి, (నినాదం:

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ లో నిర్వహించిన తెలుగు టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో యర్రబాలెంకు చెందిన ఆరాధ్యుల హరిత సాయిని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఆదివారం హరిత సాయి నగరానికి చెందిన మాధవి టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ పి మురళీ తో కలిసి మంత్రి నారా లోకేష్ ను తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షల్లో హరిత సాయి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమని మంత్రి లోకేష్ కొనియాడారు. హరిత సాయికి టైప్ రైటింగ్ లో చక్కని శిక్షణ ఇచ్చిన టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ పి మురళీని మంత్రి లోకేష్ అభినందించారు.

రెండు జిల్లాలు...ఐదు గ్రామాలు...

- రెవెన్యూకో జిల్లా... లా అండ్ ఆర్డర్‌కో జిల్లా
- ఎనిమిదేండ్లుగా రెండు జిల్లాల పరిధిలోనే గ్రామాలు
- గ్రామాలకు శాపంగా మారిన సర్కారు పాలనా నిర్ణయాలు
- ప్రభుత్వాలు.. పాలకుల తీరుపై గ్రామస్తుల అసహనం
- కష్టాలు తీర్చాలని వేడుకుంటున్న గ్రామాల ప్రజలు

భూపాలపల్లి, జనవరి19 (నినాదం న్యూస్): రాష్ట్రంలోనే ఈ ఐదు గ్రామాలకు ఓ వింత సమస్య నెలకొంది. పరిపాలనా సౌలభ్యం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్న జిల్లాలను ఏర్పాటు చేయగా ఎనిమిది ఏండ్లుగా ఐదు గ్రామాల ప్రజల జిల్లాల సమస్యతోనే సతమతమవుతున్నారు. రెండు జిల్లాల పరిధిలో ఐదు గ్రామాలు ఉండటమే వారికి శాపంగా మారింది. తమ సమస్యలను పరిష్కరించుకోవాలంటే తమ జిల్లా పరిధిలోని అధికారులకు విన్నవించాలే. కానీ ఈ ఐదు గ్రామాల ప్రజలు మాత్రం రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఓ జిల్లాలో...లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన సమస్యలు మరో జిల్లాలో పరిష్కరించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఐదు గ్రామాల ప్రజలు రెండు జిల్లాల అధికారుల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న పరిపాలన సౌలభ్య నిర్ణయాలపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్ జిల్లా విభజన తర్వాత...

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలో కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేశారు. ఇందులో ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు ఉన్నాయి. అయితే రెండు జిల్లాల ఏర్పాటుతో ఆయా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలకు జిల్లాల ఏర్పాటు తలనొప్పిగా మారింది. ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు గ్రామాల ప్రజలు రెవెన్యూ సమస్యల కోసం భూపాలపల్లి జిల్లాకు, లా అండ్ ఆర్డర్ సమస్య కోసం ములుగు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోంది.

విభజన తర్వాతనే సమస్యలు...

ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించారు. ఈ విభజనలో భాగంగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని పెద్దాపూర్, గుర్రంపేట గ్రామ పంచాయతీల పరిధిలోని సుబ్బక్కపల్లి, బావుసింగ్ పల్లి, రాంనాయక్ తండాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. దీంతో ఆ రెండు గ్రామపంచాయతీలు కాస్తా ఐదు గ్రామపంచాయతీలుగా మారాయి. నూతన విభజన చట్టం ఆధారంగా ఈ ఐదు గ్రామపంచాయతీలను ప్రభుత్వ అధికారులు రెవెన్యూ పరంగా భూపాలపల్లి మండల పరిధిలోకి తీసుకురాగా, లా అండ్ ఆర్డర్ శాఖను మాత్రం పాత వెంకటాపూర్ మండల పరిధిలోనే ఉంచారు. దీంతో ఈ ఐదు గ్రామ పంచాయతీల ప్రజల జీవన విధానం రెంటికి చెడ్డ రేవడిలా మారింది. నిత్యం ప్రజలు రెవెన్యూ ఇబ్బందులు ఉంటే భూపాలపల్లి జిల్లాకు, లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉంటే ములుగు జిల్లా పోలీసుల దగ్గరకు వెళ్తూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

సమస్యలు విన్నవించుకోవాలంటే...

ఐదు గ్రామపంచాయతీలు భూపాలపల్లి జిల్లా పరిషత్ పరిధిలో ఉండగా అసెంబ్లీ సెగ్మెంట్ పరంగా ములుగు పరధిలో ఉన్నాయి. ఈ ఐదు గ్రామాల ప్రజలు తమ సమస్యను విన్నవించుకోవాలంటే ఏ ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాలో తెలియని అయోమయంలో పడ్డారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై తీవ్ర ప్రభావం చూపడం ఆ గ్రామస్తులకు ఆందోళన కల్గిస్తోంది. గత ప్రభుత్వం పాలనా కాలంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్రూం ఇండ్ల స్కీంలో ఈ ఐదు గ్రామాలను చేర్చకపోవడంతో ఏ ఒక్కరికి ఈ పథకంలో లబ్ది జరుగలేదు. ఇలా ఇప్పటికీ ఈ గ్రామాల ప్రజలు పాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

తమ ఇబ్బందులు తొలగించాలని...

ఎనిమిదేండ్లుగా రెండు జిల్లాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం ఆలోచన చేసి తమ సమస్యకు పరిష్కారమార్గం చూపాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలో ఉన్న ఐదు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, లా అండ్ ఆర్డర్ సమస్యల కోసం రెండు జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, రెండు జిల్లాల సమస్యతో తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం అందడం లేదని వాపోతున్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్ణయం మూలంగా తాము ఎనిమిది ఏండ్లుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని, ప్రస్తుత ప్రభుత్వం, అధికారులు, పాలకులు ప్రత్యేక చొరవ తీసుకుని తమ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

న్యాయం జరగడం లేదు..

మా ఊరు రెండు జిల్లాలు, రెండు మండలాల పరిధిలో ఉండడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నాం. ఎనిమిది ఏళ్లుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఏం చేయలేకపోయారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అందుకోలేక పోతున్నాం. ప్రభుత్వం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ఏదో ఒక జిల్లాలో మా గ్రామాలను కలపాలి.

– పోదేటి రవీందర్ గౌడ్, గుర్రంపేట

ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నాం

మా ఐదు గ్రామ పంచాయతీలు రెండు జిల్లాల పరిధిలో ఉండటం వల్ల ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందుకోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వెంటనే మా సమస్యను పరిష్కరించి ఇబ్బందులను తొలగించాలి.

– మామిడి రాజు, పెద్దాపూర్

సమస్యల పరిష్కారం కోసం రెండు జిల్లాల చుట్టూ తిరగలేకపోతున్నాం..

గ్రామంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంటే ఒక జిల్లా, రెవెన్యూ సమస్యల కోసం మరో జిల్లాకు తిరగలేక పోతున్నాం. ఎనిమిది ఏళ్లుగా ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నప్పటికీ ఏ ప్రభుత్వం స్పందించలేదు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం స్పందించి వెంటనే మా సమస్యకు పరిష్కారం చూపాలి.

– ముక్కెర శోభన్, గుర్రంపేట

UNITY Small Finance Bank

Unity Small Finance Bank Limited
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం.	డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం
1. జ్యోతి సి ఫుడ్స్ 2. కర్రి జ్యోతి 3. కర్రి సాయి రుణ ఖాతా నంబర్లు: USFBVJWLOAN000005009117 స్వాధీనం రకం: భౌతికముగా స్వాధీనత తేదీ: 16-01-2025	డిమాండ్ నోటీసు తేది: 21.05.2024 18/05/2024 నాటికి రూ. 15,93,395/- (రూపాయలు పదిహేను లక్షల తొంభై మూడు వేల మూడు వందల తొంభై ఐదు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: బాపట్ల జిల్లా, ఎం.వి.పాలెం, సబ్-జిల్లా, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ ఏరియా, నిజాంపట్నం గ్రామం, డి.నెం. 436/3సి2, 121 చ.గ.ల విస్తీర్ణము గల స్థలము మరియు ఆర్‌సిసి భవనము మరియు ఎసిసి షెడ్‌తో గల డోర్ నెం. 8-172, అస్సెస్‌మెంట్ నెం. 1572 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: సింగోతు బిక్షులుకి చెందిన స్థలము, పడమర: దండుప్రోలు నాగేంద్రంకి చెందిన స్థలము, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: పంచాయతీ రోడ్. పై సరిహద్దుల పరిధిలో 121 చ.గ.ల విస్తీర్ణము గల స్థలముతో ఆర్‌సిసి భవనము మరియు అందులోని ప్లింత్ ఏరియా: 470 చ.అ.ల ఆర్.సి.సి., 120 చ.అ.ల ఎ.సి.సి.	
1. నాగమణి జనరల్ స్టోర్స్ 2. వక నాగమణి 3. వక కార్తీక్ రుణ ఖాతా నంబర్లు: - USFBVJWLOAN000005008771 స్వాధీనం రకం: భౌతికముగా స్వాధీనత తేదీ: 17-01-2025	డిమాండ్ నోటీసు తేది: 16.05.2024 11/05/2024 నాటికి రూ. 16,23,737.00/- (రూపాయలు పదహారు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ముప్పై ఏడు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి సబ్-జిల్లా, సలపాడు గ్రామ పంచాయతీ ఏరియా, సేకూర్ గ్రామం, డి.నెం. 834, 145.2 చ.గ.ల విస్తీర్ణము గల స్థలము మరియు ఎసిసి షీటెడ్ ఇల్లు గల డోర్ నెం. 15-230, అస్సెస్‌మెంట్ నెం. 1239 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: సుద్దపల్లి చిట్టెమ్మ యొక్క మిగిలిన స్థలము, తూర్పు: పంచాయతీ బజార్, పడమర: అంగన్‌వాడీ స్కూల్. పై సరిహద్దుల పరిధిలో 145.2 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలముతో ఎసిసి షీట్‌తో భవనము మరియు అందులోని ప్లింత్ ఏరియా: 470 చ.అ.ల ఆర్.సి.సి., 120 చ.అ.ల ఎ.సి.సి.	
1. భార్గవ్ డైరీ ఫార్మ్ 2. మల్నీడి ఆశా లత 3. మల్నీడి భార్గవ్ కుమార్ రుణ ఖాతా నెంబర్: - USFBVJWLOAN000005007323 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 17-01-2025	డిమాండ్ నోటీసు తేది: 12.09.2024 12.09.2024 నాటికి రూ. 25,57,996.76/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఆరు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొటికలపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం. 39/2లోని అస్సెస్‌మెంట్ నెం. 82, డోర్ నెం. 1-82, అస్సెస్‌మెంట్ నెం. 62 (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) డోర్ నెం. ఎల్-48 గల గ్రౌండ్, మొదటి అంతస్తు గల భవనముతో పాటు 145.2 చ.గ.ల విస్తీర్ణము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: మల్నీడి అంకారావు యొక్క ఆస్తి, దక్షిణం: మల్నీడి సాంబశివరావు యొక్క ఆస్తి, తూర్పు: మల్నీడి శ్రీనివాస రావు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు.	
1. రాజా రావు ఆనియన్స్ బిజినెస్, 2. కలవకొల్లి రాజా రావు 3. కలవకొల్లు భూలక్ష్మి రుణ ఖాతా నెంబర్: - USFB-VJWLOAN000005007820 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 17-01-2025	డిమాండ్ నోటీసు తేది: 12.09.2024 12-09-2024 నాటికి రూ. 10,51,916/- (రూపాయలు పది లక్షల యాభై ఒక వెయ్యి తొమ్మిది వందల పదహారు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, కాకుమాను మండలం, బోదిపాలెం శివారు కొంతివానిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, బోదిపాలెం గ్రామకంఠం, డి.నెం. 106, అస్సెస్‌మెంట్ నెం. 297, 106 చ.గల విస్తీర్ణము గల స్థలము మరియు డోర్ నెం. 3-96తో ఆర్‌సిసి భవనము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కొనతల వెంకయ్యకు చెందిన ఆస్తి- 45', దక్షిణం: పంచాయతీ రోడ్డు- 21'2", పడమర: కొలవకొల్లు యేదుకొండలుకు చెందిన ఆస్తి-45', ఉత్తరం: కొండ శివయ్యకు చెందిన ఆస్తి- 21'3". పై సరిహద్దుల పరిధిలో 106 చ.గ.లు లేదా 88.629 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలముతో ఆర్‌సిసి భవనము ప్లింత్ ఏరియా: 435 చ.అ.ల.	
1. స్వప్న పౌల్ట్రీ ఫామ్ 2. అంబాలా స్వప్న 3. అంబాలా మనోజ్ కుమార్ రుణ ఖాతా నంబర్లు: - USFBWARLOAN000005008918 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 17-01-2025	డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 08/10/2024 నాటికి రూ. 10,42,924.88/- (పది లక్షల నలభై రెండువేల తొమ్మిది వందల ఇరవై నాలుగు మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: తెలంగాణ రాష్ట్రం, సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి జిల్లా వరంగల్ కార్యాలయ పరిధిలోని హన్మకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం, వల్బాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 502ఎ/బి లోని 605.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి పై గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: అంబాల కృష్ణ భూమి, దక్షిణం: అంబాల కృష్ణ భూమి, తూర్పు: దండేపల్లి మెయిన్ రోడ్, పడమర: అంబాల మనోజ్ కుమార్ భూమి.	
1. వశిష్ట ఇంజనీరింగ్ 2.మున్నం వెంకట నాగ హర్షవర్ధన్ 3. మున్నం సరళ రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005009792 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 18-01-2025	డిమాండ్ నోటీసు తేది: 12.09.2024 12/09/2024 నాటికి రూ. 25,35,004/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఎ.పి., బాపట్ల జిల్లా, చీరాల మండలం, ఓడరేవు పంచాయతీ, ఓడరేవు వద్ద ఉన్న 916 చ.అ.ల (ఎసిసి) ప్లింత్ ఏరియాతో 345.3/4 చ.గ.లు లేదా 289.047 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 735/16బి1 వీపూరుపాలెం, ఇంటి నెం. 1-240 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: కారుమంచి లక్ష్మీనారాయణ స్థలము- 63'-06", దక్షిణం: కాటినేడి కోండలరావు స్థలము- 63'-06", తూర్పు: జాయింట్ బాటా 49'-00", పడమర: పులి వెంకటేశ్వరు స్థలము- 49'-00".	
1. మెస్సర్స్ శ్రీ కనక దుర్గ కిరణ్ అండ్ జనరల్ స్టోర్ స్టేషనరీ అండ్ జిరాక్స్ 2. కురాకుల రేణుక 3. కురాకుల పుల్లారావు రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005011432 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 18-01-2025	డిమాండ్ నోటీసు తేది: 03.01.2024 12-09-2024 నాటికి రూ. 26,69,704/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల నాలుగు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వనస్థలిపురం, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, సాహెబ్‌నగర్ ఖుర్ద్ గ్రామం, చింతలకుంట వద్ద ఉన్న బ్లాక్ నెం.5, వార్డు నెం. 5, ప్లాట్ నెం. 32లోని భాగము, 657 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 73 చ.గ.లు లేదా 61.03 చ.మీ.ల విస్తీర్ణము గల నెం. 5-5-727/32 భాగము (పిటిఐఎన్ నెం. 1030513904) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఎ.పెంటయ్యకు చెందిన ఇల్లు, దక్షిణం: ఇంటి నెం. 5-5-727/32, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: 6' వెడల్పు రోడ్డు.	
1. లిషిక డైరీ ఫామ్ 2. మనుక సరిత 3. మనుక మల్లేష్ రుణ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005005881 మరియు USFBHYDLOAN000005013524 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 18-01-2025	డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 08-10-2024 నాటికి రూ. 29,22,832.18/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అంబర్‌పేట్, పటేల్‌నగర్ వద్ద ఉన్న ఫ్లాట్ నెం.164, 66.05 చ.మీ.లకు సమానమైన లేదా 79 చ.గ.ల విస్తీర్ణము (ప్లింత్ ఏరియా 655 చ.అ.ల ఆర్‌సిసి) గల మున్సిపల్ నెం. 2-3-50/ఎ/163 (పిటిఐఎన్: 1165500561) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పోరుగువారి ఇల్లు, ఉత్తరం: పోరుగువారి ఇల్లు ఇం.నెం. 2-3-603/50/ఎ/164/2, దక్షిణం: పోరుగువారి ఇం.నెం. 2-3-603/50/165/ఎ.	

తేది: 20.01.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ — సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

పవన్‌ను సీఎం సీఎం అని అన్నప్పుడు..

లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటీ,?

- నిలదీసిన టీడీపీ నేత

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్లు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటివరకు టీడీపీ కార్యకర్తల నుంచే వినిపించగా.. ఇప్పుడు సెకండ్ గ్రేడ్ కేడర్ కూడా ఈ డిమాండ్‌ను వినిపిస్తుంది. తాజాగా మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అడిగారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేశారు. ఎవరి పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, దీన్ని సోషల్ మీడియా, మీఇయా ఛానళ్లు వక్రీకరించడం సరికాదని హితవుపలికారు. నారా లోకేశ్ కష్టాన్ని గుర్తించాలని కేడర్ కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఓడిపోయి, భవిష్యత్తు ఏంటో కూడా తెలియని జగన్నే సీఎం.. సీఎం అని అంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు.. అలాంటిది తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీశారు. కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తగా లోకేశ్ డిప్యూటీ సీఎం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి అభిప్రాయం కాదని.. కార్యకర్తల మనసులోని మాట అని చెప్పారు. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని.. అది కార్యకర్తలు అందరికీ శిరోధార్యం అని స్పష్టం చేశారు.

నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి నారా లోకేశ్ వంద శాతం అర్హుడని పేర్కొన్నారు. రాజకీయంగా అనేక డక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను లోకేశ్ నిరూపించుకున్నారని అన్నారు. లోకేశ్ బాబు పోరాట పటిమను చూసి టీడీపీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి, ఆయన నాయకత్వానికి జై కొట్టిందని తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన లోకేశ్ పేరును పరిశీలించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: ఇ బ్లాక్, 5వ ఫ్లోర్, 105, సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ. ఫోన్: 040-27897743, 27897744, 27815895, ఇమెయిల్: info@pankajpolymers.com,, వెబ్‌సైట్: www.pankajpolymers.com,
CIN: L24134TG1992PLCO14419 (రూ.లక్షలలో)

31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూనా

వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సంవత్సర ముగింపు
	31.12.2024 ఆడిట్ కానివి	30.09.2024 ఆడిట్ కానివి	31.12.2023 ఆడిట్ కానివి	31.12.2024 ఆడిట్ కానివి	31.12.2023 ఆడిట్ కానివి	31.03.2024 ఆడిట్ అయినవి
ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	52.69	19.30	49.13	122.06	208.06	257.64
ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము, మరియు మినహాయించిన ఐటమ్స్)	(0.36)	(6.31)	0.19	(12.52)	(8.03)	(14.21)
ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు ఐటమ్స్ తర్వాత)	(0.36)	(6.31)	0.19	(12.52)	(8.03)	(14.21)
ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుల తర్వాత (మినహాయింపు ఐటమ్స్ తర్వాత)	(0.29)	(6.08)	0.19	(12.00)	(8.03)	(12.78)
ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/నష్టం పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర అదాయం పన్ను తర్వాత కలిగివుంటాయి)	(0.29)	(6.08)	0.19	(12.00)	(8.03)	(12.78)
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-)	554.39	554.39	554.39	554.39	554.39	554.39
ఇతర ఈక్విటీ						550.71
ప్రస్తుతకాలమునకు వాటాకు ఆదాయములు (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-)						
-బేసిక్ & డైల్యూటెడ్: (రూ.లలో)	(0.01)	(0.10)	0.00	(0.22)	(0.14)	(0.23)

గమనికలు :
1. 31 డిసెంబర్, 2024 నాటి పైన తెలిపిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిటర్ రిపోర్ట్‌తో పాటు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pankajpolymers.com వద్ద కూడా లభ్యమగును.
2. 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు 18 జనవరి, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డ్‌చే ఆమోదించబడినవి. మరియు పై ఫలితాలు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లచే సమీక్షించబడినవి.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
పంకజ్ గోయెల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00010059

ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 18-01-2025

ఏడుపదుల వయస్సులోనూ అన్‌స్టాపబుల్..

- సీఎం చంద్రబాబు హెల్త్ సీక్రెట్ ఇదేనట..

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): చంద్రబాబా.. మజాకా..! ఏడుపదుల వయస్సులోనూ చూడ్డానికి యమా హుషారుగా కనిపిస్తారు. గంటలకొద్దీ అధికారులతో రివ్యూలు చేస్తారు. అలసట అనేదేలేకుండా ఎంతసేపైనా మాట్లాడతారు. మార్నింగ్ ఎలా ఉంటారో ఈవినింగ్ కూడా అదే ఎనర్జీతో కనిపిస్తారు. అంతేకాదు పొలిటికల్‌గా అస్సలు ప్రెజర్ తీసుకోరు. అసలేంటి? సెవెన్టీ ప్లస్‌లో ఇంత ఎనర్జీ ఎక్కడి నుంచి వస్తోంది! ఏం తింటారు.. ఏం చేస్తారు..? ఎప్పుడూ ప్రశాంతంగా ఉండటానికి కారణాలేంటి.? అసలాయన ఫిట్‌నెస్ మంత్ర ఏంటి.? అంటూ రకరకాల చర్చలు ఎప్పటికీ నడుస్తూనే ఉంటాయి. అయితే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు చెప్పిన ఫైవ్ ఫార్ములా కాన్సెప్ట్ ఆయన హెల్త్ సీక్రెటే అన్నట్లుగానే ఉంది.! ఏడుపదుల వయస్సులోనూ అన్‌స్టాపబుల్ అంటున్నారు సీఎం చంద్రబాబు. పనిచేస్తే మీకు అలుపొస్తదేమో.. నాకు మాత్రం ఊపొస్తదన్న రేంజ్‌లో ఫుల్ ఎనర్జీతో కనిపిస్తారు. ఏజ్ జస్ట్ నెంబర్ మాత్రమేనంటూ దూకుడు చూపిస్తున్నారు. గంటలకొద్దీ రివ్యూలు చేసినా రోజులో ఎన్ని పర్యటనలున్నా.. కారులేకున్నా.. కాన్వాయ్ రాకున్నాఅస్సల్ తగ్గేదేలే అన్నట్లుంటారు. కేవలం ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండటమే కాదు మెంటల్‌గానూ వెరీ స్ట్రాంగ్‌గా కనిపిస్తారు. అయితే ఆయన ఫిట్‌నెస్ అండ్ పీస్ ఆఫ్ మైండ్‌పై ఎన్ని డిబేట్లు నడుస్తున్నా ఇప్పటిదాకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు చంద్రబాబు. ఇక లేటెస్ట్‌గా స్వచ్ఛ ఆంధ్రా ప్రోగ్రామ్‌లో ఆయన చేసిన కామెంట్స్.. ఆయన ఫిట్‌నెస్ మంత్రను తెలియజేసేలా ఉండటం చర్చనీయాంశమైంది. కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు సీఎం చంద్రబాబు. అందులోభాగంగానే నెలలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రాకు కేటాయించాలన్నారు. ప్రతిఒక్కరూ ఆ రోజు స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొనాలన్నారు. మార్పే నామార్క్ అంటూ సూపర్ డైలాగ్ పేల్చారు. తాను వెళ్లి వచ్చినచోట మార్పు ఉండాలి.. అలాగే తాను ప్రవేశపెట్టే పథకాలతో మార్పు రావాలన్నారు. అంతేకాదు ప్రతిఒక్కరిలో మార్పు వస్తేనే సమాజం కూడా అద్భుతంగా మారుతుందంటూ స్వచ్ఛ ఆంధ్రా కోసం 5 సూత్రాలను డిజైన్ చేసి క్లియర్ కట్‌గా ఎక్స్‌ప్లేన్ చేశారు. ఐదు సూత్రాల్లో మొదటిది మైండ్ ప్యూరిఫికేషన్. అనునిత్యం మైండ్‌ని కంట్రోల్ చేసుకోవాలన్నారు చంద్రబాబు. మైండ్ కంట్రోల్‌లోకి మనిషి వెళ్తే.. ఎన్నో అనార్థాలు జరుగుతాయన్నారు. ఇక రెండోది బాడీ ప్యూరిపికేషన్. ఇష్టానుసారంగా తింటే ఇక అంతే సంగతులంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఇక ఇంటి శుద్ధితోనే ఆహ్లాదకర వాతావరణమంటూ మూడో సూత్రాన్ని చెప్పారు చంద్రబాబు. ఇళ్లు పరిశుభ్రంగా ఉంటేనే.. సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఇక నాలుగోది పరిసరాల పరిశుభ్రత. యస్.. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. మైండ్ కూడా షార్ప్‌గా పనిచేస్తుందన్నారు చంద్రబాబు. ఇక లాస్ట్ అండ్ ఫైనల్‌గా వర్క్‌ప్లేస్ నీట్‌గా ఉంటేనే వందశాతం స్వచ్ఛత సాధ్యమన్నారు చంద్రబాబు. ఇక ఈ ఐదు సూత్రాలను ఫాలో అయితే అద్భుతాలు సాధించవచ్చున్నారు చంద్రబాబు. హెల్తీగా మారడంతోపాటు.. మానసిక ప్రశాంతత, సమాజశుద్ధి సాధ్యమవుతుందన్నారు. మొత్తంగా ఈ ఐదు సూత్రాలను బేస్ చేసుకుని.. చంద్రబాబు ఫిట్‌నెస్ అండ్ పీస్ ఆఫ్ మైండ్‌పై చర్చలు జరుగుతున్నాయి. అయన ఆరోగ్యకరమైన జీవితానికి ఈ ఫైవ్ ప్రిన్సిపుల్సే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన పాటించే విషయాలనే అందరిని చెప్పారని.. హెల్తీ సొసైటీ-క్లీన్ సొసైటీ లక్ష్యంలో భాగంగా ఆయన తూచా తప్పకుండా పాటించే వాటితోనే స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమాన్ని డిజైన్ చేశారంటూ డిబేట్స్ నడుస్తున్నాయ్.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో కృషి చేస్తా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ

కరీంనగర్, జనవరి 19(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణం లో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) ఉదయం పద్మనగర్ లో ఉన్న మార్క్ ఫెడ్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో కలసి ముఖాముఖి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ,.ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలియజేయడం జరిగింది.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా మీ ముందుకు వస్తున్నానని తెలియజేయడం జరిగింది.శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని.. మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో టీడీపీ నేత మృతి

తిరుపతి, జనవరి 19(నినాదం న్యూస్): ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో ఏనుగులు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ఏనుగుల దాడిలో మరో వ్యక్తి మృతి చెందడం కలకలం రేపుతుంది. ఏపీలోని తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఏనుగుల దాడిలో టీడీపీ యువనేత రాకేశ్‌చౌదరి మృతి చెందాడు. కందులవారిపల్లి ఉపసర్పంచ్‌గా, టీడీపీ మండల అధ్యక్షుడిగా ఉన్న రాకేశ్ చిన్న రామాపురం కొంగరవారిపల్లిలో ఏనుగుల గుంపు ఉందన్న సమాచారంతో తోటలోకి వెళ్లాడు. ఏనుగుల రాకను గమనించకపోవడంతో కాళ్లకింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని అర్ధరాత్రి ఘటనాస్థలానికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాకేశ్ మరణం టీడీపీకి తీరనిలోటని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మంత్రివర్గం.. చేస్తారా
ఆదిలాబాద్ కు న్యాయం!?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాదికిపైగా గడిచిపోయింది. ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాల అమలును కొనసాగిస్తున్న ప్రభుత్వం.. ఇప్పుడు స్థానిక, మున్సిపల్ ఎన్నికల కోసం కూడా కసరత్తు జరుగుతున్నది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల కంటే ముందే మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే చర్చ జరుగుతున్నది. ఇటీవల ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర కాంగ్రెస్ కీలక నాయకులు.. అక్కడ కేసీ వేణుగోపాల్ తో చర్చలు జరిపారు. ఇందులో కేబినెట్ విస్తరణపై స్పష్టత వచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం ఆరు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. ఇప్పుడైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు న్యాయం జరుగుతుందా అనే అనుమానం వ్యక్తమవుతున్నది.

నలుగురు ఎమ్మెల్యేలున్నా..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇందులో నాలుగు కాంగ్రెస్, నాలుగు బీజేపీ, రెండు బీఆర్ఎస్ పార్టీలు గెలుపొందాయి. కాంగ్రెస్ తరపున బెల్లంపల్లి నుంచి గెలిచిన వినోద్ కు ఉమ్మడి రాష్ట్రంలో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పని చేసిన అనుభవముంది. మంచిర్యాల నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, చెన్నూర్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే గడ్డం వివేక్ లు తొలిసారి ఎమ్మెల్యేలే అయినా.. గతంలో ఎమ్మెల్సీ, ఎంపీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఖానాపూర్ నుంచి వెడ్మ బొజ్జు మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మొదటగా తన మంత్రివర్గంలో పది మందికి అవకాశమిచ్చారు. అయితే ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒక్కరిని కూడా ఎంపిక చేయలేదు. అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం నుంచి మల్లు ముగ్గురు మంత్రులుగా ఉండడం గమనార్హం. మంత్రి వర్గ విస్తరణ జరిగితే.. ఎన్ని పదవులు భర్తీ చేసినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒక్కరినైనా మంత్రి పదవి కేటాయించాలనే డిమాండ్ జిల్లా ప్రజల నుంచి వినిపిస్తున్నది.

ఆదిలాబాద్ పై అంత అక్కసెందుకు?

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే వివక్ష చూపుతున్నదనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల కారణంగానే ఇలా చేస్తున్నదనే ప్రచారం జరుగుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది స్థానాల్లో కేవలం నాలుగింటిలో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. అదే టైమ్ లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉంటే.. ఖానాపూర్ లో మినహా మరెక్కడా విజయం సాధించలేదు. ఇక్కడ నాలుగింటిలో బీజేపీ, రెండింటిలో బీఆర్ఎస్ నెగ్గాయి. ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమ ప్రాంతమంతా బీజేపీ, బీఆర్ఎస్ హవానే కొనసాగింది. ఎంపీ ఎన్నికల్లోనూ ఆదిలాబాద్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకున్నది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. అనుకున్న మేర ఫలితాలు రాకపోవడంతోనే కాంగ్రెస్ ఇలా వ్యవహరిస్తున్నదని పొలిటికల్ సర్కిళ్లలో డిస్కషన్స్ జరుగుతున్నాయి.

బీఆర్ఎస్ హయాంలోనే కాస్త నయం....

ఉమ్మడి రాష్ట్రం నుంచే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరు లేదా ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వాలనే సంస్కృతి నడుస్తున్నది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ఇదే సంస్కృతిని బీఆర్ఎస్ కూడా కొనసాగించింది. మొదటి సారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నను మంత్రి పదవులను అప్పగించింది. రెండో సారి అధికారంలోకి వచ్చాక ఇంద్రకరణ్ రెడ్డిని మంత్రిని చేసింది. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ విప్ గా పని చేశారు. కాంగ్రెస్ హయాంలో కనీసం ఆ విప్ పదవి కూడా ఇవ్వకపోవడంపై విస్మయం వ్యక్తమవుతున్నది.

మైనార్టీలకైనా న్యాయం చేస్తారా?

సామాజిక సమీకరణాల పరంగా చూసుకుంటే.. మంత్రివర్గంలో మైనార్టీలు లేరు. మరోవైపు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల్లో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేకపోవడం రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటి సారి. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు స్థానాలను ముస్లింలకు కేటాయించింది. నిజామాబాద్ అర్బన్ నుంచి మహమ్మద్ షబ్బీర్ అలీ, జూబ్లీహిల్స్ నుంచి మహమ్మద్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్, మలక్ పేట్ నుంచి షేక్ అక్బర్, చార్మినార్ నుంచి ముజీబ్ షరీఫ్, కార్వాన్ నుంచి ఉస్మాన్ అల్ హాజ్రీ పోటీ చేశారు. వీరిలోఒక్కరు కూడా విజయం సాధించలేకపోయారు. మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గం చేంజ్ చేయడంతో ఆయన ఓడిపోయారనే చర్చ జరిగింది. అయితే ప్రస్తుతం ఆరుగురికి మంత్రివర్గంలో తీసుకునే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఒక్క మైనార్టీ నాయకుడికైనా అవకాశం కల్పించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. అయితే మీర్ అమీర్ అలీ ఖాన్ ను ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా చేసింది. ఆయనను మంత్రివర్గంలో తీసుకుంటే బాగుంటుంది. అలా కాకపోయినా.. మరో సీనియర్ మైనార్టీ నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకొని.. ఆ తర్వాత ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని మైనార్టీ సమాజం కోరుతున్నది. అప్పుడే ప్రమాణస్వీకారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన.. సామాజిక న్యాయం పూర్తవుతుంది.

-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464

శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ
భారత రత్న ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ వర్ధంతి

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కానిస రిహద్దు గాంధీ అంటే కొంతమందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్గా జన్మించి, జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్య్ర సమరయోధుడు సరిహద్దు గాంధీ.

ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. 'నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసామార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను' అన్న ప్రతిజ్ఞతతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు సరిహద్దు గాంధీ. బాద్షా ఖాన్ గా సరిహద్దు గాంధీ గా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారమును పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను "ఖుదాయి ఖిద్మత్గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారతదేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన పష్టున్ స్వాతంత్ర్య కార్యకర్త. 'బచా ఖాన్' గా ప్రసిద్ది చెందిన అతను మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు మరియు మిత్రుడు, అయన భారతదేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత అతను జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు'. 'వేలాది అహింసా పఠాన్ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉట్మాన్జైలోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), మరియు 1927 లో యువ ఉద్యమమైన 'పాక్స్టన్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత , అతను పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్స్టన్' (పాష్టున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం యొక్క లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది, అతను 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు. 1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసుకున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. వారు స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నారు.1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వారించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని మరియు ఖుదై ఖిద్మత్గర్, మరియు నేను మాత్రమే సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి గౌరవాన్ని తిరస్కరించారు. అతను చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు.

భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడుతుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడమని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడటానికి ప్రతిజ్ఞ చేయమని ఒప్పించాడు. అతను ఈ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అతని "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సర్వర్లు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి ఒప్పించాడు. బ్రిటిష్ పాలన ముగిసిన తరువాత భారతదేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మంది శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా నిరంతరం కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాదనే అవసరమైన నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్లో పాఠశాలలను తెరిచాడు, మహిళలను సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చాడు మరియు తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రతిజ్ఞ చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయనాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు. మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశారు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మా నాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో

గఫర్ ఖాన్తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్లు పాల్గొనలేదు. 'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. చివరకు మీరు మమ్మల్ని నక్కల పాలు చేశారు' అని సీడబ్ల్యూసీను ఉద్దేశించి ఖాన్ వ్యాఖ్యానించాడట సరిహద్దు ప్రాంతవాసులకు ద్వేషి అయ్యాడు, అటు దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ లు తీవ్రంగా ద్రోహం చేశాయని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు" అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలిపోతుందని పిలుపునిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటూ పాకిస్థాన్లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్కు వచ్చారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచిపోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్లోని పెషావర్లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...

భారతదేశపు అణు శక్తి యుగంలో తొలి అడుగు

1957 భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. ఆ ఏడాది, భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధిస్తూ, ప్రపంచ అణుశక్తి రంగంలో తన తొలి అడుగును పెట్టింది. ముంబై సమీపం లోని ట్రాంబేలో, అప్సర పేరుతో భారత దేశపు తొలి అణు రియాక్టర్ను ప్రారంభించడం ఈ ప్రయాణంలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచింది. అప్సర రూపకల్పన, నిర్మాణంలో ప్రధానంగా భారత శాస్త్రవేత్తల కృషి ఉంది. అయితే, ఈ ప్రయత్నానికి బ్రిటన్ నుంచి కూడా సహకారం అందింది. ఇంధన సరఫరా: బ్రిటన్ నుండి అవసరమైన యురేనియం అందించ బడింది. సాంకేతిక సహాయం: కొన్ని మౌలిక సదుపాయాలకు మార్గదర్శకత అందించారు. అప్సరను ప్రధానంగా అణు శాస్త్రంలో పరిశోధన కోసం ఉపయోగించారు. ఇది భారత శాస్త్రవేత్తలకు న్యూటాన్ భౌతిక శాస్త్రం, రేడియేషన్ పై పరిశోధనలు చేయడానికి వేదికగా మారింది. మెడికల్ ఐసోటోప్స్ ఉత్పత్తి కోసం అప్సర ముఖ్యంగా ఉపయోగ పడింది. ఈ ఐసోటోప్స్ క్యాన్సర్ చికిత్స మరియు వైద్య పరీక్షలలో కీలక పాత్ర పోషించాయి. శాస్త్రవేత్తల శిక్షణ కోసం అప్సర ఒక జీవంత ప్రయోగశాలగా పనిచేసింది. అప్సర నిర్మాణం భారత శాస్త్రవేత్తల స్వదేశీ ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. భారత ప్రభుత్వం1954 జనవరి 3 న అణు పరిశోధన కోసం అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్ మెంట్, ట్రాంబే అనే సంస్థను స్థాపించింది. జహంగీర్ భాభా మరణించాక బాభా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ గా పేరు పెట్టబడింది. డాక్టర్ హోమీ జహంగీర్ భాభా, భారత అణుశక్తి రంగ పితామహుడు, దీనిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 1957లో అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అప్సర పేరు పెట్టి, జాతికి అంకితం చేశారు. 1957లో అప్సర ప్రారంభం, భారతదేశాన్ని అణు శక్తి కలిగిన దేశాల జాబితాలో చేర్చింది.

దీనిద్వారా, శాంతిమయ వినియోగాల కోసం అణుశక్తిని ఉపయోగించడానికి భారత దేశం ప్రామాణికంగా ఎదిగింది. భారతదేశం ఎప్పుడూ అణుశక్తిని శాంతి ప్రయోజనాల కోసం మాత్రమే వినియోగిస్తామని ప్రపంచానికి స్పష్టం చేసింది. అప్సర దీనికి ప్రథమ ఉదాహరణ. 2009లో, అప్సర పాత రూపాన్ని నిలిపివేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అప్సర-యూ (Apsara-U) పేరిట రియాక్టర్ను పునర్నిర్మాణం చేశారు. అప్సర-యూ ప్రత్యేకతలు: ఇది మరింత శక్తివంతమైనది, తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ ప్రయోజనాలను అందించగలదు. 1957లో మొదలైన ఈ ప్రయాణం, భారతదేశం పలు అణు రియాక్టర్ల నిర్మాణం వైపు దారితీసింది. ధ్రువ, కామిని, చంద్ర వంటి రియాక్టర్లు తదుపరి దశల్లో స్థాపించ బడ్డాయి. 1957లో అప్సర రియాక్టర్ ప్రారంభం, భారతదేశ శాస్త్రసాంకేతిక రంగ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఇది భారత దేశానికి అణు శక్తి స్వయం సమృద్ధి కల్పించి, ప్రపంచ స్థాయి పరిశోధనలో నడుపు పాత్ర పోషించేలా చేసింది. ఈ ప్రాజెక్ట్, శాస్త్రవేత్తల దీక్షకు, భారత అణు శక్తి ప్రయోగాల విజయం, సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది.

జానపద చిత్ర బ్రహ్మ బి.విఠలాచార్య

పాతతరం, కొత్తతరం తరం ఎదైనా తెలుగు సినిమా ప్రేక్షకులకు బి.విఠలాచార్య పేరు పరిచయం చేయాల్సిన అవసరం లేదంటే అతిశయోక్తి కాదేమో. నట సార్వభౌముడు నందమూరి, కత్తి వీరుడు కాంతారావు ను సినీ ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో సినిమాలు తీసి, వారికి మాస్ ఫాలోయింగ్ కల్పించింది విఠలాచార్య అనడంలో అతిశయోక్తి కి తావే లేదేమో. మాయలూ, మంత్రాలూ, ఇంద్ర మహేంద్ర జాలాలు, మానవాతీత శక్తులు, టక్కుటమార విద్యలూ, క్షుద్ర శక్తులు, తన చిత్రాలలో చూపించే సాటి రాని మేటి ప్రతిభా శాలి ఆయన. ఒక చిత్రానికి, మరో చిత్రానికి పోలిక లేకుండా, చిత్ర విచిత్ర వినూత్న ఆలోచనలను సాకారం చేసిన అపూర్వ సన్నివేశాల సృష్టికర్త ఆయన. అందుకే విఠలాచార్య జానపద చిత్ర బ్రహ్మ గా సుపరిచితుడు. ఆయన సినిమాల్లో నటీ నటులే కాకుండా జంతువులు, పక్షులు, అపరిచిత రూపాలు పాత్ర దారులై ఉండడం విశేషం. దర్శకత్వ ప్రతిభకు తోడు, నిర్మాతగా ప్రేక్షకులను ఆకర్షించే సెట్టింగులను రూపొందించడం ప్రత్యేకం. బి.విఠల ఆచార్య లేదా బి.విఠలాచార్య (జనవరి 20, 1920 – మే 28, 1999) 'జానపద బ్రహ్మ' అని పేరు పొందిన తెలుగు సినిమా దర్శకులు, నిర్మాత. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో 70 చిత్రాలను రూపొందించిన ఆయన 1920 జనవరి 28 న కర్ణాటకలో ఉడిపిలో జన్మించారు. కొంతకాలం సర్కస్ కంపెనీలో జంతువుల ఆలనా పాలనా చూడడం చేత వాటిని తన చిత్రాలలో ఎలా వినియోగించు కోవాలో తర్ఫీదు పొందాడు. ఆయన ఎన్నో జానపద చిత్రాలకు అద్భుతమైన దర్శకత్వం వహించాడు. అప్పటి పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానముతో ఆయన చూపించిన ప్రతిభ అసామాన్య మైనది. చాలా కొద్ది ఖర్చుతో ఆయన కనుల కింపైన జానపద కళా ఖండాలను రూపొందించాడు. 1942 లో చిత్రరంగ ప్రవేశము చేసిన ఆయన నిర్మాతగా డి.శంకర్ సింగ్ తో కలిసి దాదాపు 18 చిత్రాలను తమ మహాత్మా పిక్చర్స్ పతాకముపై నిర్మించారు. వీటిలో సాంఘిక చిత్రాలే అధికం. తొలిసారిగా తెలుగులో 1953లో షావుకారు జానకి ప్రధాన పాత్ర పోషించిన కన్యాదానం చిత్రానికి దర్శకత్వము వహించాడు. క్రమంగా తెలుగులో నిర్మాతగా, దర్శకునిగా కూడా రాణించి అనేక జానపద చిత్రాలను తీశాడు. అయన దర్శకత్వం వహించిన చిత్రాలలో 15 చిత్రాలు నందమూరి తారక రామారావు నటించినవే అందులో 5 చిత్రాలను విఠలాచార్యే స్వయంగా నిర్మించాడు. ఆయన చిత్రాలలో హేతుబద్ధతకు తావే లేదు. 'అదెందుకు, ఎలా జరిగింది?' అన్న ప్రశ్నలు ఉత్పన్నం కావు. ప్రేక్షకులను ఆహ్లాద పరచడమే ముఖ్యం. తెలుగు చందస్సుకు సంబంధించిన "యమాతారాజభానసలగం" అనే సూత్రాన్ని రాజనాల మాంత్రికుని తాంత్రిక మంత్రంగా పెట్టినా, ప్రేక్షకులు ఆనందించారు, ఆదరించారు. అందుకే ప్రజల నాడిని, వారు ఇష్టపడే అంశాలను దొరికి పుచ్చుకుని, ట్రిక్కులు చేయించడంలో అందె వేసిన చేయిగా ఖ్యాతిని గడించాడు. సినిమా నిర్మాణంలో 'పొదుపు'ను ఎలా చేయాలో, అతి తక్కువ ఖర్చుతో ఎలా సినిమా నిర్మించాలో ఆయనకు తెలిసినంత మరెవరికీ తెలియదేమో. అలా వ్యాపారాత్మక చిత్రాలు చేసి విజయం సాధించి, ఆ కళలో తనకు ఎవరూ సాటి రారని రుజువు చేసుకున్నాడు. ఎన్నెన్నో దృశ్యాలు...అన్నీ ఒకే ఒక సెట్లో ఇమిడి పోయేవి. సామాన్య జనానికీ, సినిమా చూట్టంలో లీనమైపోయే ప్రేక్షకులకు ఈ తేడాలు అక్కర్లేదని విఠలాచార్య విశ్వసించేవారు. అలాగే కాస్ట్యూమ్స్, ఆభరణాలూ, ప్రతి సినిమాకీ మార్చవలసిన అవసరం లేదు ముఖ్యపాత్రకి తప్ప అని నమ్మి చేసి చూపించాడు. 'నటీనటుల కాల్ షీట్లు గల్లంతైతే, వాళ్లని చిలకలుగానో, కోతులుగానో మార్చడం ఆయనకే చెల్లింది' అని ఒక సందర్భంలో కాంతారావు వివరించాడు. కన్యాదానం (1955), పెళ్ళి మీద పెళ్ళి (1959), కనక దుర్గ పూజా మహిమ (1960), బందిపోటు (1963), అగ్గి బరాటా (1966), చిక్కడు దొరకడు (1967), నిన్నే పెళ్ళాడుతా (1968) – ఈ చిత్రానికి కథ, చిత్రానువాదం, బి.విఠలాచార్య, దర్శకత్వం బి.వి.శ్రీనివాస్; భలే మొనగాడు (1968), ఆలీబాబా 40 దొంగలు (1970), లక్ష్మీ కటాక్షం (1970), విజయం మనదే (1970), రాజకోట రహస్యం (1971), జగన్మోహిని (1978), గంధర్వ కన్య (1979), మదన మంజరి (1980) తదితర చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. విఠలాచార్య ఎంతో దక్షతా, బాధ్యతా గల నిర్మాత. నటీ నటులకు, టెక్నీషియన్లకు తాను ఇస్తానన్న మొత్తాన్ని విభజించి ప్రతినెలా ఒకటో తేదీకల్లా – చిన్నా, పెద్దా అందరికీ చెక్కులు అందించడం ఆయనకే చెల్లింది. టైముకి ముందుగానే షూటింగ్ పూర్తిచేసి, అనుకున్న తేదీకి సినిమా విడుదల చెయ్యడం ఆయనకే సాధ్యమైంది. అలాగే నటీనటులకి కాల్ షీట్స్ అడ్జస్ట్ చెయ్యడంలో కూడా ఆయన 'నంబర్వన్' అనిపించు కునేవాడు. ముందుగా చెబితే, ఒప్పుకున్న డేట్స్ని అటూ, ఇటూగా మార్చి చిన్న, పెద్ద నటీనులందిరికీ, సహాయపడేవాడు. వేషాలకోసం ఆఫీసులకి వెళ్తే విఠలాచార్య వచ్చిన ప్రతీ ఒక్కరినీ తన గదిలోకి పిలిచి, కూచోబెట్టి కాఫీ ఇచ్చి మాట్లాడి పంపించే వాడు. ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న జానపద చిత్ర బ్రహ్మ 1999, మే 28 న 80 యేళ్ల వయసులో మద్రాసులోని కన్ను మూశారు.

కొమురవెల్లి మల్లన్న

కొమురవెల్లి లో కొలువైన మల్లన్న
కోరిన కోరికలు తీర్చే మల్లన్న
కోర మీసాల కోటి మహిమల మల్లన్న!!

కొండ సొరకలో వెలిసిన మల్లన్న
బండారి తో దండిగా పూజలు
బోనంతో సాక పెట్టి సల్లంగా
ఉండాలనే కోరే భక్తులు
పసుపు కుంకుమతో మల్లన్నకు
పట్నాలు!!

ఒగ్గోళ్ళ కొలుపుతో
మేలుకొలుపులు మల్లన్నను
కోరుకున్న వారికి కొంగు బంగారం
వారం వారం ఆదివారంనాడు పూజలు
కొమురవెల్లి కొండల్లో కొలువైన మల్లన్న!!

బండారితోభక్తుల
శివసత్తులతో ఆటపాటలు
డప్పులడమరుకంతో సప్పుళ్ల ఘనమైన
పూజలుమల్లన్నకు!!

రచన :–
దేవులపల్లి రమేశ్.
కలం :–శ్రీ వర్ష
నంగునూర్, సిద్దిపేట
9963701294

పర్సులో నెమలి పింఛం ఉంచితే....

భారతీయ సంప్రదాయంలో నెమలి పింఛం ఎంతో ప్రత్యేకత కలిగింది. అవి వాస్తు శాస్త్రానికి అనుగుణంగా ఇంట్లో ఉంచితే శుభం, ఐశ్వర్యం, సంతోషం చేకూరుతాయని నమ్ముతారు. ప్రాచీన కాలంలో నుంచి నెమలి పింఛానికి దైవిక గుణాలు కలిగినవిగా పరిగణించారు. నేటికీ ఇది వివిధ సందర్భాల్లో ప్రాచుర్యంలో ఉంది. అయితే నెమలి పింఛాలను ఇంట్లో సరైన ప్రదేశాల్లో ఉంచడం వల్ల దాని శక్తి మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇప్పుడు వాటిని ఏ చోట ఉంచితే ఏ ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.

లివింగ్ రూమ్, బెడ్ రూమ్... ఇంట్లో ముఖ్య ప్రదేశంగా లివింగ్ రూమ్ ఉంటుంది. ఈ రూమ్ లో నెమలి పింఛాలను ఉంచితే కుటుంబ సభ్యుల మధ్య సానుకూల శక్తి పెరుగుతుంది. స్నేహ సంబంధాలు మెరుగై ఇంట్లో అనువైన వాతావరణం నెలకొంటుంది. అలాగే పడకగదిలో నెమలి ఈకలు ఉంచడం వల్ల భార్యాభర్తల మధ్య ప్రేమాభిమానాలు పెరుగుతాయి. వారి అనుబంధం మరింత బలపడటమే కాకుండా దాంపత్య జీవితం ఆనందంగా సాగుతుంది.

గార్డెన్, బాల్కనీ, లాకర్స్... గార్డెన్ లేదా బాల్కనీ లో నెమలి పింఛాలను ఉంచడం వల్ల సహజ సౌందర్యం పెరుగుతుంది. ఇది ఆ ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చి కుటుంబ సభ్యుల ఎదుగుదలకూ, శ్రేయస్సుకూ దోహదపడుతుంది. డబ్బులు ఉంచే లాకర్ లేదా పెట్టెలో నెమలి పింఛాలను ఉంచడం వల్ల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా డబ్బుకు రక్షణ కలుగుతుంది. ఇది సంపదను నిల్వచేయడంలో సహాయపడుతుంది.

స్టడీ రూమ్, ఆఫీస్ రూమ్... చదువుకునే రూమ్ లేదా ఆఫీస్ రూమ్ లో నెమలి పింఛాలను ఉంచడం ద్వారా విద్యా, వృత్తి పరమైన విజయాలు సాధించవచ్చు. ఇవి ప్రతికూల శక్తులను దూరంగా ఉంచి, మన శ్రమకు మంచి ఫలితాలు తెస్తాయి. చదువుల పట్ల చురుకుదనాన్ని పెంచి, మనసుకు శాంతి కలిగిస్తాయి.

మెయిన్ ఎంట్రెన్స్, పూజ గది... మెయిన్ ఎంట్రెన్స్ వద్ద నెమలి పింఛాలను ఉంచడం ద్వారా సానుకూల శక్తి ఇంట్లోకి ప్రవేశిస్తుంది. ఇది ఇంటికి అదృష్టాన్ని తీసుకువస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. పూజ గదిలో నెమలి పింఛాలను ఉంచడం ఆధ్యాత్మిక శక్తులను పెంచుతుందని నమ్ముతారు. పూజ సమయంలో శాంతియుతమైన వాతావరణం నెలకొని దైవ కృప లభిస్తుందని నమ్మకం.

విశేషమైన ప్రదేశాలు.. ఇంట్లో ఆగ్నేయ మూల, కిటికీలు వంటి ప్రాంతాల్లో నెమలి పింఛం ఉంచడం ద్వారా మంచి పాజిటివ్ వైబ్స్ వస్తాయి. ఆ కిటికీ దారిగా వెలుగు ప్రవహించడంతో

ఇంట్లోని ప్రతికూల శక్తులు దూరమవుతాయి. పింఛం శక్తి ఇంట్లో సుఖశాంతిని, ఐశ్వర్యాన్ని కాపాడటంలో సహాయపడుతుంది. నెమలి పింఛంను పర్సులో ఉంచడం ద్వారా జీవితం సానుకూలంగా మారుతుంది. ఈ విధంగా నెమలి పింఛాలు మన జీవితానికి శ్రేయస్సు, శుభత, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురాగలవు. ఇంట్లో ఎలాంటి ప్రాంతాల్లో వాటిని ఉంచాలో తెలుసుకొని, వాటి ఉపయోగాలను ఆస్వాదించండి.

(ఇక్కడ ఇచ్చిన సమాచారం మత విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా ఇవ్వబడింది. దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవు. పాఠకుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ అందించబడింది)

ఆంధ్ర అభివృద్ధికి అహర్నిశలు

కంకణ బద్ధులమై ఉంటాం

• కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో రూ. 160 కోట్లతో నూతనంగా నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం), ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కంకణబద్ధులై ఉన్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నిర్మాణానికి 27 వేల కోట్లను హడ్కో ప్రపంచ బ్యాంక్ ద్వారా రుణాలుగా అందించారని తెలిపారు. విశాఖ స్టీల్ కర్మాగారానికి ఇటీవల రూ.11,440 కోట్లను మంజూరు చేశారని వెల్లడించారు. జాతీయ ప్రాజెక్టు పోలవరానికి నిధులు మంజూరు చేసినందున 2028 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పోలవరం జలాలు అందుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గ్రీన్ పార్కు నిర్మాణానికి రూ. 2లక్షల కోట్లతో పెట్టుబడులతో పనులు ప్రారంభించారని వివరించారు. విశాఖ రైల్వే జోన్‌ను కూడా పట్టాలెక్కించామని ఆయన అన్నారు. దేశంలో ఉన్న జాతీయ విపత్తు బృందం సమర్థవంతంగా సేవలందిస్తుందని పేర్కొన్నారు. నేపాల్, తుర్కియే తదితర దేశాల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు అందించిందని అన్నారు. ఏపీ ఎన్నికల్లో కూటమికి అనూహ్య విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం..

• ఇద్దరు మృతి

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అక్కడికక్కడే మృతి చెందారు. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో ఇద్దరూ కిందపడ్డారు. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన ఫరూక్ (25), నాసిర్ (18)గా గుర్తించారు. సంఘటనా స్థలానికి కళ్యాణదుర్గం పోలీసులు చేరుకుని మృతదేహాలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

CSB Bank Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://csbegold.auctiontiger.net on 28th January 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs

S. No.	Account Name	Client ID	No. of Acc.	Bal. Outstanding as on 17-01-2025	Weight (grams)
	BRANCH NAME : MALIKIPURAM				
1	Ganta Ravikumar	7610046	001	10,61,499.42	183.80
2	Perabathula Venkata Naga Veni	7612017	001	89,467.76	15.80
3	Kollabathula Rajendrababu	7617109	009	17,07,975.85	299.30
4	Ravuri Durga Rao	7623114	001	92,257.25	17.40
5	Gurram Kalyani	7625694	006	2,69,779.77	58.60
6	Vuyyuri Rambabu	7626879	001	27,393.75	4.80
7	Pothuraju Pavan Kumar	7637441	001	1,96,688.56	34.03
8	Yedla Aliaskenny	7637901	001	4,72,322.69	82.80
9	Geddam Sekhar Babu	7640253	002	2,29,726.90	40.30
10	Karupalli Yesuratnam	7644608	001	41,164.05	7.30
11	Katta Sivaji	7660493	001	52,800.21	10.30
12	Padavala Satish	7661918	006	7,80,015.79	140.30
13	Gandreti Gireendra Ayyappa	7680723	001	53,832.49	9.60
14	Pindi Nagamani	7695969	003	7,91,651.77	142.50
15	Bonthu Srinu	7697597	003	2,25,188.57	39.71
16	Bonam Ganesh Manikanta	7698698	003	5,37,380.19	95.65
17	Nalli Sekhar Babu	7702920	001	44,602.88	10.70
18	Kotti Sri Lakshmi Surya Satya Sucharitha	7708073	001	6,41,967.06	113.20
19	Velugotla Srinivasarao	7714652	004	2,73,950.07	49.10
20	Choppala Paul Raju	7722300	001	54,639.65	9.90
21	Perabathula Pushpavathi	7731265	001	2,82,347.55	48.90
22	Kadali Bhavani	7734996	002	7,74,072.27	136.70
23	Veera Karnudu	7740791	001	1,08,651.58	19.15
24	Achanta Surya Venkata Satyanarayana	7746130	002	2,45,837.53	44.70
25	Jagadala Sai Suresh	7781561	001	95,903.47	16.90
26	Bellamkonda Ganeswara Rao	7793931	002	4,01,973.94	70.30
27	Bandreddi Sridevi	7811514	001	53,033.15	10.30
28	Nalli Suresh Babu	7826226	001	2,54,159.06	45.20
29	Perabathula Chiranjeevi	7829283	001	12,03,653.19	209.10
30	Nakka Ravi Sekhar	7829968	007	8,40,755.11	150.52
31	Bonthu Janardhana Rao	7834218	001	4,18,334.66	72.90
32	Ravuri Ravi Kumar	7839217	002	1,61,039.20	28.50
33	Gandham Srinu	7842380	002	8,62,482.80	151.10
34	Maricharla Sandeep	7848819	004	6,47,062.34	113.30
35	Chintha Venkata Lakshmi	7854289	002	2,49,382.09	43.80
36	Medicharla Venkatasrinivas	7864722	002	3,38,955.63	58.10
37	Mutyala Narayana Murthy	7918003	004	14,78,268.09	256.80
38	Achanta Akhila	7918417	002	1,33,923.12	23.80
39	Mangena Sri Naga Venkata Nikhitha	7925575	003	3,76,475.04	65.40
40	Gunisetti Srinivas	7937374	003	4,06,109.65	77.30
41	Bonam Durgadevi	7944766	004	6,51,855.22	115.10
42	Achanta Pratap Chaitanya	7957398	003	3,56,379.19	63.60
43	Manne Naga Lakshmi	7957809	005	4,30,366.39	76.40
44	Kollabattula Chiranjeevi	7960544	003	5,42,849.55	94.00
45	Oleti L Narasimha Swamy	7961608	001	7,44,422.35	132.00
46	Mendu Surya Kamakshi Devi	7964714	002	5,92,392.48	102.50
47	Pechetti Revati Kalyani	7977772	003	5,39,993.43	94.10
48	Pithani Sunand	7980257	002	2,64,373.34	46.20
49	Pilli Chinni Babu	7983462	002	3,01,255.36	52.70
50	Bonam Mangadevi	7983742	002	8,11,156.24	142.60
51	Yedla Manjula	7998165	001	43,720.66	7.70
	BRANCH NAME : PERURU				
52	Thoram Jogi Nagabhaskara Rao	4511768	001	82,422.95	14.50
53	Nelapudi Naga Gopalakrishna	4523515	003	8,52,051.62	150.70
54	Mattaparthi Durgadevi	4545423	001	2,16,063.76	38.40
55	Bommu Durgapahanindra	4558117	005	7,02,125.64	125.20
56	Nelli Sivaramakrishna	4558478	003	3,05,291.12	54.60
57	Vitthanala Nagababu	4566523	001	59,614.68	10.60
58	Penta Madhu	4568022	001	80,773.88	14.20
59	Meesala Chakradhar Sai Ramesh	4579583	001	1,39,970.83	24.60
60	Matta Suryanarayana	4612915	004	4,26,736.52	74.60
61	Mandapati Venkateswararao	4620106	004	3,90,355.26	68.90
62	Palli Somasekharakumar	4627082	004	1,65,204.77	30.00
63	Gummalla Thrinadh	4630070	001	49,916.06	8.90
64	Perabathula Bala Soma Raju	4641639	001	67,382.24	11.80
65	Guttula Bala Eswararao	4645034	001	7,27,120.43	131.30
66	Guthula Suresh	4645969	001	78,465.72	14.20
67	Molleti V D S N R S V Prasad	4648127	003	5,00,364.48	87.30
68	Adapa Kalyana Rama Mohanrao	4651111	002	5,43,685.19	93.70
69	Kasi Subhashini	4652766	003	3,24,998.92	57.40
70	Yarramsetti Venkata Narasamma	4678326	001	1,16,061.48	20.30
71	Chollangi Sindhu	4708543	001	1,83,427.27	33.40
72	Chintakula Prasad	4733299	002	5,43,485.50	95.00
73	Vasamsetti Durga Prasad	4737483	001	89,954.48	15.80
74	Abbireddy Sai Nadh	4749272	002	1,80,625.51	32.80
75	Arigela Rammohan Rao	4753575	003	11,03,289.72	196.70
76	Nagabathula Venkateswararao	4754973	005	2,32,521.32	41.10
77	Yarramsetti Durga Prasad	4756636	005	5,52,549.48	97.80
78	Nagabattula Srinivasa Rao	4780723	001	1,08,969.69	23.30
79	Degala Nagasubrahmanyam	4783154	001	49,658.05	8.70
80	Dandimeni Durga Bhavani	4797283	002	1,55,587.28	27.00
81	Pithani Satya Venkata Durga	4806615	001	33,310.16	5.90
82	Chinni Lakshmi Annapurna	4839326	001	9,79,492.85	171.10
83	Pandu Suresh Babu	4859838	001	65,531.88	11.60
84	Chikkam Babu	4859971	001	3,11,732.45	54.60
85	Nagulapaplli Veer Venkata Sataynarayana	4894214	001	2,16,418.65	38.10
86	Katta Aditya Parsad	4898603	001	38,169.04	6.70
87	Bhupathy Spandana	4902931	001	93,756.82	16.50
88	Adapa Srinivasa Rao	4910873	002	2,90,556.69	50.80
89	Indigela Ramanjali Devi	4911126	001	1,09,647.84	19.00
90	Attili Naga Satish Kumar	4916104	001	1,76,213.81	30.60
91	Arigela Manga Devi	4918152	002	1,26,159.05	22.20
92	Rayudu Lokesh	4918197	001	1,52,341.93	28.90
93	Chaganti Naga Babu	4924136	001	28,119.99	4.90
94	Pitani Malleswara Rao	4926784	001	1,75,058.67	30.60
95	Dangeti Durga Sateesh	4927331	005	10,41,259.80	183.00
96	Anappindi Choda Kameswara Ramakrishna	7400595	003	7,80,869.96	139.00
97	Veera Uday Kumar	7434462	001	3,25,022.16	56.80
98	Anappindi Durga Annapurna	7464236	002	7,90,206.21	140.90
99	Kusuma Vijaya Kumar	7593798	002	4,46,197.56	82.99
100	Dangeti Nagajyothi	7604283	001	1,18,790.13	20.90
101	Perabattula Vakula Devi	7678135	003	8,06,677.09	180.10
102	Gollapalli Pavan Kumar	7680336	001	60,640.44	11.00
103	Medidi Ranga Janiki Prasad	7724741	001	2,25,286.99	38.70
104	Kalidindi Santhosh Kumar Raju	7752763	002	2,79,760.31	49.70
105	Galidevara Ram Deep	7752824	001	8,98,215.81	216.60
106	Sunkara Satish	7759469	001	1,67,155.65	30.10
107	Sathi Vasu Deva Swamy	7773980	003	13,38,667.05	233.70
108	Valavala Suguna Devi	7780946	004	5,45,213.37	95.30
109	Arigela Varalakshmi	7790172	006	9,20,127.58	163.50
110	Badugu Srinivasa Rao	7802006	001	3,05,954.92	54.80
111	Dandu Umakumari	7817426	001	4,33,726.72	78.60
112	Chikkm Nagalakshmi	7819914	002	7,55,654.57	132.00
113	Karri Veera Venkata Satyanarayana Murthy	7840185	001	6,85,487.25	119.80
114	Valavala Rambabu	7859650	001	4,16,235.81	83.60
115	Muddana Krishna Phani Kumar	7863802	001	4,96,353.28	112.70
116	Jakkapu Venkata Durga Prasad	7884541	001	2,32,429.30	40.40
117	Palli Phanikumar	7957665	002	8,27,779.61	147.00
118	Badri Satya Sai Naga Mounika	7963990	002	6,34,684.64	110.80
119	Karri Sudheera	7966294	003	22,30,410.24	396.50
120	Akula Venkata Naga Vijaya Ramu	7973083	002	2,39,377.62	41.30
121	Kathinokkula Venkataramana	7974247	002	5,25,395.37	97.90
122	Bonam Nagalakshmi	7975358	003	23,39,388.75	402.90
123	Pitani Malleswara Rao	7986944	001	2,43,519.05	42.60
124	Yalla Kumar	7988332	002	1,43,832.42	25.20
125	Sunkara Surya Sai	7988535	002	3,57,389.33	64.00
126	Challa Sai Badrinath	7992340	002	4,36,008.69	78.90
	BRANCH NAME : THEKKALI				
127	Jeeru Venkata Reddy	4536465	006	9,68,288.88	170.20
128	Guna Santhosh Kumar	4545989	004	16,17,878.84	295.70
129	Timmala Vijay Kumar Aliyas Yadavarao	4553572	003	2,62,007.85	50.30
130	Urlapu Anuradha	4557628	001	45,919.41	10.50
131	Perumala Kameswara Rao	4565661	001	53,559.53	10.30
132	Rajesh Kumar Roy Samantho B	4572786	003	3,36,032.19	66.30
133	Rasa Santhosh Kumar	4602169	002	1,19,707.98	22.20
134	Chintada Manju	4644555	004	18,52,322.72	331.90
135	Chinni Sridhar Naidu	4681826	003	5,13,650.48	90.30
136	Satyaraju Rajula	4719205	003	2,37,580.66	44.00
137	Saradanandamaharaja Beta	4734761	001	1,85,633.25	33.44
138	Konchada Suresh Kumar	4735089	003	5,79,203.80	103.30
139	Guna Jayalaxmi	4765960	001	11,476.91	3.10
140	Divvela Kamanna	4780809	001	3,39,023.74	65.70
141	Chinni Srikanth	4794827	001	2,15,166.26	39.70
142	Kelli Bhaskara Rao	4817199	002	2,46,793.50	44.30
143	Vasiti Jayalaxmi	4894739	001	1,10,903.56	22.60
144	Kujja Krishnaveni	4898503	002	3,28,311.86	60.10
145	Hemasundara Rao Penubakala	4905948	001	55,863.81	10.10
146	Gandeti Balagovindu	4910179	002	61,383.81	11.10
147	Chintada Jahnavi	4916931	001	4,61,953.19	82.00
148	Sanapala Kalyan Kumar	4920135	001	1,51,817.86	26.60
149	Sanapala Chandravadhana	4920194	001	1,73,607.88	30.40
150	Temburu Chandrakanth	4920412	001	1,68,184.02	29.40
151	Patnana Chandra Guptha	4933318	001	1,85,641.09	33.20
152	Yarra Syamalarao	7623909	002	5,85,505.44	105.80
153	Rakpoti Laxmikumari	7626359	001	1,25,668.03	22.10
154	Killi Ajay Kumar	7665776	004	25,66,689.06	458.20
155	Bommali Rohinidas	7699864	003	10,72,427.18	192.10
156	Divvala Tejeswara Rao	7796199	003	2,14,434.06	40.90
157	Parapati Laxmi	7867757	001	2,82,499.30	57.60
158	Badakala Tejamma	7887162	003	2,49,922.23	45.80
159	Suvvari Venkata Ratnam	7976553	002	3,93,510.51	72.40
160	Nasu Jagadeeswara Rao	7988628	002	4,74,396.89	102.30
161	Killi Rajeswari	7992652	001	3,36,614.77	63.90
162	Parri Shanmukha Rao	7995416	004	2,55,276.68	48.50
163	Kuramana Bhagya Sree	8103375	001	1,09,877.79	19.40
	BRANCH NAME : AMBAJIPETA				
164	Nedunuri Srinu	4512156	008	8,44,593.09	150.40
165	Dasari Jhansi	4517946	003	2,45,137.00	42.63
166	Mattaparthi Durgadevi	4545423	001	3,02,417.40	54.48
167	Vitthanala Nagababu	4566523	001	2,65,397.18	46.80
168	Kota Chintu	4568983	002	1,45,082.26	25.60
169	Vasamsetti Srinivasarao	4571040	001	5,28,971.41	93.50
170	Nittala Sai Prasad	4579481	003	10,50,016.06	188.60
171	Bokka Naga Kiran	4580000	001	65,735.65	11.70
172	Kamisetti Sathiraju	4583269	001	1,90,880.72	33.50
173	Nelli Ramesh	4588421	003	2,45,096.44	43.80
174	Kakara Raju	4598091	001	37,927.04	6.80
175	Bandaru Varaprasad	4613243	001	1,08,888.20	18.90
176	Nandepu Ashok Kumar	4623331	005	4,17,758.23	83.80
177	Pechetti Gopalakrishna	4627291	001	67,703.33	11.90
178	Guttula Sri Netikonda	4637795	005	6,22,794.69	110.90
179	Guthula Suresh	4645969	001	1,04,958.93	18.60
180	Muthabattula Mohan Vamsi	4648134	001	1,26,517.42	22.30
181	Nelli Vaibhava Sai	4652936	005	3,29,574.59	60.40
182	Sadhanala Balaji	4677130	002	4,13,403.16	84.00
183	Dommeti Satyanarayana	4681142	001	1,74,764.51	30.60
184	Chinta Sudheer Naga Linga Murthi Raju	4696665	003	2,97,175.17	53.10
185	Yarlagadda Satya Kumari	4707841	001	1,31,318.45	23.20
186	Chevala Srinivasarao	4727599	001	1,17,549.72	21.90
187	Kudupudi Rajesh	4729546	001	2,07,968.67	36.60
188	Pechetti Kishore	4747825	001	2,19,937.46	40.60
189	Molli Satya Vara Prasad	4773519	001	28,765.99	5.20
190	Annamnedi Raghavulu	4776114	002	1,27,366.85	22.90
191	Palla Mani Durga Devi	4858371	001	51,861.96	9.30
192	Bokka Pragnesh Murthy	4861458	002	83,472.09	15.20
193	Navundru Jageeivana Raju	4894128	001	1,00,921.55	17.70
194	Jakkamsetti Mani Durga	4896255	002	2,47,162.08	43.40
195	Kota Nageswara Rao	4903636	002	2,97,108.38	52.40
196	Bikkina Sri Sai Janaki Lakshmi	4904705	001	2,02,480.81	35.70
197	Rayudu Satish	4905677	001	96,032.51	17.00
198	Kota Ramkrishna	4905990	002	2,64,895.44	46.20
199	Chuttugulla Vinay Kumar	4909070	003	2,64,614.66	620.90
200	Ainavilli Anjibabu	4909537	001	1,92,679.42	33.40
201	Vasamsetty Durga	4910238	001	27,576.14	5.60
202	Patta Durga Prasad	4915329	001	1,53,765.32	26.70
203	Kudupudi Srinivas	4915334	001	43,996.51	7.70
204	Isukapatla Veerraju	4918296	001	46,117.02	8.10
205	Bhimala Subramanyeswararao	4923684	001	1,75,152.68	30.60
206	Toleti Naga Durga Lakshmi Suneetha	4924132	001	1,03,946.06	18.20
207	Borusu Leela Pavan Kumar	4924141	001	2,06,784.84	36.10
208	Nagabathula Syamala	4924470	001	40,670.44	7.30
209	Yalamanchili Srinivasarao	4926418	001	42,646.23	7.50
210	Mallipudi China Naga Mani	4927389	001	89,259.30	16.20
211	Yedida Venkata Durga Nageswara Rao	7541211	004	25,57,364.33	448.35
212	Janga Durgamma	7657777	004	6,59,498.60	116.05
213	Dommeti Nagaraju	7668383	003	9,76,994.37	170.45
214	Chikile Tharun	7669909	002	3,08,374.96	55.00
215	Mattaparthi Ashok Kumar	7679817	001	2,75,485.89	47.80
216	Burugu Deepika	7695002	002	2,24,927.48	39.90
217	Kudupudi Ramu	7703314	003	10,83,092.85	189.60
218	Inumarthi Veera Bhadrarao	7706848	002	8,53,600.76	151.60
219	Medidi Ranga Janiki Prasad	7724741	001	1,53,941.24	26.70
220	Tatikayala Vijayalakshmi	7831778	001	93,240.14	18.80
221	Medidi Veerendra Kumar	7847838	004	4,29,168.20	78.30
222	Kombathula Rama Krishna	7863531	001	5,42,080.73	95.80
223	Dommeti Durga Lakshmi	7869158	001	9,92,304.25	179.80
224	Ethakota Saritha	7908402	002	5,77,231.31	102.80
225	Bikkina Veera Venkata Vijaya Lakshmi	7960100	001	2,57,946.64	45.30
226	Kumpatla Rajesh	7970415	001	6,29,755.41	109.10
227	Toomu Venkataramana	7991607	001	1,66,001.63	29.30
228	Dunaboyina Arjunna Rao	7995390	001	58,962.28	10.60
229	Chevala Durga	7996880	001	2,07,929.62	36.70
230	Vanumu Lakshmi Sai Prasanna	8100881	001	3,42,823.50	62.30
	BRANCH NAME : CHILAKALURIPETA				
231	Shaik Masthan	4570952	002	2,79,407.87	53.30
232	Kondamudi Bharathi	4590649	001	55,257.12	9.70
233	Bathula Malathi	4595283	001	74,202.07	13.20
234	Gopathoti Sravanthi	4602942	001	1,10,737.46	19.70
235	Kondamudi Sumathi	4617882	001	1,80,982.11	32.20
236	Maredla Rupesh Kumar	4658089	003	3,23,245.68	57.40
237	Bollapalli Narendra	4768337	001	85,493.10	15.20
238	Shaik Alla Bakshu	4876412	001	3,15,521.26	56.10
239	Menaka Katta	4902761	001	1,19,306.19	21.00
240	Aleti Ravi Kumar	4909684	003	1,92,036.35	34.70
241	Chekuri Lokeswara Rao	4912803	002	6,20,164.97	110.70
242	Shaik Abdul Basha	4913128	003	2,96,902.99	52.10
243	Shaik Shukur Babu	7546578	002	5,22,260.74	89.70
244	Nagandla Ramanjeneyulu	7646885	001	2,82,664.71	49.80
245	Banavathu Hanimi Bai	7737032	001	1,32,338.23	23.50
246	Prajapathi Aakash	7881802	001	1,55,813.75	27.70
247	Shaik Mabu Jamal	7977486	001	3,51,007.36	61.10
248	Talluri Sunita	7979127	003	5,09,675.34	93.40
249	Thota Adibabu	7987605	001	3,07,816.30	54.50
250	Yadla Sandeep	7992844	002	2,42,824.95	43.00
251	Madasu Prudhvi Raj	7997836	001	1,13,598.59	20.20
252	Guvvala Ramarao	8102463	002	3,40,249.82	60.70
	BRANCH NAME : GANNAVARAM				
253	A Satya Deepthi	4728038	001	33,150.63	5.90
254	Kolluri Supriya	7631014	001	17,90,161.00	311.90
255	Battu Pavan Kumar	7636336	002	7,59,967.22	132.60
256	Lukka Venkatesh	7643117	002	1,38,876.04	24.00
257	Kukkamalla Rajeswari	7644953	003	3,03,002.00	54.90
258	Battu Arun Kumar	7646648	001	5,55,705.68	96.90
259	Sare Krupa Naga Mani	7657787	001	2,84,473.34	50.80
260	Lavu Vijaya Lakshmi	7659435	002	3,53,551.58	63.10
261	Olupalli Naga Praveen Kumar	7662690	001	52,611.58	9.20
262	Vemuri Mathews	7671845	001	2,05,605.61	38.80
263	Kambhampatti Veerabhadra Prasad	7694993	001	9,07,115.70	160.00
264	Kaaturi Venkateswararao	7695871	004	6,64,455.09	115.50
265	Panchumarthi Ajay Kumar	7715222	003	2,79,349.32	49.10
266	Potluru Nirmalesh	7731228	001	8,17,102.87	145.50
267	Merugu Prathap	7747539	001	2,91,959.85	51.80
268	Thiriveedhi Tanuja	7805802	005	7,75,966.62	137.30
269	Y Suryanarayana	7810176	001	25,14,737.81	447.00
270	Chllapalli Veera Babu	7813131	002	3,37,948.32	58.60
271	Sarnala Siva Sai	7830039	003	4,15,173.78	72.20
272	Lingala Praveen	7835726	002	2,85,787.04	49.90
273	Ramu Mounika	7857898	001	5,54,191.08	99.50
274	Pulusu Sri Venkata Satya Nagamani	7861707	001	1,08,694.54	21.70
275	Maganti Vanithadevi	7863268	006	7,38,008.09	129.80
276	Gubbala Jyothi Babu	7884661	001	2,31,154.47	41.20
277	Battu Naga Lakshmi	7885096	002	6,88,936.64	120.50
278	Shaik Rahim Hussain	7909207	003	5,04,422.35	86.10
279	Katari Nagaraju	7926705	001	2,58,837.62	45.30
280	Nadella Sravani	7960826	001	2,27,051.90	39.90
281	Rachamalla Ramesh Kumar	7970935	003	2,72,396.92	48.70
282	Battu Ramarao	7976137	002	6,95,478.27	121.20
283	Vijayakamala Kavikondala	7983425	001	6,84,451.00	122.20
284	Machineni Radhika	7994574	001	1,72,969.13	30.40
285	Kalakuntla Kanaka Lakshmi	7994676	001	4,95,845.42	87.20
286	Shaik Shareef	7997263	004	5,79,391.70	104.50
	BRANCH NAME : HANUMAN JUNCTION				
287	Chalamalasetti Hari Venkata Raghu	4601296	005	8,46,191.88	150.60
288	Thota Lakshmi Jaya Rani	4608551	002	1,66,948.53	30.00
289	Garikipati Naga Anjali	4797529	001	52,890.58	10.00
290	Chanda Uday Kumar	7641558	002	3,54,642.78	62.60
291	Garapati Srinivasa Rao	7644281	005	12,50,238.06	216.50
292	Erla Sobharani	7644668	001	42,642.37	7.60
293	Shaik Uzer	7667759	002	2,11,660.69	38.00
294	Kella Chinta Rao	7672757	001	36,610.88	6.40
295	Mediboina Satheesh	7677684	001	48,240.36	8.60
296	Vemula Subbarao	7683425	002	5,47,112.39	96.10
297	Reddy Mani	7694154	002	3,99,388.65	73.40
298	Duddu Pakeer Babu	7715803	001	34,674.65	6.10
299	Kurapati Rajranadheer	7749030	003	2,19,295.77	39.10
300	Pattipati Jeevane Kumar	7768193	001	1,13,662.94	20.00

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://csbegold.auctiontiger.net

ANDHRA PRADESH | 20.01.2025 Sd/- Authorized Officer, CSB Bank

అమిత్ షాకు వామపక్షాల నిరసనలు..

• గో బ్యాక్ అంటూ నినాదాలు

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు విజయవాడలో వామపక్షాల నుంచి నిరసనలు తగిలాయి. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచినందుకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తు అమిత్ షా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ వేదికగా అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్ షాకు ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కేంద్ర మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని సీపీఎం నాయకుడు ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోనూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా గన్నవరం మండలం కొండపావులూరులో రూ. 160 కోట్లతో నూతనంగా నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం 10వ బెటాలియన్ కేంద్రాలను ఆదివారం ప్రారంభించేందుకు విజయవాడకు వచ్చారు.

కూటమి నేతలు తిరుమల టికెట్లు అమ్ముకుంటున్నారు..

• భూమన కీలకవ్యాఖ్యలు

తిరుమల, జనవరి 19(నినాదం న్యూస్): ఏపీ కూటమి నేతలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలకవ్యాఖ్యలు చేశారు. మున్నెన్నడూ లేని విధంగా తిరుమలలో దురాగతాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆదివారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు టికెట్లు అమ్ముకుంటు సంపదను సృష్టించుకుంటున్నారని విరుచుకుపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరుమలలో ఏదో ఒకటి అపచారం జరుగుతుందని, అధికారుల అలసత్వం, అవినీతి విచ్చల విడిగా కనిపిస్తోందని ఆరోపించారు. కూటమి నాయకుల అండ చూసుకుని ఎర్రచందనం స్మగ్లింగ్ జోరుగా జరుగుతుందని, ఇటీవల నాలుగుసార్లు తిరుమలలో ఎర్రచందనం దొరికిందని పేర్కొన్నారు. ఏడుకొండల స్వామి కొలువుదీరిన ప్రాంతంలో మద్యం, బిర్యానీలు లభ్యమవుతున్నాయని, మాడ వీధుల్లో కూడా చెప్పులు వేసుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక తిరుమలను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పి ఆలయ పవిత్రతను సర్వనాశనం చేస్తున్నారని కేంద్రం గుర్తించిందని అన్నారు. తిరుమలలో జరుగుతున్న వరుస ఘటనల నిగ్గు తేల్చేందుకు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి దర్యాప్తుకు ఆదేశించగా రాత్రికి రాత్రే ఈ ఉత్తర్వులను వెనక్కి తీసుకుందని ఆరోపించారు.

చంద్రబాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్

• అంబటి సంచలన వ్యాఖ్యలు

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భజన పెంచారని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తండ్రి భజనను తగ్గించగా పవన్‌కల్యాణ్ పెంచారని విమర్శించారు. ఆదివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో అసమర్థపాలన కొనసాగుతుందని, , ప్రభుత్వానికి దేనిపైనా కూడా కంట్రోల్ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో అనేక సమస్యలుండగా వైఎస్ జగన్ ప్యాలెస్‌లోపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు మాదిరిగా క్విడ్‌ప్రోకు పాల్పడి ఇళ్లను తీసుకోలేదని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు అవివేకం వల్లే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని మరోసారి ఆరోపించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి మానవ తప్పిదంతోనే జరిగిందని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు. తిరుమలలో జరుగుతున్న మానవతప్పిదాలపై ఎన్డీయే ఎందుకు విచారణ జరిపించడం లేదని అంబటి నిలదీశారు.

నారా లోకేష్‌పై అమిత్ షా ఫిర్యాదు

రాష్ట్రంలో చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేష్ ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడపడితే అక్కడ వసూళ్ల కార్యక్రమాన్ని చేస్తున్నారని , ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , లోకేష్‌ను కంట్రోల్‌లో పెట్టాలని అమిత్ షా చంద్రబాబుకు సూచించారని తెలిపారు. చంద్రబాబుకు గత్యంతరం లేకనే పవన్‌ను డిప్యూటీ సీఎంగా చేశారని విమర్శించారు.

తిరుమలలో ముగింపు దశకు చేరుకున్న వైకుంఠద్వార దర్శనాలు

తిరుమల, జనవరి 19(నినాదం న్యూస్): తిరుమలలో పది రోజుల పాటు వైభవంగా కొనసాగిన వైకుంఠ ద్వార దర్శనాలు ఆదివారంతో ముగుస్తున్నాయి. టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే టీటీడీ అధికారులు దర్శనభాగ్యం కల్పించారు. రేపటి నుంచి భక్తులకు సర్వదర్శనం ఉంటుందని అధికారులు వివరించారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 75,931 మంది భక్తులు దర్శించుకోగా 25,717 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.40 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

సొంత జిల్లాకు చేరిన మంచు ఫ్యామిలీ ఫైట్..

అమరావతి, జనవరి 19(నినాదం న్యూస్): అభిమానులు, ఆత్మీయులు, బంధువులు సన్నిహితుల మధ్య మోహన్ బాబు ఫ్యామిలీ మేటర్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. అటు తెలంగాణలో ఇటు ఏపీలో కేసులు నమోదు అవుతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశంగా మారిపోయింది. సంక్రాంతి పండుగకు వచ్చి సంతోషంగా గడపాల్సిన మంచి ఫ్యామిలీలో ఏమిటి రచ్చ అనుకుంటున్న పరిస్థితి నెలకొంది. సంక్రాంతి పండుగకు ముందుగానే శ్రీ విద్యానికేతన్ కు చేరుకున్న మోహన్ బాబు, విష్ణు ఫ్యామిలీ సంతోషంగా పండుగ జరుపుకుంటుండగా కనుమ రోజు మనోజ్ ఎంట్రీ శ్రీ విద్యానికేతన్ వద్ద హైడ్రామాకు తెర తీసింది. ఇందులో భాగంగా జరిగిన గొడవలు తిరుపతి జిల్లా చంద్రగిరి పిఎస్ లో రెండు కేసులు నమోదుకు కారణమయ్యాయి నాలుగు రోజుల క్రితం మోహన్ బాబు విద్యాసంస్థల వద్ద జరిగిన ఘటన లపై పోలీసుల దర్యాప్తు కూడా ప్రారంభమైంది. ఇరు వర్గాలను విచారించేందుకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. శ్రీ విద్యానికేతన్ పక్కనున్న డెయిరీ ఫాం వద్ద జరిగిన ఘటనపై ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. మోహన్ బాబు పిఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదుతో మంచు మనోజ్, మౌనిక దంపతులతో పాటు పళని రాయల్, రెడ్డి పవన్ తోపాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. 329(3)351(2)r/w3(5) BNS సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇక మనోజ్ పిర్యాదుతో మోహన్‌బాబు పిఏ చంద్రశేఖర్ నాయుడు తో పాటు MBU సిబ్బంది 8 మందిపై కేసు నమోదు అయ్యింది. తనపై, భార్య మౌనిక లపై దాడికి ప్రయత్నించారని ఫిర్యాదు లో మనోజ్ పేర్కొనడంతో విజయ్ సింహ, సురేంద్ర, బాలాజీ, సారథి, కిరణ్, రవి శేఖర్, హేమాద్రి, జీఎం చంద్రశేఖర్, ఎంవీఎస్ మని లపై కేసు నమోదు చేశారు పోలీసులు. 126(2)191(2)191(3) 351(2)r/w190 BNS సెక్షన్ల కింద నమోదైన కేసులో దర్యాప్తు కూడా ప్రారంభమైంది. ఇక ఇప్పటికే ఎక్స్ లోనూ మంచు బ్రదర్స్ ఫైట్ కొనసాగుతోంది. ఎక్స్ వేదికగానూ అన్నదమ్ముల మధ్య వార్ నడుస్తోంది. చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలోని MBU వద్ద జరిగిన గొడవలపై స్పందించిన మంచు విష్ణు ఎక్స్‌లో చేసిన పోస్ట్ కు మనోజ్ కౌంటర్ పోస్ట్ చేయడం మరో చర్చగా మారింది. కొత్త వివాదానికి తెర తీసింది. మోహన్ బాబు నటించిన రౌడీ సినిమాలోని సింహం అవ్వాలని ప్రతి కుక్కకు ఉంటుంది. వీధిలో మొరగడానికి, అడవిలో గర్జించడానికి ఉన్న తేడా కనీసం వచ్చే జన్మలోనైనా తెలుసుకుంటావనే ఆశ' అన్న డైలాగ్ పిక్ తో సహా ఉన్న ఆడియోను పోస్ట్ చేసారు విష్ణు. ఈ డైలాగ్ తనకి చాలా ఇష్టమని కామెంట్ చేసిన విష్ణుకు కౌంటర్ గా మనోజ్ ఎక్స్ లో చేసిన ట్వీట్ ఆసక్తిగా మారింది. భక్త కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణంరాజు గారు లాగా సింహం అవ్వాలని మోసం చేసే ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది. ఈ విషయం నువ్వు ఇదే జన్మ లో తెలుసుకుంటా వంటూ ట్వీట్ చేసారు మనోజ్. ఇలా ఇద్దరు అన్నదమ్ముల మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో జరుగుతున్న వార్ మంచు ఫ్యామిలీ ఫైట్ పిక్స్‌కు చేరుకునేలా చేసింది.

ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు

- మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి
- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి

ఖమ్మం, జనవరి 19(నినాదం న్యూస్): ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు.ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు.బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు.

జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయంగా ఎదుగుదలను తాతమధు జీర్ణించుకోలేకపోతున్నారు

- జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం, జనవరి19(నినాదం న్యూస్): మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గౌడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ

నిరంతర ప్రక్రియ

- పాత పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని స్పష్టీకరణ
- అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందాలి
- ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్) : పేద, బడుగు, బలహీనవర్గాలకు బాసటగా నిలువాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా అంకిత భావంతో కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి ఆదివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ తదితులు పాల్గొన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో పై నాలుగు పథకాలను అమలు చేయడానికి జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధామ్యాలను ఇంచార్జ్ మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూరేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా మినహాయించబడకూడదని, అదే సమయంలో అనర్హులకు లబ్ధిదారుల జాబితాలో చోటు దక్కకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న పాత సంక్షేమ పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని, ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం ఎత్తివేయబోదని మంత్రి స్పష్టం చేశారు. పాత పథకాలకు అదనంగా మరో నాలుగు కొత్త పథకాలను ఈ నెల 26 నుండి అమలు చేయనుందని వెల్లడించారు. తమకు సంక్షేమ పథకాలు రాలేదని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ప్రయోజనం చేకూరేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుండి 24వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హులైన వారు ఆయా పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం కింద సాగులో లేని భూములకు కూడా ఆర్థిక సాయం అందించడం వల్ల సుమారు 24 వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందనే విమర్శలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజల కష్టార్జితంతో కూడిన ప్రతి పైసా సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం సాగుకు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి మినహాయిస్తూ, సాగులో ఉన్న భూములకు సంబంధించిన ప్రతి రైతుకు ఎకరాకు 12వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని సంకల్పించిందన్నారు. అంతేకాకుండా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలలో 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అప్పులపై ప్రతీ నెల 6500కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల ప్రభుత్వ ఖజానా తీవ్ర ఆర్థిక సంక్షోభం కూరుకుపోయి ఉన్నప్పటికీ, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రెండు లక్షల లోపు పంట రుణాల మాఫీ కింద రైతులకు 21 వేల కోట్ల రూపాయల మాఫీని వర్తింపజేశామని మంత్రి వివరించారు. ఇంకనూ సాంకేతిక సమస్యలు, చిన్న చిన్న కారణాల వల్ల ఎవరికైనా మాఫీ జరగకపోతే, అలాంటి వారికి కూడా మాఫీ అమలయ్యేలా చూస్తామన్నారు. కాగా, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైతే ఆయా పథకాల నిబంధనలు సడలించాలని ఎమ్మెల్సీ కవితతో పాటు ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమన్వయ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో పాటు ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ద్వారా మహిళలకు బాలికలకు రక్షణ

- భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్): భరోసా సెంటర్ ద్వారా మహిళలకు, బాలికలకు రక్షణ పూర్తి రక్షణ కల్పించే విధంగా భరోసా కేంద్రం ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ లో రూ. 2 కోట్ల ఖర్చుతో నిర్మించిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వద్ద భరోసా సెంటర్ ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , డిజిపి జితేందర్ తో కలిసి ప్రారంభించిన సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈ సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా సేవలు ఉంటా యన్నారు. మహిళలు ఈ సెంటర్ సేవలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి రూ.2.10 కోట్లు వెచ్చించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు??బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం అన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదు అయినా పోక్సో కేసులు అన్నింటికి కౌన్సెలింగ్ ఇప్పించి వారికి భరోసా కల్పిస్తున్నాం అన్నారు .? బాధిత మహిళలకు నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బాలికలకు ఎప్పుడు లేనంత విధంగా భద్రత కల్పిస్తూ వారి సహాయం కోసం భరోసా సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు ఈ సందర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ భరోసా సెంటర్లో ప్రొఫెషనల్ స్టాఫ్ 216 మంది పోలీస్ స్టాఫ్ 29, క్లినికల్ ఫీడ్బ్యాక్ కాల్ సెంటర్ లో 2 భరోసా పిఎంయు స్టాఫ్ 7 మెంబర్స్ ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 6910 ఫోక్సో కేసులు ,1770 రేప్ కేసులు , గృహ హింస నిర్బంధ కేసులు మరి ఇతర కేసులు 11663 నమోదయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు 290 మందికి శిక్ష విధించడం జరిగిందని అన్నారు. 4516 మంది బాధితులు నష్టపారిహారం కొరకు వినతులు 2411 మందికి ఏడు కోట్ల 32 లక్షల 87 వేల రూపాయలు బాధితులకు నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర మొత్తంలో 28 భరోసా సెంటర్లో అందుబాటులో ఉన్నాయన్నారు. అందులో 10 శాశ్వత భవనాలు కాగా నిజామాబాద్ జిల్లాలో అందులో ఒక్కటి అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు పోద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి, ఇంచార్జీ సిపి సింధూశర్మ తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి
- బిజెపి పసుపు రైతులను మోసం చేయడం మానుకోవాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్) : పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ లో బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ లతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు ప్రారంభోత్సవం బీజేపీ కార్యక్రమంలా చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించలేదని కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారు అని విమర్శించారు. 2014లో నేను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశాను అని గుర్తు చేశారు. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిశాను పసుపు బోర్డుకు ప్రయత్నం చేస్తేనే పసుపు ఆధారంగా రావాల్సిన పరిశ్రమల కోసం కృషి చేశానని, పసుపునకు రూ. 15 వేల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తు త్రిముఖవ్యూహంతో అలుపెరగని పోరాటం చేశాను అని కవిత అన్నారు. ఈ సందర్భంగా అనాటి పోటోలను కవిత మీడియాకు వెల్లడించారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని మద్దతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతుందని, దాంతో రైతులు నష్టపోతున్నారని పసుపు దిగుమతులను నియంత్రించాలని ఎప్పటి నుంచో నేను డిమాండ్ చేస్తున్నానన్నారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే... ఇప్పుడు రెట్టింపయ్యిందని యేటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు. కేవలం రాజకీయం కోసం పసుపు బోర్డు కాకపోతే... వెంటనే దిగుమతులపై నియంత్రణ విధించాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు. ఎంపీగా గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్ పై రాసిచ్చిన అర్వింద్ ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అన్నారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్ల ఆ స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైంది అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుంది కానీ అది తన ఘనత అని అర్వింద్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతాంగాన్ని బీజేపీ మోసం చేయడం ఆపేయాల స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద కేసీఆర్ ప్రభుత్వం 42 ఎకరాలు కేటాయించారు ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. జక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించింది అక్కడ ఎయిర్ పోర్టు తీసుకురావాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేస్తున్నాను కవిత అన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మెన్ గా ఎన్నికైనా పల్లే గంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కవిత ప్రతిపక్షాలను కలుపుకోని పసుపు రైతు శ్రేయస్సుకు, పరిశ్రమల స్థాపన, మద్దతు ధరకు పని చేయాలని అన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడు అతేల్లి అనంతరెడ్డికి సన్మానం

చేవెళ్ల జనవరి19(నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన అత్తెల్లి అనంతరెడ్డి ఎన్నికైన నేపథ్యంలో ఆదివారం చేవెళ్ల మండలం ముడుమేల గ్రామం, సీనియర్ నాయకులు శేరి నర్సింగ్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే అంద జేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ లో అత్తిలి విఠల్ రెడ్డి చేగురి ప్రవీణ్ రెడ్డి జి శ్రీనివాస రెడ్డి మాల్గరి భార్గవ్ రెడ్డి జయసింహ విష్ణు జి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే..

- సుప్రీంకోర్టు తీర్పు అందరికీ శిరోధార్యం
- విద్యా, ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి
- ఎస్సి వర్గీకరణకు మేధావుల సంఘీభావ సదస్సులో వక్తలు
- పలు ప్రజా సంఘాల, బిసి సంఘాల, రాజకీయ పార్టీల సంఘీభావం

ఖమ్మం, జనవరి 19, (నినాదం న్యూస్): ఎస్సి వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు గళమెత్తారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ-మేధావుల సంఘీభావ సదస్సు ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలువురు కుల, ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వేద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్సిలు, ఎస్టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. టిపిటియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం మాదిగలంతా వివిధ రూపాలలో పోరాటాలు నిర్వహిస్తున్న ఫలితంగా గత ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ అమలు చేయాలని అంతిమ తీర్పు ఇవ్వడం మాదిగ ఉద్యమానికి దక్కిన గౌరవం అని తెలిపారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి విద్యా ఉద్యోగ అవకాశాలలో వర్గీకరణ ఫలాలు మాదిగలకు అందేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్.తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి కొత్తపల్లి గురు ప్రసాద్, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోండ్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ , ఎం ఈ ఎఫ్ నాయకులు మందా దేవేంద్ర ప్రసాద్, తేలపుట్ల జమలయ్య, గుండపాక నరసయ్య, కొమ్ము ప్రసాద్, చెరుకుపల్లి వెంకయ్య, మడిపల్లి బాబు, తేళూరి యాదగిరి, బీవీ రాఘవులు, కారుమంచి దయాకర్, మురళి, వెల్లంకి జైపాల్, వెల్లంకి వెంకటేశ్వర స్వామి, జయరాజు, పుల్లారావు, గొల్లమందల నరసయ్య, జిల్లేపల్లి మోహన్ రావు, వెల్లంకి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు విజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్) : ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ కుటుంబానికి అక్షర విజేత యజమాన్యం ఆర్థిక సహాయం అందజేసింది. దివంగత విజయ్ కుమార్ నివాసంలో ఆదివారం జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అక్షర విజేత సంస్థ తరపున రూ.15 వేలను నిజామాబాద్ జిల్లా ప్రతినిధి షేక్ హైమద్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడ్పుల రామ కృష్ణ, కోశాధికారి కోర్న సందీప్, జర్నలిస్టు వాగ్మారే సుభాష్ ఉన్నారు.

అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరిస్తాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, జనవరి 19 (నినాదం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం చిట్యాల మండలం, లక్ష్మీపూర్ తండా, మొగుళ్లపల్లి మండలం,మొగుళ్లపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు జారీకి జరుగుతున్న క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరులైన. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామిజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు కూలి.పనులు చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని, ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సర్వే నమోదు వివరాలు పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు.తహసీల్దార్లు హేమ, సునీత, చిట్యాల ఎంపీడీవో జయశ్రీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో గణితశాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు నూనె రవీందర్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు, 1999-2001 విద్యా సంవత్సరంలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయుడు నూనె రవీందర్ స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 1,85లక్షల ఆర్థికసాయం అందించారు. విద్యా బుద్ధులు నేర్పించిన గురువు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పూర్వ విద్యార్థుల పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ప్రైవేటు కళాశాలలో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించిన గురువు కుటుంబ ఆర్థిక స్థోమతను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తమవంతు సహాయం చేయడం పట్ల పలువురు అభినందించారు. వివిధ వృత్తులలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు సంఘటితమై ఆ కుటుంబానికి అందించడం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ సాంబయ్య, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యాసాగర్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాసం రాజ్ కుమార్, వంగల వేణు. మహమ్మద్ చాంద్ పాష, రఫిక్, సంతోష్, ప్రభాకర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి వన్నె తేవాలి

- పార్టీలో పని చేసే నాయకులు కార్యకర్తలు అందరిని గుర్తిస్తాం
- మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిల నాయకత్వంలో కోదాడ అభివృద్ధి
- కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు

కోదాడ, జనవరి 19 (నినాదం న్యూస్): కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలోని ఎర్నేని బాబు నివాసంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా చైర్మన్గా ఎన్నికైన వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బషీర్ లకు ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరము కలిసి కోదాడ వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేసుకుందామన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న అనుభవంతో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు నాయకులకు తప్పకుండా గుర్తింపు ఇస్తామన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ లు మాట్లాడుతూ తమకు ఇంత ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు కు కృతజ్ఞతలు తెలిపారు అందరి సహాయ సహకారాలతో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు తమకు పదవి కేటాయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి, సహకరించిన సీనియర్ నాయకులకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. కే జబ్బర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, కాంగ్రెస్ నాయకులు ఒంటి పులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, మండలపు శేషు, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, చింత బాబు మాదిగ, కాజా గౌడ్, గంధం పాండు, బొలిశెట్టి భాస్కర్ పాల్గొని సన్మానించారు.

రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం

నూతనకల్ జనవరి 19 (నినాదం న్యూస్): రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కార్ కు రైతంగం కష్టాలను కండ్లకు కట్టేందుకు ఈనెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహాధర్న నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, రైతు భీమా రానివారు, రుణమాఫీ కాని వారు, 24 గంటల కరెంట్ అందని వారంతా బాధితులేనని, వారంతా స్వచ్ఛందంగా మహాధర్నకు రావాలని అన్ని వర్గాలను మధ్యపెట్టి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒకటి అమలు చేయలేదన్నారు. తదనంతరం బక్కహేమ్లతండ గ్రామానికి ఇటీవల అనారోగ్యంతో మరణించిన పద్మకు మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు 10,000 వేల ఆర్థిక సహాయం మండల పార్టీ నాయకులు అందించారు. ఈనాటి కార్యక్రమంలో వస్త్రం నాయక్, వెంకన్న, మధు, నాగు నాయక్, వీరు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

అందని ఎస్సారెస్పీ జలాలు... ఆందోళనలో రైతులు

కోదాడ, మునగాల/మోతె, జనవరి 19 (నినాదం న్యూస్): చాలీచాలని ఎస్సారెస్పీ నీటితో రైతులు అవస్థలు పడుతున్నారు. జిల్లా రైతాంగానికి ఎస్సారెస్పీ రెండవ దశ జలాలు అందని పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా ఈ యాసంగి సీజన్లో కాల్వ చివరి భూములకు చుక్క నీరు చేరలేదు నీరొస్తుందని నమ్మి మెట్ట పంటలను వదిలి వరిసాగుకు మొగ్గు చూపారు. సూర్యాపేట నియోజక వర్గ పరధిలోని ఆత్మకూరు (ఎస్), పెన్పహాడ్, కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల మండలాల రైతులు సాగునీటికి తిప్పలు పడుతున్నారు. సాగు నీరొస్తుందనే ఆశతో వేలాది మంది రైతులు నవంబరు నెలలోనే నార్లు పోసుకున్నారు. డిసెంబర్ రెండు మూడోవారంలోనే నీరు విడుదల చేస్తారని రైతులు ఎదురుచూశారు. ఎంతకు నీరు విడుదల లేక పోవడంతో అసలు నీరు వస్తాయా లేదా అనుమానాలు రైతులను వెంటాడాయి. ఎట్టకేలకు జనవరి ఒకటి నుంచి మార్చి నెలాఖరు వరకు వారబందీ పద్ధతిన నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు.వారం విడిచి వారం నీరు వదులుతామని రైతులకు హామీ ఇచ్చా రు.దీంతో ఆలస్యంగానైనా నీటిని విడుదల చేస్తున్నందుకు రైతులు తెగసంబరపడి పోయారు. రైతులకు ఆ సంతోషం కొనసదాకా నిలవలేదు. కాల్వకు సరిపడా నీటిని విడుదల చేయని కారణంగా యాసంగి ఆశలు అడియాశలయ్యాయి. డీబీఎం కాల్వకు జనవరి మొదటి వారం నుంచే చివరి మండలాలకు గ్రామాలకు నీరందడం లేదని రైతులు తెలుపుతున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించి వరి విత్తనాలు చల్లుకున్నారు. మరి కొంత మంది రైతులు బోరుబావుల కింద నాట్లు కూడావేశారు. ఎస్సారెస్పీ నీరు 1241 క్యూసెక్కులకే పరిమితం చేయడంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. 69,70,71, డీబీఎంలకు నామమాత్రం వచ్చే నీరుతూములకు కూడా ఎక్కడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాల్వకు నిండుగా నీరొస్తే భూగర్భజలాలు మెరుగుపడేవి. బోరుబావుల కింద సాగు చేసిన వరిపంటలు చేతికొచ్చేవి. చెరువులు, కుంటలకు నీరుచేరేది.ప్రస్తుతం నీటిఎద్దడితో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎస్సారెస్పీ నీటి నమ్ముకొని మెట్టపంటలు పండే బంగారం లాంటి భూములను చదును చేశారు. వేలాది రూపాయలు పెట్టి మాగాణి సేద్యం కోసం భూములను అచ్చుకట్టుకు న్నారు. అటు మెట్టపంటల సాగుకు దూరమైనా ఇటు మాగాణి పంటలకు నీరందక రైతులు బావురు మంటున్నారు. డీబీఎంలకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్

- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జనవరి 19(నినాదం న్యూస్): ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ, పేదలకు అండగా నిలుస్తుంది కాంగ్రెస్ పార్టీఅని, అసత్య మాటలు చెప్పేది బీఆర్ఎస్ పార్టీ అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ చదును చేయడం జరిగింది ఇట్టి విషయం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి రాగా వారి సూచనల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గారి ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అవరణను ఆదివారం నాడు సందర్శించడం జరిగింది.నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అరాచకం లేదు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం పట్టణంలో భూ దందాలు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని అన్నారు.పట్టణంలోని పాకాల రోడ్డు మల్లంపల్లి రోడ్డు, అదే విధంగా నెక్కొండ రోడ్డుకు గల అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ అని రామానంద్ హెచ్చరించారు.గత పది సంవత్సరాల క్రితం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి ప్రస్తుతం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి అనేది నర్సంపేట ప్రజలు గమనిస్తున్నారన్నారు.అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే పెద్దలు కీర్తిశేషులు పెండెం కట్టయ్య గారు కాంగ్రెస్ పార్టీకి 60 సంవత్సరాలు పేద ప్రజల అభివృద్ధి తన ఊపిరిగా రాజకీయం చేసిన చరిత్ర మా కుటుంబానిది అని అన్నారు. సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర మా తాతయ్య పెండెం కట్టయ్య దని,స్థాయికి మించి విమర్శలు చేస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యమని అదే గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల భూములను ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయలు గడించిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు అని అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన భూమిని ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రుల ద్వారా కోరడం జరుగుతుందన్నారు.నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ,పాల్గొన్నారు.

కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం

- అనంతగిరి మండల వాసి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయం
- నరేష్ సారధ్యంలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాం
- టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి నాగేంద్రబాబు
- మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ

కోదాడ/అనంతగిరి,జనవరి 19(నినాదం న్యూస్): అనంతగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొలిచలం నరేష్ కోదాడ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమని టీయూడబ్ల్యూజే 143 యూనియన్ మండల అధ్యక్షులు నకరికంటి నాగేంద్రబాబు, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అనంతగిరి నూతన మండలం ఏర్పడిన నాటి నుండి జర్నలిస్టుగా నరేష్ కొనసాగారని అనంతరం కోదాడ నియోజకవర్గం ఇన్చార్జిగా వారి పత్రిక తరపున బాధ్యతలు తీసుకొని మంచి వార్త కథనాలను అందిస్తూ, నూతనంగా పత్రికా రంగంలోకి అడుగుపెడుతున్న జర్నలిస్టులకు సలహాలు సూచనలు అందించుతూ ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో వార్త కథనాలను అందిస్తూ అందరిచేత మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక చేయటంలో టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూర సత్యనారాయణ గౌడ్,గద్దె రాంబాబు,బానోతు రవి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు రిపోర్టర్లు ఇరువురిది ఒకే బాట

- ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే ఇరువురి నైజం
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి

కోదాడ, జనవరి 19 (నినాదం న్యూస్): సమాజంలో కమ్యూనిస్టులది,రిపోర్టర్లది ఒకటే బాటని ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే ఇరువురి నైజం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు.కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కొలిచలం నరేష్ కు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని నరేష్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిత్రుడు నరేష్ కి నియోజకవర్గం అధ్యక్షుడిగా పదవి రావడం నిజంగా అభినందనీయమన్నారు.అనేక వార్త కథనాలను ప్రజలకు అందిస్తూ సమస్యల పరిష్కారంలో ముందుంటాడని భవిష్యత్తులో కూడా అదే ధోరణిని కనబరిచి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.సమాజంలో పత్రికలది ప్రధాన పాత్ర.ఒక్క పత్రిక వెయ్యిమంది సైన్యంతో సమానం అని పేర్కొన్నారు.పత్రికలు సమాజాన్ని ఎంత గొప్పగా ప్రభావితం చేస్తాయని,స్వాతంత్ర్య ఉద్యమం తెలంగాణ ఉద్యమాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే143 యూనియన్ మండల అధ్యక్షులు నకరికంటి నాగేంద్రబాబు, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూర సత్యనారాయణ గౌడ్,గద్దె రాంబాబు,బానోతు రవి,గరిడేపల్లి రాము,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.

మేడారంలో సత్రం, గెస్ట్ హౌస్ నిర్మించాలని వినతి

ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్): ప్రతి ఏటా పెద్ద ఎత్తున వన దేవతల జాతర జరిగే మేడారంలో మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సత్రం, గెస్ట్హౌజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిదులు కేటాయించేలా చూడాలని మహారాష్ట్ర మాజీ మంత్రి, అయిరి ఎమ్మెల్యే ఆత్రం బాబాను మేడారం పూజారి సిద్దబోయిన సురేందర్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చేర్ప రవీందర్, మైపతి సంతోష్, శ్రీను తదితరులు కోరారు. ఈ మేరకు ఆదివారం మేడారం వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మాజీ మంత్రి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరీ చేసే విధంగా చూస్తానని భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.

చెన్నమల్ల నర్సయ్య స్థూపాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, జనవరి 19 (నినాదం న్యూస్): నారక్క పేట మాజీ సర్పంచ్ చెన్నమల్ల నర్సయ్య స్తూపాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవిప్లవ ప్రజా పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నా కామ్రేడ్ చెన్నామల్లా నర్సయ్య సేవలు పేద వర్గాల ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు.ఉపసర్పంచ్,సర్పంచ్ పి ఏసీఎస్ డైరెక్టర్ గా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ నాయకులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,పిఏసిఎస్ ఛైర్మెన్,మాజీ ఎంపీపీలు , మండలపార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో అధికారులు ఉన్న క్రమంలో సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల జారీ

ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేసే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణన లోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26 నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరఖాస్తూ చేయని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని స్పష్టం చేశారు.

21న ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం

కొడంగల్, జనవరి 19 (నినాదం న్యూస్): ఈనెల 21న ఎంఆర్పిఎస్ కొడంగల్ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆసంఘం సీనియర్ నాయకులు సోమశేఖర్ తెలిపారు.ఆదివారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21వ తేదీ న కొడంగల్ లో జరిగే ఎంఆర్పిఎస్ ముఖ్యనాయకుల సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంఆర్పిఎస్, దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని అన్నారు. ఈసమావేశంలో ఫిబ్రవరి7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు, వేయి గొంతల కార్యక్రమం పై చర్చించనున్నట్లు ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,ఉద్యమకారుడు మైలారం శ్రీనివాస్, డివిఎంసి మెంబర్ దస్తప్ప, ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవీణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు అంజిమాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కన్న,తదితరులు పాల్గొన్నారు.

మాలల జోలికొస్తే ఖబర్దార్

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

చేవెళ్ల, జనవరి 19 (నినాదం న్యూస్): మాలల జోలికి వస్తే ఊరుకునేది లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల వ్యతిరేక వైఖరిని మానుకోవాలని అన్నారు. మేధావుల ముసుగులో మాలలపై విషం కక్కుతున్న వారి కుట్రలను త్రిప్పి కొట్టాలని అన్నారు. మాలలపై అదే పనిగా పరుష పదజాలంతో మాట్లాడటం సరికాదన్నారు. అంటరానితనం, ఆకలి, పేదరికం, అవమానాలతో అల్లాడుతున్న మాలలపై ఉద్దేశపూర్వకంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాల జాతి ఐక్యత కోసం, అస్తిత్వ పోరాటాలను చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా నాయకురాలు రవళి, రమ అధ్యక్షతన నూతనంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్, మాల యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బేగరి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు పనగారి యాదగిరి, సురేష్, సహాయ కార్యదర్శి పి.మాణిక్యం, ప్రచార కార్యదర్శి కే.మురళీమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి జగన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, షాద్నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సుంకం నరసింహ, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శేఖర్, గణేష్, అరుణ్, తేజ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ దేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి

- స్వర్ణోత్సవ వేడుకలకు హాజరై అమ్మవారిని వేడుకున్న ఎంపీ ఈటెల రాజేందర్



కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం గ్రామంలో వెలిచిన శ్రీ చిత్తరమ్మ దేవి 50వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ జాతర సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ స్థానిక గాజులరామారాం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, పార్టీ ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ చిత్తారంబదేవి జాతర స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, పార్టీ ముఖ్య నేతలను ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులందరూ ఆలయ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభం చే స్వాగతించి అమ్మవారి దర్శనానంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలుగా భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలిసి నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ 50 సంవత్సరాల జాతర వేడుకల సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులందరినీ అభినందించారు. అమ్మవారి జాతర స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన బోనాల వేడుకలు,పోతరాజుల నృత్యాలు, శివసత్తుల శిగాలు అల్లరిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ఆలయ ప్రతిష్టను కాపాడుతున్న కమిటీ సభ్యులను, ఆలయ పోషకులను ఈ సందర్భంగా అభినందించారు. రానున్న రోజుల్లో దేవాలయ జాతర వేడుకలను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి, కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కేశవ్ యాదవ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దివాకర్, సీనియర్ నాయకులు ఎంఎస్ వాసు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ అమ్మవారి సేవలో ఎమ్మెల్యే

- చిత్తారమ్మ దేవి అమ్మవారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ కేంద్రంలో ఐదు దశాబ్దాల క్రితం వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేరుస్తూ కొలిచిన వారి కొంగుబంగారంగా భక్తులచే పూజలు పూజలందుకుంటున్న చిత్తారమ్మ దేవి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలు

- తెల్లవారుజాము మూడు గంటల నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు
- అనేక మంది ప్రముఖులు హాజరై అమ్మవారికి ప్రత్యేక సేవలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, మొక్కులు చెల్లించి, బోనాలు సమర్పించిన భక్తులు

కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం గ్రామంలో 1977 సంవత్సరంలో వెలిసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, కమిటీ ప్రధాన సలహాదారులు పి శంకర్ రెడ్డి, డి ఇంద్రసేనారెడ్డి, ఆమూర ఇంద్రసేన గుప్తా, కమిటీ సభ్యులు డి కృష్ణారెడ్డి, ఎం పెంటారెడ్డి, జి నరసింహ ఆర్ నరసింహ ఆర్ సత్తయ్యలు దేవాలయానికి చేరుకొని ఆలయ అర్చకులు వేద పండితుల వేదమంత్రోచరణల మధ్య తెల్లవారుజాము మూడు గంటలకు శ్రీ చిత్తారమ్మ దేవి వారికి అభిషేకం నిర్వహించి, నాలుగు గంటలకు శ్రీ చిత్తారమ్మ దేవి విజయ దర్శనం కార్యక్రమాలు పూర్తి చేశారు. అనంతరం భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవిని దర్శించుకొనుటకు అనేక మంది ప్రముఖులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చిత్తరమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్ మహానగరం తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని అనేక జిల్లాల నుండి, మహారాష్ట్ర కర్ణాటక వంటి రాష్ట్రాల నుండి సైతం వేలాదిమంది అమ్మవారి భక్తులు హాజరై దేవతా మూర్తికి ఒడి బియ్యం, కానుకలు, బోనాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తమ కుటుంబాలు పిల్లాపాపలతో చల్లగా చూడాలని కోళ్లు, మేకలను సమర్పించుకున్నారు. అతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ముందస్తు ఏర్పాటు చేశారు. జాతర స్వర్ణోత్సవాలకు హాజరైన భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించుటకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్ర చేయడంతో పాటు ఆలయం వైపు వాహనాలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యంతో పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించుటకు ఏర్పాట్లను చేశారు. దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా భక్తులందరూ సురక్షితంగా, సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కావడానికి కావలసిన బస్సు సౌకర్యం సైతం ఆర్టీసీ సమస్త చే ఏర్పాట్లు చేయించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాదిమంది భక్తులు స్థలాభావం చే చిన్నచిన్న కాళీ ప్రదేశాలను చూసుకొని గుడారాలు వేసుకొని అమ్మవారికి సమర్పించిన కోళ్లు, మేకలను కోసుకొని, అమ్మవారికి చెల్లించిన బోనాల సందర్భంగా ప్రత్యేక వంటకాలను తయారు చేసుకొని బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపారు. అమ్మవారి జాతర స్వర్ణోత్సవ వేడుకలలో ఆలయానికి వచ్చే వేలాదిమంది భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు అమ్మవారిని దర్శించుకొనుటకు వచ్చే ముఖ్య అతిథులు ప్రముఖులను ఆలయ మర్యాదలతో ప్రత్యేకంగా ఆహ్వానించి, అమ్మవారి దర్శనం అనంతరం వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించడం వంటి కార్యక్రమాలతో క్షణం తీరిక లేకుండా ఆదివారం రోజు అంతా ఆలయ కమిటీ సభ్యులు సమిష్టి కృషితో సమన్వయంతో అమ్మవారి వేడుకలైన ప్రధాన ఘట్టం జాతర స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతంగా పూర్తి చేశారు.

రేషన్‌కార్డుల సర్వేలో తప్పిదాలకు తావివ్వకండి

- అదనపు కలెక్టర్ లింగ్యనాయక్

కొడంగల్, జనవరి 19 (నినాదం న్యూస్): రేషన్‌కార్డుల జారి కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు, కోడంగల్ మున్సిపల్ లో రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను మండల తహసిల్దార్ విజయ్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ పరిశీలించారు, సర్వే నిర్వహిస్తున్న అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఆర్ ఐ రాఘవేందర్, మున్సిపల్ అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల కోటాలో అవకాశం ఇప్పించండి..

- అమిగోస్ సంస్థల చైర్మన్ మస్కు రమణారెడ్డి
- మంత్రి దామోదరను కలిసి వినతి

హైదరాబాద్, జనవరి19(నినాదం న్యూస్): తెలంగాణలో త్వరలో జరగబోయే పట్ట భద్రుల నియోజక వర్గం నుండి తనకు కాంగ్రెస్ తరుపున అవకాశం కల్పించాలని అమిగోస్ విద్యాసంస్థల చైర్మన్ మస్కు రమణారెడ్డి మంత్రి దామోదర రాజ నరసింహ ను కలసి విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -మెదక్ జిల్లా ల నుండి పట్టా భద్రుల సమస్యలపై గత కొంతకాలంగా పని చేస్తూ వస్తున్నానని, తాను ముందు నుంచి కాంగ్రెస్ అభిమానినేనని తెలిపారు. తాను ఉత్తర తెలంగాణ పట్ట భద్రుల నియోజక వర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రికి ఆయన తెలిపారు. పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో పని చేసుకోవాలని మంత్రి సూచించారు. తన ఆభర్దిత్వత్వం పట్ల రమణా రెడ్డి ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లను కలిశారు. ఖచ్చితంగా తనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు లభిస్తుందనే ధీమాతో ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా బక్క రెడ్డి యాదిరెడ్డి

చేవెళ్ల, జనవరి 19 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని,మల్కాపూర్ గ్రామానికి చెందిన బక్క రెడ్డి యాదిరెడ్డిలి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ లిపొన్నం అశోక్ గౌడ్‌లి ఆయనకు నియామక పత్రం అందజేశారు. తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం పట్ల యాదిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామెన భీమ్ భరత్ లకు ఈ సందర్భంగా యాదిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్

చేవెళ్ల, జనవరి19(నినాదం న్యూస్): చేవెళ్ల శాసనసభ్యులు కాలే కాలే యాదయ్యను,చేవెళ్ల దామరగిద్ద గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఊరేళ్ళ మాజీ సర్పంచ్ జాహింగిర్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- ప్రేమ్ కుమార్

అల్వాల్, జనవరి 19 (నినాదం న్యూస్): డివిసన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నానని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జోహార్ నగర్ లో గత కొద్ది రోజులుగా మంజీరా వాటర్ లో ప్రెజర్ ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి జోహార్ నగర్ కాలని లో వాళ్ ఏర్పాటు చేయడం జరిగింది ఆదివారం ఆదివారం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలని వాసులతో కలిసి వాల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోహార్ నగర్ సొసైటీ అధ్యక్షుడు నారాయణ, సెక్రటరీ జాన్, ఉపాధ్యక్షులు కాశిరెడ్డి, ట్రెజరర్ ముత్యంరెడ్డి, మెంబర్స్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, జగన్ మోహన్ రెడ్డి, భాస్కర్, మల్లేష్ గౌడ్, బాలకిషన్, మాధవి, లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నేత్రాల ఏర్పాటుతో భద్రత

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలో భద్రతను పెంపొందించడంతోపాటు నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలా నగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్సై రాం నారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ మహిళా నాయకురాలు రాణి, నాయకులు ఓంకార్, మురుగేష్, ఓంకార్, కరణ్, బాలకృష్ణ, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఛలో మానుకోట బయలుదేరిన ఉద్యమకారులు

అల్వాల్, జనవరి 19 (నినాదం న్యూస్)
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం అండగా ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న అన్ని పథకాలలో ఉద్యమకారులకు ప్రత్యేక కోట కేటాయించాలని కోరుతూ అనంతారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి మానుకోటమహబూబాబాద్ అమరవీరుల స్థూపం వరకు జరగబోయే ఆత్మగౌరవ పాదయాత్రకు హైదరాబాద్ నుండి బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఇట్టి యాత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని 1969 ఉద్యమకారుడు కొండాస్వామి జెండా ఊపి ప్రారంభించారు ఇట్టి ఆత్మ గౌరవ పాదయాత్రకు రాష్ట్ర చేర్మెన్ డా చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి... రాష్ట్ర కమిటీ కార్యవర్గం పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా ఆర్యవైశ్యులు

- సమాజంలో వాసవి క్లబ్ ల సేవలు అభినందనీయం
- వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రెనికుంట్ల శ్రీనివాస్
- అట్టహాసంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం
- వాసవీ క్లబ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం
- వాసవీ క్లబ్ నూతన అధ్యక్షుడు అయితు రమేష్

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్) :
సమాజంలో అన్ని వర్గాలకు అండగా ఆర్యవైశ్యులు ఉంటారని సమాజసేవ చేయడంలో వైశ్యులు ముందు ఉంటారని కుల మతాలకు అతీతంగా సేవలు అందించడంలో వైశ్యులకు సాటి ఎవరూ లేరని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని రాధాకృష్ణ కళ్యాణమండపం లో నిర్వహించిన వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మొదట వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిరుపేదలకు ప్రతి సంవత్సరం వివిధ రకాలుగా వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సేవలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. వాసవి కుటుంబ సంరక్ష పథకం ద్వారా సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం జరిగితే బీమా సౌకర్యం అందించడం జరుగుతుందని ఇది వాసవి కుటుంబ సభ్యులకు ఎంతో లాభదాయకమని ఆయన అన్నారు. అనంతరం జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షుడిగా అయితు రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్, కోశాధికారిగా రేణికుంట్ల రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు ఎవరికి ఏ కష్టం వచ్చినా క్లబ్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అంతేకాకుండా సమాజ సేవలో ఆర్యవైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాసవి క్లబ్ లో రోజురోజుకు సభ్యుల సంఖ్య పెరుగుతుందని వారు అందిస్తున్న సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ద్వారా ఎన్నో రకాలుగా అన్ని వర్గాలకు సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. బయట వారికి అందిస్తున్న సేవలతో పాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు కూడా సేవలు అందించడానికి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు గవర్నర్లు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా వైశ్యుల వ్యాపారం కోసం వడ్డీ లేని రుణాలు వైశ్య కుటుంబంలో పుట్టిన పిల్లలకు పారి చదువు కోసం ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని అలాగే నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ప్రతినెల కొంతమందికి ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో జమ్మికుంట వాసవి క్లబ్ కమిటీ నిర్వహించిన సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని నూతన కమిటీ కూడా ఉత్సాహంగా సభ్యులందరినీ కలుపుకొని క్లబ్ మార్గదర్శకాలను పాటించుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. అంతేకాకుండా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను వాసవి క్లబ్ సభ్యుల కోసం ప్రకటించారని త్వరలోనే వాటి వివరాలను మీకు తెలియజేస్తామని ఆయన అన్నారు.

వాసవి మాత ఆశీస్సులతో పని చేస్తాం....
వాసవి క్లబ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు....
వాసవి క్లబ్ నూతన కమిటీ గా ఎన్నికైన రమేష్ సతీష్ రాజు లు మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులతో మాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ కమిటీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పని చేస్తామని వారు తెలిపారు. మాపై నమ్మకంతో మమ్మల్ని అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని మేము పిలువగానే మా ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా వివిధ రకాలుగా సేవలు అందిస్తామని గతంలో పనిచేసిన కమిటీ సభ్యుల సలహాలు సూచనలు తీసుకొని ముందుకు కొనసాగుతామని వారు తెలిపారు. అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని మాకు అందరి సహకారం సూచనలు అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషన్ జమ్మికుంట వాసవి క్లబ్ ఫౌండర్ అకినపల్లి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ ఆర్ సి అయిత రమాదేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందె ప్రవీణ్ వ్యాంసాని రమేష్ రావికంటి నీలకంఠం రావికంటి మధుబాబు జిల్లా చైర్మన్ గుండా కేదారి జోసల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు గంప సురేందర్ లెంకపల్లి శరత్ కుమార్ తో పాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్):
గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథం, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు.పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు.ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికోసం సన్నాహక సమావేశం

వెల్గటూర్,జనవరి19(నినాదం న్యూస్):
మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం కొన్ని రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో భూమి పూజ చేసిన విషయం విధితమే.దీనిలో భాగంగా ఆలయ నిర్మాణం కోసం చేపట్టవలసిన భవిష్యత్ కార్యాచరణ కోసం అయ్యప్ప దీక్షా పరులు,పలువురు గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులతో స్థానిక వివిఆర్ కళ్యాణ మంటపం లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని,అయ్యప్ప ఆలయ నిర్మాణం గురించి గ్రామస్తులు,భక్తులు,ప్రజాప్రతినిధులతో త్వరలోనే గ్రామ సభ ఏర్పాటు చేయాలని,అందరి సహకారంతో ఆలయ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని సమావేశంలో ఆకాంక్షించారు.కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా పరులు,భక్తులు,గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్, జనవరి 19(నినాదం న్యూస్):
తెలంగాణ బెస్త గంగపుత్ర జిల్లా పట్టణ సంఘం క్యాలెండరును ఆవిష్కరించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. తన నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం పట్టణంలో నూతనంగా నియామకమైన ఐదు జోన్లకు సంబంధించిన సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు 12వ డివిజన్ కార్పొరేటర్ తోటరాములు, జిల్లా అధ్యక్షులు కూర ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి డోలీ రాజన్న , సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడప బాలకిషన్, మరియు పట్టణ సంఘం అధ్యక్షులు పావన కృష్ణ, కార్యదర్శి మర్రి జనార్ధన్,ఐదు జోన్ల అధ్యక్ష కార్యదర్శులు, చల్లూరు మధునయ్య, వరాల శంకర్,కూర పురుషోత్తం, పాక రమేష్, పారువెల్లి శ్రీనివాస్, మోసం రామమూర్తి, కట్కూరు ధర్మయ్య, పెద్దపల్లి రవీందర్, గడప అజయ్, శివకుమార్, గంగమాత ఆలయ కమిటీ సభ్యులు గడప సత్యనారాయణ,పద్మ కనకరాజు, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జనవరి 19(నినాదం న్యూస్):
ఆల్ బిసి మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ శుక్రద్దీన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ 14 డివిజన్ రహమానియా మజీద్ లో ఏర్పటు, చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ విచ్చేసి ఈ సందర్భంగా పలువురు రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను, పలు సలహాలను సూచనలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్,ఎండీ కలిమోద్దీన్, కాడ శంకర్, జ్యోతి రెడ్డి,, శ్రీకాంత్, ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ పెద్దలు అబ్దుల్ రహేమాన్, ఎండీ ముజీబ్ ఖద్రి, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షల వెల్లువ

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్) :
వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం పట్టణంలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పట్టణానికి చెందిన అయితు రమేష్, గుడివాడ వెంకట సతీష్, రేణిగుంట్ల రాజును పలువురు వ్యాపారులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భవిష్యత్తులో మీరు మరిన్ని సేవలు చేస్తూ ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపారి వాసవి క్లబ్ సభ్యులు దొడ్డే శ్యాం కుమార్ మంచాల రాంబాబు కొండ్ల నాగేష్ అయితు శంకర్ లింగం పాల్గొన్నారు.

డప్పుతో దరువు వేద్దాం... ఎస్సీ వర్గీకరణ సాధిద్దాం

-లక్ష డబ్బులు... వేయి గొంతులు సభకు తరలిరావాలి

కోదాడ,జనవరి 19(నినాదం న్యూస్):
హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు మాదిగ జర్నలిస్టులందరూ హాజరుకావలని సూర్యాపేట జిల్లా తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టులు అన్నారు. ముఖ్య అతిథులుగా ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి గాంధీ , బంక వెంకటరత్నం రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.

రాములోరి సన్నిధిలో నూతన వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్) :
అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె అన్నారు. ఇల్లంతకుంట మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. వాసవి క్లబ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ ఉందా కేదారి మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని తెలిపారు. అదేవిధంగా మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకుంటామని వాసవి క్లబ్ తో పాటు వాసవి వనితా క్లబ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే మరో వాసవి క్లబ్ ఏర్పాటు చేసి మండలంలో విస్తృత సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సముద్రం గండిలో వాకర్స్ అసోసియేషన్ 24 వవార్షికోత్సవ వేడుకలు

- సముద్రం గండి ప్రాంతంను ఒక పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- నా ఆహ్వానం మేరకు వచ్చిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు
- వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలున్న తీర్చేందుకు కృషి చేస్తాం మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, జనవరి 19(నినాదం న్యూస్):
సముద్రం గండి ప్రాంతానికి చాలా గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర రవాణా శాఖ, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గం ప్రాంతంలోని సముద్రం గండి ప్రాంతంలో కరీంనగర్ కాశ్మీర్ గడ్డ ఉమెన్స్ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మేయర్ యాదగిరి సునీల్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పలు జ్ఞాపకాలను నెమరు వేస్కోని ఒకరికొకరు ఆప్యాయతలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ దివంగత నేత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ కాలం నుండే విజయవంతంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. ఆనాడు మాజీ మంత్రి పెద్దలు ఎమ్మెస్సార్ స్ఫూర్తితోనే నేటికీ ప్రతి రోజు ఉమెన్స్ కాలేజీలో వాకింగ్ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. మార్నింగ్ మానిటరింగ్ డ్యూటీ ప్రతి ఒక్కరు చేస్తేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరిని దేవుడు చల్లగ చూడాలని వేడుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవం జరపాలని గుర్తు చేయగానే సముద్రం గండి ప్రాంతాన్ని ఎంపిక చేసి మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించడం జరిగిందని... నా ఆహ్వానం మేరకు వచ్చిన ప్రతి ఒక్క వాకర్ అసోసియేషన్ సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సముద్రం గండి ప్రాంతం స్వచ్ఛమైన వాతావరణం తో కూడిన ప్రదేశం అన్నారు. ఈ ప్రాంతంలో చుట్టు పొపన్న గుట్టలు చెట్లతో కూడిన వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. గుట్టల ప్రాంతంలోనే సర్వాయి పాపన్న కోటతో పాటు ఎల్లమ్మ దేవాలయం, చక్కటి గిరిజన తండాలతో స్వచ్ఛమైన వాతావరణం ఉందన్నారు. మీ కుటుంబ సభ్యులతో ఈ ప్రాంతానికి వచ్చి సేద తీరవచ్చని తెలిపారు. సముద్రం గండి ప్రాంతం పాపన్న గుట్టలను 10 కోట్లతో గొప్ప పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్):
కరీంనగర్ పట్టణంలో ఆదివారం అండర్ 16 కబడ్డీ పోటీలు ఆదివారం స్థానిక ఐస్ క్రీడామైదానంలో ఉత్కంఠ బహితంగా పోటీలు సాగాయి బాలికల విభాగంలో 16 జట్లు పాల్గొన్నాయి , బాలుర విభాగంలో 22 జట్లు పాల్గొన్నాయి. హుజురాబాద్ వర్సెస్ బాలికల భాగంలో కరీంనగర్, హుజురాబాద్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్లో హుజురాబాద్ పై కరీంనగర్ విజయం సాధించింది. బాలుర విభాగంలో హుజురాబాద్ వర్సెస్ కరీంనగర్ జట్ల మధ్య ఫైనల్ జరుగగా కరీంనగర్ జట్టు 41 పాయింట్లు సాధించగా హుజురాబాద్ జట్టు 61. సాధించి 20 పాయింట్లు తేడాతో విజయం సాధించింది. బహుమతులు ప్రధానం చేసిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ... చదువుతోపాటు క్రీడలు ఎంతో గాను ఉపయోగపడతాయని, దేహ దారుణ్యాన్ని పెంచుతాయని క్రీడలకు సూచించారు. గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,, నిర్వాహకులు పాల్గొన్నారు.

రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్, జనవరి 19(నినాదం న్యూస్):
రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 సదే భీమ్ రెడ్డి గ్రౌండ్ రాయికల్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రికెట్ లిగ్ ను ప్రారంభించడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని శరీరధారుఢ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ముఖ్యంగా యువత చెడు మార్గాలకు వైపు వెళ్ళకుండా మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా యువత పెడదారులు పట్టకుండా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు, చేసిన ఆర్గనైజర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు శ్రీధర్ రావు జగిత్యాల జిల్లా ట్రస్మా గౌరవాధ్యక్షులు రవి ప్రసాద్ ట్రస్మా బాధ్యులు పండుగ రమేష్ ,చెందు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

-మరొకరి పరిస్థితి విషమం

జమ్మికుంట, జనవరి 19 (నినాదం న్యూస్):
ద్విచక్ర వాహనం అదుపుతప్పి సైడ్ డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఇల్లందకుంట మండల కేంద్రంలో చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన సకినాల నరేష్ తన అత్తగారిల్లు అయిన ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి కి వెళ్తున్న క్రమంలో ద్విచక్రవాహనం పై పాతర్లపల్లి గ్రామానికి చెందిన బాబాయి కోడం జైపాల్ తో వెళ్తుండగా ఇల్లందకుంట గ్రామంలో బైక్ అదుపు తప్పి సైడ్ డ్రైనేజీలో ఇరుక్కుపోయి నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు... మృతికి భార్య తో పాటు రెండు నెలల పాప ఉంది. జైపాల్ కి తలకు బలమైన గాయం కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ యం జి యం కి ఆసుపత్రికి తరలించారు..

గార్లపాటి రామకృష్ణ మృతి బాధాకరం

చింతపల్లి, జనవరి 19(నినాదం న్యూస్):
మండలంలోని నెల్వ లపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మర్రు పాండురంగారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిడి భార్య కు 1000 రూపాయలు,25 కిలోల బియ్యం సంచిని ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నెల్వలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలగొని శారద వినోద్ గౌడ్ ,పల్లె జగత్ రెడ్డి,పబ్బతిరెడ్డి అంజి రెడ్డి,గూదూరు సత్తి రెడ్డి,గార్లపాటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయం ఆరోగ్యకరం

అనేక పోషకాలకు పుట్టినిల్లు డ్రాగన్ ఫ్రూట్



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

ప్రాణాంతక వ్యాధులు రావు..
డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

అధిక బరువు, షుగర్‌కు చెక్..
డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి.. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

7 చుక్కలు, 4 వచ్చే వరకు

కే. అర్చన
ఎస్.ఏ తెలుగు
జెడ్.పి.హెచ్.ఎస్ వెల్దుర్తి

తొక్కే కదా! అని తీసేస్తే..

పండ్లు.. ప్రకృతి ప్రసాదించిన వరం. వీటిలో లభించే విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌లాంటి అనేక పోషకాలు.. శరీరానికి ఎంతో అవసరం. అందుకే.. పండ్లను తింటే ఆరోగ్యం! అయితే, 'పండ్లను తొక్క తీసి తినాలా? తొక్క సహా తినాలా' అని చాలామంది సందేహిస్తారు. తొక్కలోనే ఎక్కువ పోషకాలు ఉంటాయనీ.. కాబట్టి, తొక్కతో కలిపి తినాలని కొందరి సూచన. రసాయన ఎరువులన్నీ తొక్కపైనే నిలిచి ఉంటాయనీ.. కాబట్టి, దానిని తొలగించాల్సిందేనని మరికొందరి వాదన. ఈ క్రమంలో కొన్ని పండ్లను తొక్క సహా తింటేనే మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ, శుభ్రంగా కడిగి.. తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏయే పండ్ల తొక్కల్లో ఏయే సుగుణాలు ఉంటాయో వివరిస్తున్నారు.

మామిడి పండు :
పండ్లలో రారాజు మామిడి. దీని తొక్కలోనూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మామిడి తొక్కలో కెరోటినాయిడ్స్, పాలీఫినాల్స్, ఒమేగా– 3, 6తోపాటు పాలీఅన్ శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్, డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలతో పోరాడతాయి. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడంలో మామిడి తొక్క గొప్పగా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మామిడికాయలపై కాల్షియం కార్బైడ్ చల్లి.. వాటిని త్వరగా పండేలా చేస్తారు. అలాగే తింటే ఎంతో ప్రమాదకరం. కాబట్టి, ఉప్పునీటిలో వేసి శుభ్రంగా కడిగిన తర్వాతే తినాలి.

సపోటా: విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు, పొటాషియం, ఐరన్‌తో నిండి ఉండే సపోటా తొక్క.. పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. చర్మాన్నీ యవ్వనంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ముందుంటుంది.

యాపిల్ : యాపిల్ తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. యాపిల్‌ను తొక్కతో తింటే.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగకుండా నిరోధిస్తుంది. డయాబెటిక్ రోగులకూ మేలు చేస్తుంది. అల్జీమర్స్‌తో పోరాడే శక్తి లభిస్తుంది. యాపిల్ తొక్కలో ట్రైటెర్పినాయిడ్స్ అనే సమ్మేళనాలు.. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో తేలింది. ఖరీదైన యాపిల్ పండ్లు ఎక్కువకాలం తాజాగా ఉండేందుకు కొందరు వ్యాపారులు దీనిపై రసాయనాల పూత పూస్తుంటారు. కాబట్టి, యాపిల్‌ను శుభ్రంగా కడగడం చాలా ముఖ్యం.

కివీ:
ఈ విదేశీ పండు తొక్కలో ఉండే ఫైబర్.. కడుపులో మంచి బ్యాక్టీరియాను పోషిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం ప్రమాదాలను తగ్గిస్తుంది. ఈ పండ్లను తొక్కతో తీసుకుంటే.. మూడు రెట్ల ఫైబర్ శరీరానికి అధికంగా అందుతుంది. కివీ పండ్ల గుజ్జుతో పోలిస్తే.. తొక్కలోనే ఎక్కువ యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. విటమిన్ సి కూడా పుష్కలంగా లభిస్తుంది. కివీ తొక్కలో ఉండే కాల్షియం ఆగ్జలేట్ స్ఫటికాలు.. నోటిలో చికాకును కలిగిస్తాయి. ముఖ్యంగా పిల్లలకు తినిపించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి.

జామకాయలు : వీటిని తొక్కతో తినాలి. జామకాయ తొక్కలో యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్, మినరల్స్ ఉంటాయి.

మార్కెట్

భారత్‌లో వేగంగా ఈవీ రంగం వృద్ధి..

భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)కు సంబంధించిన థింక్ మొబిలిటీ నివేదికలో 2030 నాటికి మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ముఖ్యంగా అదే స్థాయిలో ఈవీ మార్కెట్ కూడా పెరుగుతుందని చెబుతున్నారు. భారతదేశ ఆటోమొబైల్ రంగం 2030 నాటికి రెట్టింపు అవుతుంది. ఆటో రంగ మార్కెట్ క్యాప్ 2030 నాటికి 600 బిలియన్ల డాలర్లకు మించి ఉంటుంది. ఎలక్ట్రిక్, షేర్డ్, కనెక్టెడ్ మొబిలిటీ వంటి అభివృద్ధి చెందుతున్న ఆదాయ వనరుల కారణంగా 100 బిలియన్ల డాలర్ల వ్యాపారం పెరుగుతుందని కూడా పేర్కొంది. ఈ నివేదికపై బీసీ మేనేజింగ్ డైరెక్టర్ నటరాజన్ శంకర్ మాట్లాడుతూ భారత దేశం ఇప్పటికే ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ పరిశ్రమగా ఉందన్నారు. రాబోయే కొన్నేళ్లలో భారత్‌లో మరిన్ని మార్పులు రానున్నాయి. ఈవీ డిజిటల్, ఏఐ రంగాల్లో ప్రపంచ ఆవిష్కరణ భారత్‌లో ఈవీ రంగ వృద్ధికి కారణమవుతాయని పేర్కొన్నారు. నివేదిక ప్రకారం దేశ ఆటో పరిశ్రమ వృద్ధికి ఈవీ చాలా దోహదపడింది. ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్స్ (ఈ4డబ్ల్యూ), ఎలక్ట్రిక్ టూ-వీలర్స్ (ఈ2డబ్ల్యూ) మధ్య విభిన్నమైన ప్రాధాన్యతలతో ప్రతి ముగ్గురు కొనుగోలుదారులలో ఒకరు ఈవీ వాహనాలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ4డబ్ల్యూ కొనుగోలుదారులు అధిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తారు. అదే సమయంలో ఈ2డబ్ల్యూ కస్టమర్‌లు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. అలాగే బీసీజీ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ జానకిరామన్ ప్రజల అవసరాల గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కంపెనీలు డిమాండ్‌కు అనుగుణంగా కార్లను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ టెక్నాలజీ, ఏఐ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా కంపెనీలు వాహనాలను యూజర్ ఫ్రెండ్లీగా మార్చాలని సూచిస్తున్నారు. గూగుల్ ఇండియా ఓమ్నీ-ఛానల్ బిజినెస్ డైరెక్టర్ భాస్కర్ రమేష్ ఈ నివేదికపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారతదేశ ఆటో మొబైల్ పరిశ్రమలో పెనుమార్పు వస్తోందని ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థను పునర్నిర్వచించిందని అన్నారు. జెన్ జెడ్, మహిళల నేతృత్వంలో డిజిటల్ షాపింగ్ పెరుగుతుందని, దాంతో పాటు లాభాలను ఆర్జించడానికి కస్టమర్ ప్రాధాన్యతలను మార్చడానికి కొత్త మార్గాలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరిస్తున్నారు.

ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్..

టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి..!

గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50,702.93 కోట్లకు పరిమితమైంది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.79,773.34 కోట్ల వృద్ధితో రూ.17,60,967.69 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.18,697.08 కోట్లు పుంజుకుని రూ.6,81,930.22 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.9,993.5 కోట్లు పెరిగి రూ.5,40,724.05 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.7,080.98 కోట్లు పెరిగి రూ. 9,27,014.97 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అతిపెద్ద సంస్థగా నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్‌యూఎల్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

రెండోరోజూ అదే జోష్..

ఆటో ఎక్స్‌పోలో కొనసాగుతున్న ఈవీల జోరు

దేశీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీల జోరు కొనసాగుతున్నది. వరుసగా రెండో రోజు శనివారం కూడా ప్రధాన ఆటోమొబైల్ సంస్థలతోపాటు చిన్న స్థాయి సంస్థలు కూడా పలు ఈవీలను ప్రదర్శించాయి. ఈసారి జరుగుతున్న ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చాయి కంపెనీలు. సోలార్‌తో నడిచే ఈవీతోపాటు ప్రీమియం ఈవీ కార్లు, కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, స్కూటర్లు, చిన్న స్థాయి కమర్షియల్ వాహనాలతో ఆటోమొబైల్ ఎగ్జిబిషన్ కళకళలాడింది.

సోలార్‌తో నడిచే ఈవీ.... ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది వావే మొబిలిటీ. ఈవా పేరుతో విడుదల చేసిన ఈ కారు రూ.3.25 లక్షలు మొదలుకొని రూ.6 లక్షల గరిష్ఠ ధరతో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో విలాస్ దేశ్‌పాండే మాట్లాడుతూ..సోలార్‌తో నడిచే ఈ వాహనానికి దేశీయంగా డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు, వచ్చే ఏడాది మధ్య నుంచి కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ వాహనాన్ని బుకింగ్ చేసుకున్న కస్టమర్లు ఇంచుమించు రెండేండ్లు వేచిచూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వాహనాలు కేవలం పుణె, బెంగళూరు నగరాల్లో మాత్రమే విక్రయించనున్నట్లు చెప్పారు. మూడు రకాల్లో నివా, స్టెల్లా, వెగా పేర్లతో లభించనున్న ఈ కారు ఈ నెల చివరి నుంచి ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

విన్‌ఫాస్ట్ ప్రీమియం ఈవీ కార్లు... వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆటో..దేశీయ మార్కెట్లోకి రెండు ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న వీఎఫ్ 7, వీఎఫ్ 6 మాడళ్లు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్లను తయారు చేయడానికి తమిళనాడులో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు



విన్‌ఫాస్ట్ ఆసియా సీఈవో ఫామ్ సన్హా చౌ తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్న ఈ ప్లాంట్‌తోపాటు కార్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

మోంత్రా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు... దేశీయ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ చిన్న కమర్షియల్ వాహనాలతోపాటు మూడు చక్రాల వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది మోంత్రా ఎలక్ట్రిక్. 3.5 టన్నుల సరుకును తీసుకెళ్లే ఈ ఎవియేటర్ కమర్షియల్ వాహనాన్ని ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించింది. కేవలం 15 నిమిషాల్లోనే పూర్తిగా రీచార్జికానున్న ఈ మూడు చక్రాల వాహనం వ్యక్తిగత వ్యవస్థాపకులకోసం తీర్చిదిద్దినట్లు వెల్లడించింది.

న్యూమరస్ ఈ-స్కూటర్... బెంగళూరుకు చెందిన ఈవీ స్కూటర్ల తయారీ సంస్థ న్యూమరస్ మోటర్స్..దేశీయ మార్కెట్లోకి రూ.1.09 లక్షల విలువైన ఈ-స్కూటర్ డిప్లోస్ మ్యాక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సింగిల్ చార్జింగ్‌తో 140 కిలోమీటర్లు ప్రయాణించే ఈ స్కూటర్ గంటకు 63 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. 3 నుంచి 4 గంటలలోపే బ్యాటరీ పూర్తిస్థాయిలో రీచార్జికానున్నది. ప్రస్తుతం 14 నగరాల్లో మాత్రమే వాహనాలను విక్రయిస్తుండగా, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి వీటి సంఖ్యను 170కి పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

ఎకా ఎలక్ట్రిక్ ట్రక్కు... విద్యుత్‌తో నడిచే కమర్షియల్ వాహన తయారీ సంస్థ ఎకా మొబిలిటీ..తాజాగా ఎలక్ట్రిక్ ట్రక్కు, ఆరుగురు కూర్చోవడానికి వీలుండే రవాణా వాహనాన్ని సైతం ఆవిష్కరించింది. ఎకా 55టీ పేరుతో పిలిచే ఈ ఎలక్ట్రిక్ హెవీ-డ్యూటీ ట్రక్కు సింగిల్ చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు, 43 వేల కిలోల లోడ్ కెపాసిటీ, ఫాస్ట్-చార్జింగ్ సదుపాయంతో తయారు చేసింది. దేశీయ ఆటోమొబైల్ రంగంపై తమకున్న కమిట్‌మెంట్‌కు ఈ నూతన వాహనాలు నిదర్శనమని, తాజాగా ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

పట్టణ అభివృద్ధికి సహకరించండి

- పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే మా లక్ష్యం
- వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,జనవరి19 (నినాదం న్యూస్):
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాకింగ్ చేసిన అనంతరం మైదానానికి సంబందించిన పలు సమస్యలను (వాకింగ్ ట్రాక్) వాకార్స్ సభ్యులు వారి దృష్టికి తీసుకరాగ తొందరలోనే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అలాగే అందరం కలిసి కట్టుగా ఉన్నప్పుడే పట్టణాన్ని అభివృద్ధి చేసుకోగలం అని పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించబోయే కళాశాల భవనాన్ని వాకర్స్ లకి ఇబ్బంది కలగకుండా ఉండకుండా చూసుకుంటామని అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వాకర్స్ కు అనుగుణంగా మంచి వాకింగ్ ట్రాక్ కు నిర్మిస్తామని వాకర్స్ సభ్యులకు హామీ ఇచ్చారు.తదనంతరం ఎమ్మెల్యే సరదాగ కళాశాల మైదానంలో క్రికెట్ మరియు బ్యాట్మింటన్ ఆడారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వాకర్స్ మరియు వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

-ఎంపీడీవో దివ్యదర్శనరావు

సుల్తానాబాద్, జనవరి 19 (నినాదం న్యూస్):
ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి అనిఎంపీడీవో దివ్యదర్శన్ రావు ఆదేశించారు.ఆదివారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పం చాయతీ కార్యదర్శులతో నిర్వహించారు.ఈ స మావేశంలో వారు మాట్లాడుతూ,ఆహార భద్రత కా ర్డులజారీ,ఇందిరమ్మ గృహాలు,రైతు భరోసా,ఇంది రమ్మ ఆత్మీయ భరోసా సర్వేల పై గ్రామీణ ,మండ లంలోని నూతన రేషన్ కార్డుల కొరకు 1049, రేష న్ కార్డు కలిగి ఉండి అందులో కుటుంబ సభ్యుల నుపొందుపరిచేందుకు1830 దరఖాస్తులు వచ్చా యని తెలిపా రు. అర్హత కలిగి ఉండి ఆహార భద్ర త కార్డుల లిస్టులో పేరు రానివారు, సంబంధిత గ్రా మ పంచాయతీలో లేదా మండల పరిషత్ కార్యా లయంలో కాని దరఖాస్తు చేసు కొనవచ్చునని సూ చించారు. తమ పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,సంబంధిత గ్రామ పంచాయతీలో దరఖాస్తు అందజేసినచో వాట న్నింటిని జిల్లా కలెక్టర్ కు మంజూరు కొరకు పం పుతామని చెప్పారు.అనంతరం మండల పరిషత్ ఆవరణలో లబ్ధిదారులకుఅందించేందుకు నిర్మా ణం చేపడుతున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సంబంధిత అధికారులతో కలిసి ప రిశీలించారు.

రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ, మార్కెట్ చైర్మన్‌లకు ఘన సన్మానం

సుల్తానాబాద్, జనవరి 19 (నినాదం న్యూస్):
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ గా అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ వ్య వసాయ మార్కెట్ చైర్మన్గా మినుపాల ప్రకాష్ రా వు లు నియమింపబడిన సందర్భం గా రిక్రియేషన్ క్లబ్ కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించి,పూల దండలు వేసి,శాలువాలతో ఘ నంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో క్లబ్ స భ్యులు ఆకుల రామేశ్వరరావు, ధన నాయక్ దా మోదర్ రావు,కృష్ణమూర్తి,దూడం రమేష్, ముస్త లరవీందర్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యం

-బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్

సుల్తానాబాద్, జనవరి 19(నినాదం న్యూస్):
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గె లుపే తన లక్ష్యం అని సుల్తానాబాద్ మండల బి జెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ లో ప్రధాని నరేంద్ర మోడీ మనకి బాత్ కార్య క్రమం లో భాగంగా బి జెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సుల్తానాబా ద్ మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదుకి భారీ స్పందన లభించిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సభ్యత్వ నమోదు సహకరిం చిన కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎ న్నికల్లో బిజెపి పార్టీ ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు మల్క భాగ్యలక్ష్మి,సంతోష్, రామస్వామి, రమేష్,మెండే శంకరయ్య,రమేష్,కుమార్ రెడ్డి, వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీని వాస్,రామ్ రెడ్డి, పొన్నంమనికాంత్,కుమార్, బాల కృష్ణ వెంకటేష్, రాజు, వేణు వెంకటేష్, మనోహర్, రాజు,దశరథం తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

- రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత
- హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి... ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్

పెద్దపల్లి, జనవరి 19(నినాదం న్యూస్):
జాతీయ రోడ్డు భద్రత మా హొత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి హమాలీ కార్మిక సంఘం భవనం,రైల్వే స్టేషన్ ఆవరణ లో ట్రాఫిక్ రూల్స్,రాష్ డ్రైవింగ్,త్రీబుల్ రైడింగ్,హెల్మెట్,సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగం పై ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీ.ఐ.మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్, దృవీకరణ పత్రాలు,ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ,అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప వద్దని చెప్పారు.వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలనీ,ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేసి,రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. అలాగే ఎవరైనా రోడ్డు ప్రమాదాల బారిన పడితే వారి సమాచారం పోలీసు వారికి మరియు 108 కి అందించి,ఇంకా వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించడంలో సహాయపడాలనీ,మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సంఘ కార్యదర్శి, సంపత్, ఆర్ఎస్ఐ.రవికాంత్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు
- కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి
- గత ప్రభుత్వంలో 12 లక్షల 7 వేల 558 పెండింగ్ దరఖాస్తులు
- అర్హులైన వారి రేషన్ కార్డు తొలగించే ప్రసక్తే లేదు
- రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, జనవరి 19(నినాదం న్యూస్):
ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పత్రి కా మీడియా సమావేశం నిర్వహించారు.మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ లను అమలు పరచ డంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజె పి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్. ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీ ని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశే ఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రా మంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందిం చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉం దని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హ రీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభు త్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు.కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికా రులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తి రుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తు న్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేష న్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు,తీసివేతలు చేపడుతు న్నారని తెలిపారు.18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నార ని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉ న్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎక రాల తరి ఉన్న రైతులకురేషన్కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డు లు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కా లంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తు న్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిం చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం ఇందిర మ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అంది స్తామని, అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తె లిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్ర జాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్ర జావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందిం చడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్‌అంతటి అన్నయ్య గౌడ్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివా స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్,దామోదర్ రావు,చీకట్ల మొండయ్య, ప్రేమ్ చందర్ రావు, కల్లేపల్లి జానీ,అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు,అమీర్ శెట్టి రా జలింగం,బిరుదు కృష్ణ,దున్న పోతు ల రాజయ్య, రఫీక్, కుమార్ కిషోర్,ఈర్ల శేఖర్, శోభ ల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకోవడం నిజమైన స్నేహితుని లక్ష్యం

- క్లాస్మెట్స్ స్నేహం కలకాలం ఉంటుంది
- శ్రీకృష్ణుడు,కుచేలుడు వలె స్నేహాన్ని మర్చిపో రాదు
- పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో ముందు ఉండాలి
- తన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, జనవరి 19 (నినాదం న్యూస్):
ఆపదలో ఆదుకోవడం నిజమైన స్నేహితుని ల క్ష్యం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు తన క్లాస్మేట్స్ కు సూచించారు.సుల్తానా బాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో 1981-82 సంవత్సరం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారా వు 10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం లో ని బొంతకుంటపల్లి గ్రామంలో గల విజయ ఏసీ గా ర్డెన్ లో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ...క్లాస్మేట్స్ స్నేహం కలకాలం గుర్తుంటుంద ని అన్ని బంధాల కంటే స్నేహబంధం కమ్మనైనదని తీయనైనదని, కల్మషం లేని గొప్పదన్నారు. శ్రీకృష్ణ డు, కుచేలుడు వలె ఎవరు ఏ స్థాయిలో ఉన్నప్ప టికీ స్నేహితులను మర్చిపోరాదని అన్నారు. ఈ సిద్ధాంతాన్నే తాను అనుసరిస్తున్నానని, తాను ఈ స్థాయిలో ఉండటానికి స్నేహితులు కూడా ఒక కా రణమన్నారు.స్నేహితులకు ఆపదలో సాయం అం దించేవారు నిజమైన స్నేహితులని ఎమ్మెల్యే స్ప ష్టం చేశారు. పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో ముందు ఉండాలన్నారు.ఇందుకు తన వంతు స హకారం ఉంటుందని పేర్కొన్నారు.కాలేజీలో చది వినప్పటి గత స్మృతులను తోటి విద్యార్థులతో కలిసి పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్,10 తరగతి బ్యాచ్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా.. సీఎం రిలీఫ్ ఫండ్

- ఆరోపణలు అవాస్తవం
- 3 ఏళ్లలో 30 సంవత్సరాలు అభివృద్ధి చేస్తా
- త్వరలో ఇళ్ల పట్టాలు అందిస్తా
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 19, (నినాదం న్యూస్): ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 106 మంది లబ్ధిదారులకు రూ. 32,38,500 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన, రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లిఆరోపణలు అవాస్తవం..మాజీ ఎమ్మెల్యే నాపై చేసిన ఆరోపణలు అవాస్తవం అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. గోదావరి నదిలో మట్టిని మహాప్రస్థానానికి తరలిస్తున్నామని, అందులో నేను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదన్నారు. వాహనాలకు డీజిల్ నిమి త్తం నా సొంత డబ్బులు రూ. 25 లక్షలకు పైగా ఖర్చు చేశానన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. మూడేళ్లలో 30 సంవత్సరాల అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. యువత ఉద్యోగాల నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని పేర్కొనారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

పెద్దపల్లి, జనవరి 19 (నినాదం న్యూస్):
కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలె క్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో,అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ

-8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

8 ఇంక్లైన్ కాలనీ, జనవరి 19, నినాదం న్యూస్ :
రామగుండం ఎమ్మె ల్యే మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు కులాల సర్వే (కుల గణన) ఆధా రంగా రూపొందిం చిన జాబితాను కేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు. నిర్ణీత దృవీకరణ తర్వాత, అర్హులైన సభ్యులందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయబ డుతాయి.అలాగే మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుంది.అదే సమయములో ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారు.తాజా దరఖాస్తుల సమర్పణ : ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రాని వారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం మంధని వార్డు సభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించవచ్చు. అర్హులైన మరియు అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

హుజూరాబాద్‌లో ఫ్లెక్సీల రగడ !

- నిస్వార్థంగా సేవ చేయడమే తప్పా?.
- అభివృద్ధికి,పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదు
- కలసికట్టుగా ఉందాం పార్టీ అభివృద్ధి కోసం పని చేద్దాం
- కార్యకర్తలతో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్

జమ్మికుంట, జనవరి 16 (నినాదం న్యూస్) :
ఇటీవలి సంక్రాంతి పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో పార్టీలో రగడ మొదలైంది. కొందరు తమ అభిమాన నేత ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫ్లెక్సీలను హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసుకోవడంతో గొడవ మొదలైంది. దీనిపై కొంతమంది నిరసన వ్యక్తం చేస్తూ ఆ ఫ్లెక్సీని చించి వేయడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో గొడవ మొదలైంది. గత కొద్ది రోజులుగా బల్మూరి వెంకట్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు మధ్యలో మనస్పర్థలు ఉన్నాయని నియోజకవర్గం లో బల్మూరి వెంకట్ పర్యటనలు చేస్తుండడంతో అది కాస్త కార్యకర్తల మధ్య విభేదాలకు దారితీసింది. నిజానికి బల్మూరి ఎప్పుడు నియోజకవర్గానికి వచ్చినా తన వ్యక్తిగత పనులను చూసుకొని కేవలం తన అభిమానుల ఇండ్లకు మాత్రమే వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని వారికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ వచ్చారు. ప్రణవ్ బాబు సైతం వెంకట్ పర్యటనను ఎప్పుడూ వ్యతిరేకించలేదు.వెంకట్ మాట్లాడిన ప్రతిసారి సమస్యలపై స్థానిక ఇన్చార్జ్ ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లాలని బహిరంగంగానే తెలిపారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి కూడా ఓటమి చెందిన నాయకులే ఆ నియోజకవర్గానికి ఇన్చార్జిలు అని బహిరంగంగానే చెప్పారు. నియోజకవర్గం నుండి ఏ నాయకుడైన తమ అవసరాల నిమిత్తం మంత్రుల వద్దకు వెళ్లినా వారు స్థానిక నియోజకవర్గం ఇంచార్జ్ ను కలిసి తమ వద్దకు రావాలని సూచించడం జరిగింది.

జాతీయ పార్టీలో ప్రణవ్ మార్క్ రాజకీయం.

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటివరకు పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు. ఎన్నికల లో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉన్నప్పటికీ ప్రణవ్ బాబు మాత్రం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన నిధులను సమకూరుస్తూ ప్రతి కార్యకర్తకు నాయకుడికి అండగా నిలుస్తున్నారు. పార్టీలో ఎన్ని సమస్యలున్నా అన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ అందరికీ అండగా నిలుస్తున్న ప్రణవ్ బాబుపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాలను ఆయన ఏనాడు పట్టించుకోలేదు. అంతా తనవారే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అని నమ్మి ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ వారికి అండగా నిలుస్తున్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కచ్చితంగా సముచిత స్థానం కల్పించడం లక్ష్యంగా ఆయన తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

కార్యకర్తలకు ఓర్పు ఉండాలి.

అవకాశమున్నప్పుడు పదవులు వస్తాయని ఓర్పు సహనం అవసరమని ఆయన చాలాసార్లు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. తొందరపడితే భవిష్యత్తు ఉండదని అధిష్టానం నిర్ణయాల మేరకే తాను నిర్ణయం తీసుకుంటానని ఇందులో తన వ్యక్తిగత స్వార్థం ఏది ఉండదని అందరు తనవారే అని ప్రణవ్ గతంలో కార్యకర్తలకు నాయకులకు పదేపదే చెబుతూ వచ్చాడు.

మంచి తనమే కొంప ముంచుతుందా.?

రాజకీయాలను పక్కనపెట్టి మానవతా దృక్పథంతో కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తున్న ప్రణవ్ కార్యకర్తలను సైతం సరైన గౌరవంతో పలకరిస్తుంటారు. అదే తనకు చేటవుతోందని స్థానికంగా వ్యక్తమవుతున్న అభిప్రాయం. నియోజకవర్గం లో ఏ కార్యకర్తను ప్రణవ్ ఇబ్బందులకు గురిచేసిన దాఖలాలు లేవు. అంతేకాకుండా ప్రతి ఒక్కరిని మర్యాదగా పలకరిస్తూ అందరిని తన కుటుంబ సభ్యుల్లా గుర్తించడమే ప్రణవ్ చేసే తప్పా అని ఆయన అభిమానులు ప్రశ్నిస్తున్నారు.

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు.
బల్మూరి వెంకట్, ప్రణవ్.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లు తమ మధ్యలో ఎలాంటి విభేదాలు లేవని గతంలో చాలాసార్లు బహిరంగ సమావేశాల్లో ప్రకటించారు. ప్రణవును ఇబ్బందులకు గురి చేస్తే క్షమించేది లేదని వెంకట్ బహిరంగంగానే మాట్లాడారు, నాయకుల మధ్య ఉన్న ఈ సమస్వయం కార్యకర్తల మధ్య లేకపోవడం ఇక్కడ బాధాకరం. కొంతమంది తమ స్వార్థం కోసం చేస్తున్న చిల్లర రాజకీయాల తో పార్టీ పరువు పోతుంది.

పార్టీకి భంగం కలిగిస్తే క్షమించేది లేదు.

కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో క్షమించేది లేదని ప్రణవ్ కార్యకర్తలకు సూచించారు. ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకొని మీకు మీరే పార్టీకి భంగం కలిగించే విధంగా ప్రయత్నం చేస్తే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన కార్యకర్తలకు నాయకులను హెచ్చరించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కావలసిన సూచనలు సలహాలు తనకు తెలపాలని అంతేతప్ప వ్యక్తిగత రాజకీయాలతో పార్టీకి భంగం కలిగించవద్దని ఆయన కార్యకర్తలు, నాయకులకు సూచించినట్లు సమాచారం.

తప్పుడు కేసులకు భయపడేది లేదు..

- పోరాటాలు బిఆర్ఎస్‌కు కొత్తేమీ కాదు
- మళ్లీ ప్రభుత్వం రాదేమోనని అందిన కాడికి దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు
- అసమర్ధ చేతకాని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి
- తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకే భవిష్యత్
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, జనవరి19(నినాదం న్యూస్): మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అమలకు నోచుకోని హామీలను ఇచ్చిన అసమర్ధ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం దుర్గాపురంలోని వారి నివాసంలో కోదాడ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న పార్టీ తమదేనని మరల అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి గడప,గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ప్రజల కోసం నిరంతరం పనిచేశామని ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయమో ప్రజలందరికీ తెలిసి వచ్చిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కెసిఆర్ చేసి చూపించారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మరల తాము అధికారంలోకి రాలేమని పై నుంచి కిందిస్థాయి వరకు ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి సాగిస్తున్న పాలనను గడపగడపకు తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పోరాటాలు బిఆర్ఎస్‌కు కొత్తేమీ కాదని పోలీస్ కేసులకు భయపడేది లేదన్నారు. మరలా పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర లలిత, మామిడి రామారావు, కోఆప్షన్ సభ్యులు సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపేట ఉపేందర్, కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, అబ్దుల్ రహీం, అబ్బు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజలను చైతన్యవంతులు చేసేది దినపత్రికలే..

నినాదం దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల జనవరి19(నినాదం న్యూస్): ప్రజల సమస్యలను వెలికి తీసి, ప్రజలను చైతన్యం చేస్తూ, నినాదం దినపత్రిక నూతన వరవడితో ప్రత్యేక కథనాలను ప్రచురిస్తుందని స్థానిక శాసనసభలో కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలం, చించల్ పేట్ గ్రామంలోని ఆయన స్వగృహంలో నినాదం దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నినాదం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీసి, ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు చైతన్యవంతులను చేస్తూ,ప్రజల హక్కులకు కోసం పోరాడేవి పత్రికలను, ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రజల యొక్క నిర్ణయాలను వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియపరిచేది పత్రికలు అని అన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వివరిస్తాయని పత్రికల ద్వారా సమాజంలో, ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వాలు తెలుసుకొని జవాబు దారితనంగా ఉంటూ సుస్థిర సమర్థవంతమైన అందించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య సమాజంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, పత్రికలను ప్రత్యామ్నాయ ప్రభుత్వంగా, ప్రజా కోర్టుగా పరిగణిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్ అడ్వకేట్ బక్క రెడ్డి యాదిరెడ్డి ఊరేళ్ళ మాజీ సర్పంచ్ జాహింగిర్,చేవెళ్ల నియోజకవర్గం నినాదం దినపత్రిక పాత్రికేయుడు నారే గూడెం నరేందర్త దితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తా

ఆదిలాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్పోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, జనవరి19(నినాదం న్యూస్) రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు. శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు...తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 జి ఓ తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశాన న్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్

నర్సంపేట,జనవరి 19(నినాదం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.ఆదివారం వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలోసర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకా లను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేం దుకు సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ అన్నారు.సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహీణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిగ్రామాలలో, మునిసిపల్ వార్డులలొ పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా ్టత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు , ఎంపిడిఓ లు తదితరులు ఉన్నారు.

అఖిల్ పెళ్లి డేట్ ఫిక్స్!

అక్కినేని నాగార్జునచిన్న కొడుకు అఖిల్ 'సిసింద్రీ' సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా పరిచయం అయి 'అఖిల్'తో హీరోగా మారిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మజ్ను, మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్, హలో వంటి చిత్రాలతో మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. కానీ 2023లో చేసిన 'ఏజెంట్' తో భారీ డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఏడాది పాటు ఇండస్ట్రీకి దూరం అయిన అఖిల్ ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తున్నాడు.ఇక ఆయన పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. అక్కినేని నాగచైతన్య, శోభిత పెళ్లికి ముందే అఖిల్, జైనబ్ రవ్జీల నిశ్చితార్థం జరిగినట్లు నాగార్జున ఇటీవల ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. కానీ పెళ్లి ఎప్పుడో మాత్రం వెల్లడించలేదు. అయితే వీరిద్దరు చైత, శోభిత పెళ్లిలో స్పెషల్ అట్రాక్షన్‌గా కూడా నిలిచారు. ఇదిలా ఉంటే.. తాజాగా, అఖిల్ పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మార్చి24న అక్కినేని వారసుడు అఖిల్-జైనల్‌ల వివాహం ఘనంగా జరగబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పెళ్లికి సంబంధించిన పూర్తి పనులను ఇరు కుటుంబ సభ్యులు చూసుకోబోతున్నారట. అయితే ఈ వేడుకకు బిజినెస్ పర్సన్స్‌తో పాటు సినీ సెలబ్రిటీలు, క్రికెటర్స్ హాజరు కాబోతున్నట్లు టాక్. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇదే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఇక ఈ విషయం తెలుసుకున్న అక్కినేని అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. నాగచైతన్య పెళ్లి సింపుల్‌గా జరిగింది కాబట్టి అఖిల్ డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంటాడేమో అని అంటున్నారు.



పద్మపై నరేశ్ సంచలన వ్యాఖ్యలు

పద్మ పురస్కారాలపై సీనియర్ నటుడు నరేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.దివంగత సీఎం, నాటి హీరో నందమూరి తారక రామారావుకు భారతరత్న, సీనియర్ నటి, నిర్మాత విజయ నిర్మల)కు పద్మ పురస్కారం రావాలని ఆయన కోరారు. ప్రపం చంలో 46 సినిమాలకు దర్శకత్వం వహించిన తొలిమహిళ విజయనిర్మల అని గుర్తు చేశారు. తన అమ్మకు అవార్డు రావాలని ఢిల్లీ స్థాయిలో ప్రయత్నం చేశానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో పురస్కారం కోసం సిఫారసు చేశారని చెప్పారు.అయినా తన అమ్మ విజయ నిర్మలకు అవార్డు రాకపోవడం బాధాకరమన్నారు. టాలీవుడ్‌లో ఎంతో మంది పద్మ అవార్డులకు అర్హత కలిగి ఉన్నార న్నారు. తెలుగువాళ్లకు అవార్డులు రావాలని కోరుతూ నిరాహార దీక్ష చేసినా తప్పులేదని నరేశ్ పేర్కొన్నారు.

5 వేల మందికి సాయం చేసి..

నెట్టింట ప్రశంసల జల్లు

గతంలో కరోనా వచ్చినప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సోనూసూద్ ఎంతోమంది పేద ప్రజలకు సాయం చేసి రియల్ హీరో అనిపించుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ గొప్ప మనసు చాటుకుంటు న్నారు. తాజాగా, కోలీవుడ్ నిర్మాత ఆదిత్యరామ్ కూడా సోనూసూద్ బాటలో నడుస్తు న్నారు. పలు చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించిన ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కూడా రాణిస్తున్నట్లు సమాచారం. గతంలో కరోనా వచ్చినప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సోనూసూద్ ఎంతోమంది పేద ప్రజలకు సాయం చేసి రియల్ హీరో అనిపించుకున్న విషయం తెలిసిందే.చెన్నైలో ఉన్న ఆదిత్య ప్రాలెస్ వద్దకు వచ్చిన పేద ప్రజలకు, వృద్ధులకు అవసం ్మైనవి పంపిణీ చేసి హీరో అనిపించు కున్నారు. బియ్యంతో పాటుగా వంటలకు అవసం ్మైన వస్తువులను ఏకంగా 5 వేల మందికి అందించి వారి ఆనం దానికి కారణం అయ్యారు. దీంతో ఆయన ప్యాలెస్ వద్ద జనంబారులు తీరారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు గ్రేట్ అని ఆదిత్యరామ్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు.



హరిహర వీరమల్లు మరోసారి వాయిదా..?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం హరిహర వీరమల్లు . జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏఎం రత్నంనిర్మిస్తున్నారు. 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని వచ్చే మార్చి 28వ తేదీన విడుదల చేయబోతున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే.. అనూహ్యంగా ఈ సినిమా మరోసారి వాయిదా పడినట్లు తెలుస్తోంది. చిత్ర షూటింగ్ ఇంకా మిగిలి ఉండటం, పవన్ డేట్స్ సర్దుబాటు చేయకపోడంతో ఆ తేదీన విడుదల కావడం కష్టంగా కనిపిస్తోంది. అయితే, అదే తేదీన నితిన్ 'రాబిన్ హుడ్' మరుసటి రోజు 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలు వస్తుండటం పవన్ సినిమా వాయిదా వార్తలకు ఆజ్యం పోసినట్లవుతోంది. ఈ వార్తలపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. మరోవైపు ఇటీవలే 'హరి హర వీరమల్లు' మూవీ నుంచి తొలిపాటను చిత్రబృందం విడుదల చేసింది. 'మాట వినాలి' అంటూ సాగే ఈ పాటను పవన్ కల్యాణ్ ఆలపించారు. కీరవాణి స్వరాలు అందించారు. చాలా కాలం తర్వాత పవన్ కల్యాన్ ఫోక్ సాంగ్ పాడటంతో ఆ సాంగ్ నెట్టింట వైరల్‌గా మారింది. అంతేకాదు.. ఆ పాటను స్వయంగా పవన్ కల్యాణే ఐదు భాషల్లో పాడటం విశేషం. పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తున్నారు.



అలాంటి బట్టలు వేసుకో అన్నాడు..

స్టార్ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు

గత కొద్ది రోజుల నుంచి సినిమా ఇండస్ట్రీకిలో క్యాస్టింగ్ కౌచ్ జరుగుతున్నట్లు ఎంతో మంది తమ ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ రంగుల ప్రపంచంలో రాణించడానికి కొందరు అవన్నీ తట్టుకుని స్టార్ హీరోయిన్స్‌గా ఎదిగారు. కానీ మరికొందరు మాత్రం వేధింపులకు గురి చేసిన వారికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కొందరు పరువు పోతుందని ఆలోచించి క్యాస్టింగ్ కౌచ్‌పై నోరు విప్పనప్పటికీ మరికొందరు మాత్రం తమకు ఎదురైన చేదు అనుభవాలను ధైర్యంగా చెబుతున్నారు. తాజాగా, ఓ స్టార్ హీరోయిన్‌కు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైనట్లు తెలిపింది.

ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోలు బాలకృష్ణ, వెంకటేష్, శ్రీకాంత్, మోహన్ బాబు వంటి వారితో నటించిన లైలా అందరికీ సుపరిచితమే. తెలుగు, తమిళ సినిమాలతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న ఆమె చివరగా.. 'సర్కార్' లో నటించింది. ఆ తర్వాత ఇండస్ట్రీకి దూరం అయింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లైలా షాకింగ్ కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. "పొట్టి స్కర్టులు, చిన్న టాప్స్ వేసుకోమని అడిగే దర్శకులు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నారు. ప్యాడ్స్ కూడా పెట్టుకోమని చెప్పేవారు. కానీ దానికి నేను మాత్రం ఒప్పుకోలేదు.ఒక దర్శకుడు నాకు షార్ట్, స్కర్ట్ ఇచ్చాడు. నువ్వు ధరించాలి, అది నీకు గ్లామర్‌గా ఉంటుంది అని చెప్పాడు. ఇప్పటి వరకు హోమ్లీ క్యారెక్టర్లు చేశావు. ఇది కూడా ట్రై చెయ్యి అన్నాడు. నేను అంగీకరించి పొట్టి స్కర్ట్ వేసుకున్నాను. అయితే నేను గ్లామర్‌గా కనిపించడం లేదని, బొమ్మలా కనిపిస్తానని చెప్పాడు. నువ్వు వేసుకోమని అడిగినందుకే పొట్టి స్కర్ట్ వేసుకున్నానని కూడా చెప్పాను. కానీ అలాంటి పాత్రలు చేయడం నాకు ఇష్టం లేదని చెప్పాను. ప్రస్తుతం కొంతమంది గ్లామర్ పాత్రలు పోషిస్తున్నారు. అది వారి ఇష్టం. ప్రతి ఒక్కరికి బలాలు, బలహీనతలు ఉంటాయి" అని చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741